RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 318 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, ఫిబ్రవరి, 21, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## 14 రోజులు తర్వాత...

**అధికార యంత్రాంగాన్ని కదిలించిన తెలంగాణ పత్రిక**

# మొన్న ఎఫ్ఐఆర్.. నిన్న పోస్టుమార్టం

**పసి పాప ప్రాణాల బలిగున్న వారికి శిక్ష పడుతుందా..?**

- పుట్టెడు దుఃఖంలో ఉన్న కనికరించని మృగాలు
- ఎట్టికెలకు మెట్టు దిగిన వివిధ శాఖల యంత్రాంగం
- ఫోరమ్స్ శాఖపై పూర్తి గా నమ్మకం ఉంది.! తల్లిదండ్రులు
- అంత మా మంచికే అంటూ ధీమా వ్యక్తం చేస్తున్న ప్రత్యర్థులు
- పత్రికా కథనాల వల్లే అధికార యంత్రంగాలు పనిచేస్తున్నాయి..: ప్రజానికం

12లో..





- తెలంగాణ పత్రిక కథనాలకు అనుహ్య స్పందన...

## ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ గా విజేందర్ గుప్తా



- 2015లో ఆల్కాలంబాపై వివాదాస్పద వ్యాఖ్యలు
- సభలో నుంచి గుప్తాను మోసుకుంటూ బయటకు తీసుకెళ్లిన మార్షల్స్..

12లో..

# ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణం

## ప్రమాణం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా

మంత్రులుగా పర్వేశ్ శర్మ, సాహిబ్ సింగ్, అశీశ్ సూద్, మంజీందర్ సింగ్ తదితరులు ప్రమాణం...



12లో..

## ఏఐజీ ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్



### సాధారణ వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి,20, తెలంగాణ పత్రిక:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైదరాబాద్ గచ్చిబౌలిలో ఉన్న ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. కేసీఆర్ ఆరోగ్యంగానే ఉన్నారని, కేవలం సాధారణ వైద్య పరీక్షల కోసమే ఆయన ఆసుపత్రికి వెళ్లారని బీఆర్ఎస్ పార్టీ వర్గాలు తెలిపాయి. వైద్య పరీక్షలు పూర్తయిన వెంటనే ఆయన ఇంటికి చేరుకోనున్నారు. మరోవైపు కేసీఆర్ చాలా రోజుల తర్వాత బహి రంగంగా కనిపించారు. పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

## అమెరికాలో ఢీకొన్న.. రెండు విమానాలు.. ఇద్దరి మృతి

### అమెరికాలో వరుసగా చోటుచేసుకుంటున్న విమాన ప్రమాదాలు ఆరిజోనా రాష్ట్రంలో ఢీకొన్న రెండు చిన్న విమానాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి,20:** అమెరికాలో వరుస విమాన ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత నెల 31న ల్యాండ్ అవుతున్న ఓ విమానాన్ని హెలికాప్టర్ ఢీకొన్న ఘటనలో 67 మంది మృత్యువాత పడ్డ సంగతి తెలిసిందే. తాజాగా అమెరికాలో సింగిల్ ఇంజిన్‌తో కూడిన రెండు చిన్న విమానాలు ఢీ కొన్నాయి.

ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. ఈ ప్రమాదం తాలూకు వీడియో ఒకటి నెట్‌లో చక్కర్లు కొడుతోంది. అమెరికాలోని ఆరిజోనా రాష్ట్రంలో ఈ ప్రమాదం జరిగింది. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం ఉదయం రన్ వే పై సెస్నా 1725, లాంకైర్ 360 ఎంకే 11 ఢీకొన్నట్లు అక్కడి అధికారులు తెలిపారు.

## పనామా హోటల్‌లో.. భారత అక్రమ వలసదారులు

### అమెరికా నుంచి 300 మంది అక్రమ వలసదారులను పనామా తరలించిన అధికారులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి,20:** అక్రమ వలసదారులను అమెరికా వారి స్వదేశాల కు పంపిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మూడు విమానాలలోభారతీ యులను వెనక్కి పంపిన అమెరికా.. తాజాగా 300 మందిఅక్రమ వలసదారులను పనామాకు చేర్చింది. అందులో భారతీయులతో పాటు పాక్, శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్, నేపాల్, ఇరాన్, చైనా తదితర దేశాల పౌరులు ఉన్నారని సమాచారం.అమెరికా తరఫున వారిని స్వదేశాలకు పంపే బాధ్యతను పనామా స్వీకరించింది. ఈ క్రమంలోనే అక్రమ వలసదారులను ఓ హొటల్‌లో ఉంచింది. హొటల్ చుట్టూ పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో అక్రమ వలసదారులను హొటల్ లో బంధించారా? లేక బస కల్పించారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.





## నేడు ఇందిరమ్మ ఇళ్లకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

**హైదరాబాద్, ఫిబ్రవరి,20, తెలంగాణ పత్రిక :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంశుక్రవారం ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేయనుంది నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో 72, 045 ఇందిరమ్మ ఇళ్లకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు రాష్ట్రంలో ఇల్లు లేనికుటుంబాలకు ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వం సంకల్పించిన విషయం తెలిసిందే ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా ఒక్కో ఇంటికి ఐదు లక్షలు ఆర్థిక సహాయం చేయండి బేస్మెంట్ కట్టగానే లబ్ధిదారుడి ఖాతాలోకి రూపాయల లక్ష జమ చేయనుంది

## ఇండియాలోకి టెస్లా..!

### మస్క్ నిర్ణయం అన్యాయం: ట్రంప్ తమ దేశాన్ని వాడుకోవడానికి ప్రతి దేశం ప్రయత్నిస్తోందని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి, 20:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన దిగ్గజ ఈవీ కంపెనీ టెస్లా భారత్‌లో అడుగు పెట్టేందుకు సిద్ధమవుతోంది. ఇక్కడ వాహనాల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు ప్రయత్నిస్తోంది. ఇండియాలో షోరూంల ఏర్పాటుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ లో ఫ్యాక్టరీ పెట్టాలన్న మస్క్ నిర్ణయం అన్యాయ మని అన్నారు. మస్క్ పక్కన ఉండగానే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ట్రంప్, మస్క్ ఇద్దరూ కలిసి ఫాక్స్ న్యూస్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా భారత్ లోకి టెస్లా ఎంట్రీ ప్రణాళికలపై ట్రంప్ మాట్లాడుతూ... తమ దేశాన్ని వాడుకోవడానికి ప్రపంచంలోని ప్రతి దేశం ప్రయత్నిస్తోందని అన్నారు. సుంకాలతో తమ నుంచి లబ్ధి పొందాలని భావిస్తున్నారని చెప్పారు. దీంతో, ఎలాన్ మస్క్ తన కార్లను అమ్ముకోవడం కష్టతరంగా మారుతోందని అన్నారు. దీనికి ఉదాహరణ ఇండియానే అని... ఇబ్బందుల నుంచి బయటపడేందుకు ఆయన భారత్ లో ఫ్యాక్టరీ పెట్టాలనుకుంటున్నారని చెప్పారు.

TESLA

# స్టే కొనసాగుతుంది..

## జీవో 426 అమలు చేయవద్దు

### శ్రీశైలంలో అన్యమతస్తులకు దుకాణాలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి,20:** హిందూ దేవాదాయ,ధర్మాదాయ చట్ట పరిధిలోకి వచ్చే ఆలయాల ప్రాంగణాల్లోని దుకాణాల నిర్వహణకు పిలిచే టెండర్లలో హిందయేతరులు పాల్గొనకూడదని పేర్కొంటూ 2015లో ఏపీ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.426ని సమర్థిస్తూ హైకోర్టు 2019 సెప్టెంబర్ 27న ఇచ్చిన తీర్పుపై స్టే కొనసాగిస్తూ సుప్రీం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఉన్నప్పటికీ శ్రీశైలం దేవస్థానం అధికారులు ఆ జీవో ఆధారంగా మళ్లీ టెండర్లు పిలవడంతో పలువురు దుకాణదా రులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టులో జస్టిస్ అభయ్ ఎస్ ఓక,జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది.



ఈ క్రమంలో దేవాదాయ శాఖ అధికారులు తప్పు తెలుసుకొని టెండర్లను ముందే ఉపసంహరించుకున్నారని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. పిటిషనర్ల తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ రాష్ట్ర అ ధికారులు పదే పదే ఇలాంటి టెండ ర్లు జారీ చేస్తున్నారని, మూడో సారి ఇలాంటి పొరపాటు చేసినందున భవిష్యత్తులో ఇలా జరగకుండా స్ప ష్టత నివ్వాలని కోరారు.

దీంతో 2020 ఫిబ్రవరి 27న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఉందని, తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకు అది కొనసాగుతుందని, జీవో 426 అమలు చేయవద్దని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

# ఏడుకొండలు సాక్షిగా పినపాకలో ఏరులై పారుతున్న మద్యం

## - పెట్రేగిపోతున్న మద్యం బినామి దందా.- ఎక్సైజ్ నిబంధనల అమలు ఎక్కడ?- సంబంధిత అధికారులు ఉన్నారా లేదా ఉన్నా లేనట్టేనా





పినపాక, ఫిబ్రవరి 20(తెలంగాణ పత్రిక):ఏజెన్సీ ప్రాంతంలో 1/70 యాక్ట్ ప్రకారం మద్యం దుకాణాలు షాపులు ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వారికి ఇచ్చారు. అందులో కూర్చొని సొమ్ములు దండుకునేది ఎవరు అనేది ఆరా తీస్తే ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ మధ్యనికి తనిఖీలు ఉండవా బెల్ట్ షాపుల దందా ఆగదా అని మండల ప్రజానికం ప్రశ్నిస్తున్నారు. మద్యం షాపు దుకాణం ఏ గిరిజనుడి పేరు మీద ఉన్నదో అతగాడికి నామమాత్రపు వాటాతో



సరిపె డుతున్నారు. లైసెన్స్ గిరిజనుల పేరు మీద బినామీలు వ్యాపారం సాగిస్తున్నారనేది చర్చ నియాంశంగా మారింది. పేరొకరిది సొమ్ములు కూడగట్టుకునేది మరొకరా, అని అంటున్నారు. మద్యం కల్తీ కూడా జరుగుతుందేమోనని మరోవైపు ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మా బెల్ట్ షాపులు మా ఇష్టం అంటున్న పినపాక మండల మద్యం సిండికేట్ మాఫియా తీరు పలు విమర్శలకు దారితీస్తున్నది. ఎక్కడపడితే అక్కడ బెల్ట్ షాపులు అధిక రేట్లకు అమ్మకాలు నిత్యకృతం మారాయని అంటున్నారు. టీ స్టాల్, కిరాణం, కూల్ డ్రింక్స్ తదితర షాపుల్లో యదేచ్చగా అమ్మకాలు సాగిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. గుడి బడి పబ్లిక్ ప్లేసులే మద్యం అమ్మకాలకు కేరాఫ్ గా మారడం విచిత్రంగా ఉంది. బెల్ట్ షాపులకు అక్రమ మద్యం సరఫరా చేయడానికి మద్యం సిండికేట్ పాయింట్లు ఏర్పాటు చేసి కావాల్సిన బ్రాండ్ల వరకే తరలింపు జరుగుతున్నదని చెబుతున్నారు. ఒక్కొక్క కోటరుపై సిండికేట్ లో 30 రూపాయలు వసూలు అనువార్యంగా మారింది. కాగా ఇదే అదునుగా బెల్ట్ షాపుల్లో ఒక్కొక్క క్వార్టర్ బాటిల్ పై 50 నుండి 80 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారు. మండలంలో ఎక్కడపడితే అక్కడే బెల్ట్ షాపులు ఉ ఒడటం గమనార్హం. మద్యం దుకాణాల్లో మందు దొరకదు బెల్ట్



షాపులలో మాత్రం అన్ని బ్రాండ్లు లభిస్తాయి. ఇదెక్కడివిడ్డూరం లైసెన్సులు అందుకే ఇచ్చారా, మద్యం ప్రియులకు మద్యం ఇవ్వడానికి కాదా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.. అధిక రేట్లకు అక్రమ మద్యం సరఫరా అవుతున్నప్పటికీ, సంబంధిత అధికారులకు కనపడని పరిస్థితి ఉ ఒడటం విశేషం, నిద్రపోయే వారిని తట్టి లేపవచ్చు.. నిద్ర నటించే వారిని లేపగలమా అనే నానుడి ఇక్కడ బలంగా ప్రచారంలో ఉంది. మద్యం దుకాణం నుండి మండలంలో ప్రతిరోజు ప్రతి గ్రామంలో ఉన్న బెల్టు షాపులకు అక్రమంగా లేదా సక్రమ మద్యం ఎలా సరఫరా చేస్తారు. సామాన్యులకు ఇవ్వని బ్రాండ్లు బెల్ట్ షాపులకు మాత్రమే ఇవ్వాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయా! పలుచోట్ల అమాయకులని ఆసరా చేసుకొని లూజు మద్యం కూడా సరఫరా చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారనేది అర్థం కాని ప్రశ్న ఇప్పటికైనా స్పందించి మండలంలోని అన్ని బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కూడా నేరుగా ప్రత్యేక చొరవ తీసుకొని బెల్ట్ షాపుల భరతం పట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# పిప్పడ్పల్లి గ్రామంలో దళితుడు చింత చెట్టుకు చింతకాయ తెంపిండన కులం పేరుతో దూషించి దాడి

## - దళితుడి పై దాడి చేసిన అగ్రకుల పెత్తందారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి:కె.వి.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

సంగారెడ్డి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20 రాయికోడ్ మండలం పిప్పడ్పల్లి గ్రామంలో ఎస్సి కులానికి చెందిన మామిడ్గి సుమన్ చింత చెట్టు ఎక్కి చింతకాయ తెంపిండని కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సంగారెడ్డి లో జరిగిన కెవిపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అతిమేల మానిక్ హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 13వ తేదీన పిప్పడ్పల్లి గ్రామానికి చెందిన చీకుర్తి నీలమ్మ భర్త అమృత్ గారు మా వ్యవసాయ పొలం వద్ద ఉన్న చింత చెట్టుకు చింతకాయ తంపి తీసుకురావాలని చెప్పడంతో సుమన్ వెళ్లి చింత చెట్టు ఎక్కి చింతకాయలు తెంపుతుండగా చీకుర్తి లక్ష్మణ్ అతని భార్య మమత నీకు చింతకాయలు ఎవడు తెంపమన్నారని ఇష్టానుసారంగా దూషించినారు. తెంపిన చింతకాయలను అక్కడే వదిలేసి వెళ్ళిపోయినారు మరుసటి రోజు ఫిబ్రవరి 14వ తేదీన సుమన్ ఇంట్లో ఉన్నప్పుడు చీకుర్తి లక్ష్మణ్ అతని భార్య మమతా వెళ్లి గల్లపట్టి ఇంటి నుండి గుంజుకొచ్చి కులం పేరుతో అనరాని మాటలు అంట్టు దూషించి దాడి చేయడానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కె(విపిఎస్) తీవ్రంగా ఖండిస్తుందని అని అన్నారు. పోలీస్ స్టేషన్లో పిటిషన్ వచ్చి ఆరు రోజులు గడిచిన ఇప్పటికి



ఎటువంటి చర్య తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు చట్టం పెద్దదారులకు చుట్టంగా మారిందని అన్నారు. దళితుడు సుమన్ పై దాడి చేసిన అగ్రకుల పెత్తందారుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వెంటనే అరెస్టు చేయాలి కేవీపీఎస్ రిమాండ్ చేస్తుందని అన్నారు... దీనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అశోక్ కెవిపిఎస్ నాయకులు రాజయ్య బాబురావు తదితరులు ఉన్నారు..

# బీఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడితే గుర్తింపు ఉంటుంది

## - బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చేవెళ్ల విఠల్

రాయికోడ్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20 రాయికోడ్ మండలం మామిడిపల్లి గ్రామంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు మామిడిపల్లి గ్రామ స్థానికులు మహబూబ్ పటేల్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి మండల బీఆర్ఎస్ శ్రేణులు, వివిధ గ్రామాల బీఆర్ఎస్ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కష్ట పడ్డ ప్రతి నాయకునికి గుర్తింపు ఉంటుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీ క్యాడర్ కు, దిశ నిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ప్రజలందరూ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుం టున్నారని తెలిపారు. అంతకుముందు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

అనంతరం గ్రామ శివారులోని దర్గా వద్ద ప్రార్థనలు చేశారు. ముఖ్యనాయకులకు, ప్రముఖులకు శాలువా పులమలలతో మహబూబ్ పటేల్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ.ఎం.సి డైరెక్టర్ మహబూబ్ పటేల్, మండల యూత్ అధ్యక్షులు అంజి ముదిరాజ్,తెలంగాణ మలిదశ ఉద్యమ నేత కాశీ బస్వరాజ్ పాటిల్, మండల బీ.సి సెల్ అధ్యక్షులు యం. అంజయ్య ,ఇందూర్ సొసైటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్లు, చంద్రశేఖర్,సలీమ్, నాయకులు మాణిక్యం అసద్ పటేల్,సోషల్ మీడియా వారియర్ రాజీ రెడ్డి,ఎస్సి సెల్ మండల నాయకులు మెగులయ్య నాయకులు అశోక్ ,సంగమేశ్, నర్సింహ చారి,వివిద గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మామిడిపల్లి గ్రామ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బాలల హక్కులు, బాల్య వివాహ చట్టాల పై అవగాహనా సదస్సు

నల్లబెల్లి ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండల కేంద్రం లో గల కేజీబీవీ కస్తూరి భా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాలలో షేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కులు, వివాహ చట్టాలు పైన అవగాహనా కార్యక్రమం చేపట్టంజరిగింది. ఈ అవగాహనా సదస్సులో (జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్) వరంగల్ హనంకొండ షేర్ ఎన్జీవో కో – ఆర్డినేటర్ తోట శిరీష మాట్లాడుతూ బాలలు ఎదురు కుంటున్న సమస్యలు ముఖ్యం గా బాల్య వివాహాలు, బాలకార్మికులు, బడి మానివేసిన పిల్లలు, బాలలపై లైంగిక వేధింపులు అక్రమ రవాణా మొదలగు సమస్యలు వాటి పరిణామాలు వివరించారు,వాటికీ సంబదించిన చట్టాలను పిల్లలకు తెలియచేప్పటం జరిగింది. నల్లబెల్లి ఎస్హెచ్ ఓ గోవర్ధన్ మాట్లాడు తూ పిల్లలు అన్ని రంగాలలో ముందు ఉండాలని దాని కోసం చదువు పైన ఇష్టం పెంచుకొని వారు ఆ దిశగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి అన్నారు. ఐ సి పి ఎస్ సుమన్ మాట్లాడుతూ అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక ప్రకారం బాలలకు హక్కులను అనగా జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు,అభివృద్ధి చెందే హక్కులను వివరిస్తూ బాధ్యతలను గురించి వివరించారు. హక్కులకు భంగం కలిగి



నప్పుడు బాలలకు ఉన్నా చట్టల ద్వారా రక్షణ పొందాలి అని చెప్పారు. అంగన్వాడీ సూపర్ వైసర్ అరుణ మాట్లాడుతూ సమస్యలు వచ్చిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098,కానీ 100 గాని షేర్ ఎన్జీవో వారికి గాని కాల్ చేసి సమాచారం అందించాలని అవగాహనా కల్పించటం జరిగింది. ప్రిన్సిపాల్ సునీత మేడం బాలల సంబంధించిన విషయాలు వివరించిన షేర్ ఎన్జీవో వారికి, పోలీస్ డిపార్ట్మెంట్ వారికి చైల్డ్ ఉమెన్స్ డిపార్ట్మెంట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో షేర్ ఎన్జీవో ప్రతినిధులు ప్రశాంతి, గాయత్రి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని ఎర్ర చెరువు

## - ఇరిగేషన్ అధికారిని శారద కి వినతి పత్రం- బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక) మందమర్రి మండలం అదిల్ పెట్ గ్రామ పంచాయితి పరిధిలోని ఎర్రచెరువు అభివృద్ధి కోసం ప్రభుత్వం అదనంగా కొనుగోలు చేసిన భూమి హద్దులు గుర్తించి, ట్రెంచ్ ఏర్పాటు చేసి చెరువు ఆయకట్టు రైతులకు నీరు అందేలా చెయ్యాలని బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజక వర్గ అధ్యక్షులు మల్కల్ల రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు.గురు వారం మంచిర్యాల జిల్లా మందమర్రి లోని ఇరిగేషన్ ఆఫీస్ లో డివిజనల్ ఇంజనీర్ శారద గారికి వినతి పత్రం అందజేశారు.అనంతరం ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం చెరువు అభివృద్ధి కోసం ప్రభుత్వం కొనుగోలు చేసిన వ్యవసాయ భూములు సంబంధిత శాఖా స్వాధీనం చేసుకోకపోవడంతో రైతుల ఆధీనంలోనే ఉన్నట్లు సమాచారం,వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు ముల్కల్ల రాజేంద్రప్రసాద్. చెరువు అభివృద్ధి కోసం కొనుగోలు చేసిన భూములను రికార్డుల నుండి తొలగించి సంబంధిత శాఖా స్వాధీనం చేసుకోవాలి. కొనుగోలు చేసిన భూములకు హద్దులు గుర్తించి ట్రెంచ్ ఏర్పాటు చేయాలి.చెరువు పూడిక తీసి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ విజ్ఞప్తి చేస్తుంది.లేని ఎడల బహుజన్ సమాజ్ పార్టీ రైతులకు న్యాయం జరిగేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల రాజేంద్రప్రసాద్. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు సింగతి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మాసాయిపేట్ కెనరా బ్యాంకులో సివిల్ స్కోర్ ఉన్న రైతులకు మాత్రమే రుణాలు ఇస్తాం

## - బ్యాంక్ మేనేజర్ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని రైతుల ఆవేదన- మేనేజర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన అఖిలపక్ష నాయకులు

వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి20 తెలంగాణ పత్రిక:రుణమాఫీ పూర్తయిన రైతులకు తిరిగి పంట రుణాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న బ్యాంకు మేనేజర్ పై చర్య తీసుకోవాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ వద్ద రైతులతో కలిసి అఖిలపక్ష నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల లోపు రుణమాఫీ అయిన రైతులకు తిరిగి రుణాలు ఇవ్వకుండా సివిల్ స్కోర్ ఉన్న రైతులకు మాత్రమే రుణాలు ఇస్తామని బ్యాంకు మేనేజర్ ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఉన్న పంట రుణాలే కాకుండా ఇతర రుణాలను కూడా చెల్లించాలని రైతులను ఇబ్బంది పెడుతున్నారని వారు ఆరోపించారు. కెనరా బ్యాంకులో పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి కెనరా బ్యాంకు ద్వారా రైతులకు రుణాలు అందే విధంగా



చూడాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారుఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సిద్ధిరాములు గౌడ్, నాగేందర్ రెడ్డి, ఉదండపురం నరసింహులు, వేణుగోపాల్ పవన్, మరియు అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు

# తొగుటను సందర్శించిన అదనపు కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి20 (తెలంగాణ పత్రిక): జిల్లా లోని తొగుట మండలములోని రాంపూర్ లోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలను మరియు తొగుటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగ్రవాల్ గురువారం సందర్శించారు. విద్యార్థినిలతో కలిసి తరగతి గదిలో పాఠాలను విని ఇంటర్ రెండవసవత్సర విద్యార్థులకు మరియు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సమయములో ఏ విధముగా చదవాలో ఏ విధముగా సమయాన్ని సద్వినియోగము చేయాలో పరీక్షా సమయంలో భయము లేకుండా పరీక్షలు ఎలా వ్రాయాలో వివరించారు. పాఠశాలలో త్రాగునీటి వసతి, భోజనశాల మరియు విద్యార్థినుల పడకగదులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆహారం తయారు చేయడం విషయములో తగు జాగ్రత్తలు పాటించాలని పాఠశాల ప్రిన్సిపాల్‌కు సూచించారు. అదేవిధముగా తొగుటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి డాక్టర్ తో రోజుకు ఎంతమంది ఔట్ పేషన్ట్ లు వస్తుంటారు... ఏమేమి పరీక్షలు చేస్తుంటారు... వారికి ఏ విధమైన ట్రీట్మెంట్ చేస్తుంటారు అని తెలుసుకున్నారు. రిజిస్టర్లో వివరాలు నమోదు చేస్తున్నారా లేదా అని రిజిస్టర్లు పరిశీలించారు. వైద్యులు వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉంది వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

# రైతుల సమస్యపై స్పందించిన అధికారులు

నంగునూరు, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామ రైతులకు వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యం సరిపోవడం లేదని, దీంతో తరుచూ విద్యుత్ సమస్య తలెత్తుతోందని ఇటీవల పలువురు రైతులు మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును కలిశారు. హరీశ్ రావు స్పందించి సంబంధిత విద్యుత్ శాఖ ఎస్ఈ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో విద్యుత్ శాఖ అధికారులు, ట్రాన్స్ ఫార్మర్ కెపాసిటీని పెంచుతూ మరొక ట్రాన్స్ ఫార్మర్ ను గురువారం రోజున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతు పాతూరి మల్లారెడ్డి మాట్లాడుతూ గతంలో 100 కేవి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉండేదని, ఈ ట్రాన్స్ ఫార్మర్ పై 28 మోటార్లు ఉండడంతో కెపాసిటీ సరిపోక పోవడంతో తరుచుగా కాలి పోవడం వంటి సమస్యలు తలెత్తాయని తెలిపారు. ఈ విషయమై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును కలిసి తమ సమస్యను వివరించగానే స్పందించారని, వెంటనే విద్యుత్ సమస్యను తీర్చేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడారని తెలిపారు.మరో 63 కేవి ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేయించి, అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషంగా ఉ



ందని తెలియజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ధన్యవాదాలు తెలిపారు రైతులు. కార్యక్రమంలో బద్దిపడగ వెంకట్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, అయిలయ్య, కొమురయ్య, తిరుపతి, మొండయ్య, నర్సింలు, రాజయ్య పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఎవరికి లాభం? -

'మా ఇంటికొస్తే ఏం తెస్తావ్? మీ ఇంటికొస్తే ఏమిస్తావ్?' అన్న చందంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరించగా, మన ప్రధాని పొగడ్తలు, ఆలింగనాలు, షేక్ హ్యాండ్‌లతో ఉబ్బితబ్బిబ్బయి లొంగిపోయినట్లుంది. పరస్పర సుంకాల విషయంలో గాని, సరైన పత్రాలు లేకుండా అమెరికాలో నివసిస్తున్న భారతీయుల పట్ల అమానుషంగా వ్యవహరించే తీరులో గానీ, హెచ్1 బి వీసాల విషయం లో గానీ. ఎందులోనూ అమెరికాను మన దేశ ప్రయోజనాలకు అనుగుణంగా ఒప్పించలేకపోయారు. పనికిరాని చెత్త విమానాలుగా ట్రంప్ అనుంగు మిత్రుడు మస్క్ ఏడాది క్రితం అభివర్ణిం చిన ఎఫ్ 35 యుద్ధ విమానాలను, మరింత ఎక్కువగా డిఫెన్స్ పరికరాలను, చమురు, సహజ వాయువును కొనుగోలు చేస్తామని, అమెరికా వాణిజ్య లోటును తగ్గిస్తామని ఒప్పందం చేసుకుని వచ్చారు. 'మోడీ నాకంటే చాలా గట్టిగా, మెరుగ్గా బేరమాడగలరు. ఆయనతో పోటీ కూడా పడలేను' అంటూ ట్రంప్ ప్రస్తుతించారు. నిజంగా ఎవరు బాగా బేరమాడారు? మోడీ అమెరికా చేరడానికి ముందే అదానీకి శిక్ష పడకుండా అక్కడి చట్టాన్ని ట్రంప్ రద్దు చేసి, మోదం కలిగించారు. పరస్పర సుంకాలు (రెసిప్రోకల్ టారిఫ్స్) ఫైలుపై ట్రంప్ సంతకం చేశారు. భారత్‌సహా ఏ దేశానికీ ఈ విషయంలో మినహాయింపు ఉండదని ప్రకటించారు. ఆ విషయాన్ని మోడీ ముందే కుండబద్దలు గొట్టారు. ప్రపంచ వాణిజ్యంలో అభివృద్ధి చెందిన దేశాలు, వర్ధమాన దేశాల మధ్య పన్నుల్లో తేడాలు ఉంటాయి. అలా చేయకపోతే వర్ధమాన దేశాలు తీవ్రంగా నష్టపోతాయి. మోడీ అమెరికా పర్యటనకు ముందే హడావిడిగా హార్లే డేవిడ్‌సన్ బైకులు, టెస్లా కార్లపై సుంకాలను భారీగా తగ్గించినా%ౌ% అణు ప్రమాదాలు జరిగితే విదేశీ సంస్థలు కాకుండా కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందంటూ పార్లమెంట్‌లో ప్రకటించి, సాగిలపడి అగ్రరాజ్యానికి సంతృప్తి కలిగించారు. ఆ విధంగా ట్రంప్ తన దేశ బహుళజాతి కంపెనీలకు, మోడీ తన అనుంగు మిత్రునికి ప్రయోజనాలు నెరవేర్చారు. సరైన ధ్రువపత్రాలు లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారి పట్ల ట్రంప్ ప్రభుత్వ అమానుషత్వంపై ప్రపంచమంతా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ వలసదారులంతా ఇన్నాళ్లూ%ౌ% అతి తక్కువ వేతనాలతో అమెరికా ఆర్థిక వ్యవస్థ మెరుగవడంలో కీలక పాత్ర వహించిన వారే కదా! బందిపోట్లు, కరడుగట్టిన నేరస్తుల పట్ల వ్యవహరించినట్లుగా కాళ్లకు చేతులకు బేడీలు వేసి, అన్నపానీయాలు లేకుండా, యుద్ధ విమానాల్లో పంపించడం పట్ల చిన్న దేశాలు సైతం తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేసినా%ౌ%నిరసన తెలిపే ధైర్యం కూడా భారత ప్రధాని చేయలేదు. అనుమతి లేకుండా ఉంటున్న వలసదారులను పంపేటప్పుడు ఆయా దేశాలకు తెలియజేయాలని, ఆ దేశాల అనుమతితోనే పంపించాలని సుప్రీంకోర్టులోనూ, పార్లమెంట్ లోనూ చెప్పిన విధానాన్నయినా అమలు చేయాలన్న స్పృహే కనిపించలేదు. హెచ్1బి వీసాలపై ఇండియాకు ఇబ్బందేమీ ఉండదన్న భరోసా కూడా తీసుకోలేకపోయారు. ఇక చౌకగా, ఇరాన్, రష్యాల నుంచి మన కరెన్సీలో కొనుగోలు చేస్తున్న చమురు, గ్యాస్ కొనుగోళ్లను బాగా తగ్గించుకుని, అమెరికా నుంచి అత్యధికంగా, ఎక్కువ ధరకు డాలర్లలో కొనుగోలు చేయడం వల్ల భారత్‌కు తీవ్రమైన నష్టం. ట్రంప్ గెలిచినప్పటి నుంచి డాలర్లు మన దేశం నుంచి తరలిపోతుండగా, రూపాయి ఎన్నడూ లేనంతగా క్షీణిస్తున్న నేపథ్యంలో డాలర్లలో వాణిజ్యం వల్ల లాభమేమిటి? ఎఫ్ 35 యుద్ధ విమానాలు అమెరికా నుంచి కొనుగోలు చేసేందుకు, డిఫెన్స్ వాణిజ్యాన్ని పెంచుకునేందుకు మరో ఒప్పందం. ఈ విమానాలు మనకమ్మిన అమెరికా%ౌ%అంతకు ముందు ఎఫ్ 16 విమానాలను పాకిస్థాన్‌కు సైతం విక్రయించింది కదా! సరిహద్దు సమస్యలో సాయం చేస్తామంటున్నారుపూర్వపు స్థాయిలో సంబంధాలు మెరుగుపరుచుకుంటున్న చైనా, భారత్‌లు మధ్య తంపులు పెట్టకుండా ఉంటే చాలు! ట్రంప్‌తో భేటీలో సంకెళ్లతో మోడీ ఉన్నట్టు కార్టూన్ వేసిన తమిళ వెబ్‌సైట్ 'వికటన్'ను బ్లాక్ చేశారు. విమర్శను అణచివేయడం మితవాద శక్తుల ప్రధాన లక్షణం. మొత్తంగా చూస్తే ప్రధాని మోడీ అమెరికా పర్యటన భారత్‌కు నష్టదాయకంగాను, అగ్రరాజ్యానికి లాభకరంగానూ సాగిందన్నది నిర్వివాదాంశం. వ్యూహాత్మక భాగస్వామ్యం పేరిట అమెరికాకు జూనియర్ భాగస్వామిగా భారత్‌ను మార్చే ఈ విధానాలను దేశ ప్రజలు నిరసించడం అవశ్యం.అతి ఉత్తమమైన పెట్టుబడిదారీ వ్యవస్థ కన్నా, అతి చెత్తదైన సోషలిస్టు వ్యవస్థ కూడా మెరుగ్గా ఉంటుంది' అని ప్రముఖ మార్క్సిస్టు తత్వవేత్త జార్జి లూకాక్స్ ఒక సందర్భంలో అన్నాడు. 1969లో ఒకసారి, మళ్ళీ 1971లో రెండవసారి అతడు ఈ వ్యాఖ్య చేశాడు. అప్పటికి సోవియట్ యూనియన్‌లో, తూర్పు యూరప్ దేశాల్లో అమలులో ఉన్న సోషలిజం గురించి అతనికి సన్నిహితంగా తెలుసు. పశ్చిమ దేశాలలోని వామపక్ష బృందాలు ఈ వ్యాఖ్యపై ఒకింత ప్రతికూలంగానే స్పందించాయి. కాని ఇటీవల అమెరికా నుండి భారత దేశానికి వెళ్ళగొట్టిన పౌరులను, ముఖ్యంగా మహిళలను, చిన్న పిల్లలను, కాళ్ళకు, చేతులకు బేడీలతో, సైనిక విమానాల నుండి దిగుతుండగా చూసినవారికి ఆనాడు లూకాక్స్ అన్నది తప్పకుండా గుర్తుకు వస్తుంది. కనీసం రెండు విషయాల్లో ఆనాటి సోవియట్ యూనియన్ గాని, తూర్పు యూరప్ దేశాలు కాని ఈ నాటి ఏ పెట్టు బడిదారీ దేశం కన్నా చాలా మెరుగైన స్థాయిలో ఉన్నాయి.మొదటిది: అగ్రగామిగా ఉన్న పెట్టుబడిదారీ దేశం అమెరికా తన దేశం నుండి ప్రజలను వెళ్ళగొట్టడం వెనుక కనిపించే జాతి విద్వేషం సోషలిస్టు దేశాలలో అధికారికంగా మచ్చుకైనా కనిపించేది కాదు. దానర్థం సోవియట్ యూనియన్‌లో అప్పుడు ప్రజల మధ్య ఏ జాతి విభేదాలూ లేవని కాదు. వారి మధ్య అక్కడక్కడా పొడచూపిన జాతి విద్వేష భావాలు అక్కడ సోషలిజం కుప్పకూలిన సందర్భంలో బాహాటంగా వెల్లడయ్యాయి. సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లోని అభ్యుదయ వాదులు ఈ మధ్య కాలంలో జాతి విద్వేషాలు లేని వాతావరణం కోసం చేసిన ప్రయత్నాలు మనకు తెలుసు. అమెరికన్ సమాజానికి జాతి విద్వేషం లేదని, ఇప్పుడు వ్యక్తమైన జాతివ్యతిరేక ధోరణి ట్రంప్ వల్ల, అంటే ఇప్పుడు అధికారంలో ఉన్న నయా ఫాసిస్టు మూక వలన వచ్చిందే తప్ప మరొకటి కాదని చాలా మంది భావించవచ్చు కూడా.ట్రంప్ చేసేదంతా పెట్టుబడిదారీ విధానమేనని అనవలసిన పని లేదు. కాని, పెట్టుబడిదారీ విధానంతో నిమిత్తం లేని ఒక ధోరణిగా ట్రంప్ వైఖరిని చూడడం తప్పు. ఆధునిక కాలంలో జాతి దురహంకారం అనేది సామ్రాజ్యవాదం నుండే ఉత్పన్నమైంది. ఇక సామ్రాజ్యవాదం అనేది లేని పెట్టుబడిదారీ వ్యవస్థను ఇప్పుడు ఊహించడం కూడా అసాధ్యం. పెట్టుబడిదారీ విధానంలోని అభ్యుదయ వాదులు కూడా సామ్రాజ్యవాదాన్ని కాలం చెల్లిన ఒక దోపిడీ విధానంగా, తిరస్కరించాల్సిన విధానంగా పరిగణించరు. అది అభివృద్ధికి దూరంగా ఉండిపోయిన వ్యవస్థలకు ఆధునికతలను, ప్రగతిని తీసుకువచ్చే ఒక విధానం అని వారు భావిస్తారు. సామ్రాజ్యవాదమే గనుక లేకుంటే అటువంటి వెనుకబడిన వ్యవస్థలు తమంతట తాముగా అభివృద్ధిని సాధించలేవని, సామ్రాజ్యవాదం వలన ఆ వ్యవస్థలకు ఏ కీడూ జరగదని, సామ్రాజ్యవాదాన్ని విస్తరింపజేసే వారు ఒక ఉన్నత జాతికి చెందిన మానవులవడం మూలంగానే వారు తక్కినవారిని ఉద్ధరించగలుగుతున్నారనే అభిప్రాయం.

## ప్రభుత్వ పాఠశాలలో
# డ్రగ్స్ పై అవగాహన సదస్సు.

### - డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడవద్దు.- యువత ఎల్లప్పుడూ ముందుండి మంచి మార్గంలో నడవాలి- జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి

హుజురాబాద్ ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ పై అవగాహన సదస్సును జమ్మికుంట బాలికల మరియు కోరపల్లి ప్రభుత్వ పాఠశాల అధ్యాపకుల బృందంచే జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని మన చుట్టూ జరుగుతున్నటువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు మంచి అవగాహన కల్పించి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని అలాంటి కార్యక్రమాలపై యువత ఎల్లప్పుడూ ముందుండి మంచి మార్గంలో నడవాలని సూచించారు. ఒకప్పుడు పట్టణాల్లో, నగరాల్లో మాదకద్రవ్యాలు డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు అలవాటయ్యే యువత నేడు చాప కింద నీరు లాగా డ్రగ్స్ గంజాయి లాంటి పదార్థాలు నేడు పల్లెల్లోకి చేరుకున్నాయని ముఖ్యంగా జమ్మికుంటలో రైల్వే స్టేషన్ ఉండడం వలన ఉత్తరాది రాష్ట్రాల నుండి జమ్మికుంటకు గంజాయి మాదకద్రవ్యాలను సులువుగా రవాణా చేసుకొని నేడు విద్యార్థులకు యువతకు చెడు వ్యసనాలకు అలవాటు చేస్తున్నారని ముఖ్యంగా ఇలాంటి




కేసులు ఎన్నో మా దృష్టికి వచ్చాయని గంజాయి అలవాటు పడిన వ్యక్తి ఎంతటి నేరానికైనా వెనుకాడడని ఆ మత్తులో ఏమి చేస్తున్నామో అర్థం కాని పరిస్థితిలో ఉంటారని ఈ అలవాటున్న వ్యక్తి అనేక రోగాలకు గురై మరణం జరుగుతుందని కాబట్టి యువకులు విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని ఎం. హేమలత, బాలికల పాఠశాల హెచ్ఎం సుధాకర్ తో పాటు బాలుర పాఠశాల అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# బిసి పొలిటికల్ జెఎసి ఏదుల మండల కమిటీ ఎన్నిక

### - మండల అధ్యక్షునిగా గువ్వల హనుమంతు ముదిరాజ్
### - మండల ప్రధాన కార్యదర్శిగా దాసరి జానకిరాముడు యాదవ్



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20: బిసి పొలిటికల్ జెఎసి ఏదుల మండల అధ్యక్షునిగా గువ్వల హనుమంతు ముదిరాజ్ గారిని, మండల ప్రధాన కార్యదర్శిగా దాసరి జానకిరాముడు యాదవ్ ని నియమిస్తూ రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం వనపర్తి జిల్లా ఏదుల మండల కేంద్రంలోని ఎర్రగట్టు ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతామన్నారు. త్వరలో అన్ని గ్రామ కమిటీలు వేసి రాబోవు పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. మాపై నమ్మకముంచి మండల బాధ్యతలు అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్, దేవర శివ ఏదుల మాజీ సర్పంచ్ మశన్న, డి.డి.యన్.యస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు పీవీ లక్ష్మి కాంతచార్యులు, సుఖేందర్ రెడ్డి, ఏదుల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ యాదవ్, బీసీ సీనియర్ నాయకులు పసుపునూరి వెంకటయ్య, రాముడు, డిసబీసీయూ డైరెక్టర్ పరుశురాముడు యాదవ్, మత్య కార సంఘం అధ్యక్షులు గువ్వల ఉషన్, మాజీ వార్డు మెంబెర్ మునేష్, గ్రామ పెద్దలు నారంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజు, బీమయ్య, గాలయ్య, కావలి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలికి సన్మానం

### ముఖ్య అధితిగా ఎంఈవో కొయ్యడ మల్లయ్య

ఏటూరునాగారం ఫిబ్రవరి20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఈరోజు ఎంపీపీఎస్ పప్కా పూర్ పాఠశాల యందు బదిలీపై వెళ్లిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సబిహా కి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారికే మల్లయ్య హాజరైనారు. ఈ కార్యక్రమనకు పాఠశాలప్రధానోపాధ్యాయులు నర్సింగరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. గ్రామ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వివో కుమారి , సమ్మక్క , ఫారూఖ్ సాధత్ అలి , రాజ్ కుమార్ , రామ్ చందర్, సబితా మేడం , విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న సబిహా మేడం విద్యార్థిని విద్యార్థులకు బ్యాగులను ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ సబిహా మేడం ఈ పాఠశాలకు వచ్చినప్పటి నుంచి విద్యార్థులను తీర్చిదిద్దడానికి ఎంతో కృషి చేశారని మేడం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. మండల విద్యాధికారి మాట్లాడుతూఉపాధ్యాయులకు బదిలీలు సహజమే కానీ ఆ సమయంలో మనం పాఠశాలలో ఏ విధంగా పనిచేశాము అనేది ముఖ్యం అని.. సబీహ మేడం గారు అటు విద్యార్థుల తల్లిదండ్రుల,



విద్యార్థుల మనసులు గెలుచుకోవడమేతన సహచర ఉపాధ్యాయులకు కూడా ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అదేవిధంగా పాఠశాల సమస్య ఏది ఉన్న నా దృష్టికి తీసుకువచ్చేవారని నేను నా శక్తి మేరకు 100 శాతం పరిష్కారమయ్యే విధంగా కృషి చేశామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు అందరూ పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యలు రాకుండా
## ముందస్తు చర్యలు....అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 20: గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం సైతం జిల్లాలో తాగునీటికి సమస్యలు రాకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఎంపీడీవోలు, తహసిల్దారులను ఆదేశించారు.గురువారం ఆమె ఉదయాదీత్య భవన్లో తహసిల్దారులు, ఎంపీడీవోలతో వేసవి కార్యాచరణ ప్రణాళిక పై సమీక్ష నిర్వహించారు. ఎక్కడైనా తాగునీటి పైపులు, నల్లాలు తదితర అత్యవసర మరమ్మతులు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ నిధుల నుండి చేయించాలని ఆదేశించారు.తప్పనిసరి పరిస్థితుల్లోనే ప్రైవేటు వ్యవసాయ బోర్లకు అనుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు.పట్టణాలు, గ్రామాలలో తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా రూపొందించే వేసవి కార్యాచరణ ప్రణాళికలో స్పష్టమైన రోడ్ మ్యాప్ తయారు చేయాలని, ఎక్కడ సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని , రానున్న 150 రోజులకు ప్రణాళిక రూపొందించాలని చెప్పారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ వేసవి తాగునీటి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం తాగనీటిని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. ఇందుకు సంబంధించి గ్రామీణ ప్రాంతానికి కార్యాచరణ ప్రణాళికను అధ్యయనం చేయడం జరిగిందని, మిషన్ భగీరథ గ్రిడ్ లో అలాగే నీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు లేవని, అలాగే అంతర్గత సరఫరా లో ఉన్న సమ స్యలను గుర్తించడం జరిగిందని, ఎక్కడైనా హ్యాండ్ పంపులు, తాగునీటి పైప్ లైన్లు మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు.తాగునీటి ట్యాంకులను, ఓహెచ్ఎస్ఆర్లను శుభ్రం చేయించాలని, ఎప్పటికప్పుడు



క్లోరినేషన్ చేయించాలని తాగునీటి ట్యాంకులపై తప్పనిసరిగా మూతలు ఉంచాలని తెలిపారు.మిషన్ భగీరథ ఈ ఈ వంశీ కృష్ణ మాట్లాడుతూ వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న ప్లాన్ ఏ, బి, సి కార్యక్రమాలపై వివరించారు. నూటికి నూరు శాతం మిషన్ భగీరథ తాగునీరు సరఫరా అయ్యే చోట గ్రామపంచాయతీ మోటార్లను వాడవద్దని తెలిపారు. ప్లాన్ సి కింద ఎక్కడ తాగునీటి ఓనర్లు లేని చోట మాత్రమే వ్యవసాయ బోర్లు లీజుకు తీసుకునేందుకు అవకాశం ఉందన్నారు. గ్రామాలలో తాగునీటి ట్యాంకులు, పథకాలు ,పైపులైన్లు లీకేజీ వంటి ఉంటే తక్షణమే గుర్తించాలని చెప్పారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,ఎమ్మార్వో హరిబాబు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలి



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20 :వేసవిలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడాలని జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్ పేర్కొన్నారు గురువారం కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి హామీ సిబ్బందికి సమావేశం నిర్వహించారు ఏ గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందో గుర్తించి పరిష్కారం చేయాలన్నారు ఇంటి పన్ను 100 శాతం వసూలు చేయాలన్నారు సమావేశంలో ఎంపీడీవో శంకర్, ఈసీ లక్ష్మయ్య పాల్గొన్నారు

## నేరేడుమల్లి లక్ష్మి గారికి ఘన నివాళులర్పించిన.మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ నేరేడుమల్లి. వెంకన్న, మరియు చుంచుపల్లి మాల మహానాడు నాయకులు నేరేడుమల్లి. శ్రీనివాస్ గార్ల మాతృమూర్తి నేరేడుమల్లి.లక్ష్మీ మృతి చెందారు. చుంచుపల్లి మండలం త్రీ ఇంక్లైన్ లోని వారి నివాసగృహంలో లక్ష్మి గారి పార్థివదేహానికి పూలమాల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల. రవీందర్, జనరల్ సెక్రెటరీ నవతన్, కొత్తగూడెం నియోజకవర్గ ఉపఅధ్యక్షులు పగిడిపల్లి. శ్రీకాంత్, అఖిల్, మహిళా జిల్లా అధ్యక్షురాలు బడికల.పుష్పలత,జోగు. రమాదేవి, ఉపాధ్యక్షురాలు గంధం.కల్పన, కొత్తగూడెం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు స్వర్ణలత, రామవరం మాలమహానాడు నాయకులు పిఎన్ మూర్తి,ఎల్ఐసి. ఈశ్వరయ్య,రాదారపు. రామస్వామి, ఆదినారాయణ, త్రీ ఇంక్లైన్ మాలమహానాడు కుంచె. రమేష్, ఏడుకొండలు, శ్రీనివాస్, రంగా, తదితర కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ అమలు కొరకు ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కోరం కనకయ్య లెటరు



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని నివాసి అయిన ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఆయన గృహంలో కలవడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల రాజ్యాంగ రిజర్వేషన్ ఉద్యోగ,ఉపాధి,రాజకీయ పరమైన అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కోరం కనకయ్య లెటర్ ఇచ్చినారు.ఎస్సీ కులాలు ఎదుర్కొంటున్న సమస్యలును పరిష్కరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఏజెన్సీ ప్రాంతా ఎస్సీ కులాల స్థానిక రిజర్వేషన్ జనరల్ లో కలిపి అంధకారంలో నెట్టి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లెటర్ ఇచ్చినందుకు ఎమ్మెల్యే కోరంకు బొమ్మెర శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి నాయకులు కండే రాములు, ఎనగంటి అర్జున్ రావు,ఆర్ నరసయ్య,మీసాల రాములు,సరికొండ స్వామి,సలిగంటి కొమరయ్య, వెంకటేశ్వర్లు,ఎనగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండల సమైక్య కార్యాలయంలో శిక్షణ

వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి20 తెలంగాణ పత్రిక: వెల్దుర్తి మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో గురువారం సమైక్య సంఘాలు, గ్రామ సంఘం ఆఫీస్ బేరర్లు, కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, జెండర్ అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి స్వయం సహాయక సంఘం సభ్యులు ప్రతి నెల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మహిళలు తీసుకోవాల్సిన ఆహారం, పిల్లలను పోషించే పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు నవనీత, కార్యదర్శి ప్రమీల, కోశాధికారి శ్యామల, ఏపీఎం శంకరయ్య, సీసీలు, వైద్య సిబ్బంది కృష్ణవేణి, లలిత, అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు



# అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు నిఘా పెంపు

## ఇసుక రీచ్ ఏరియాలో సిసి కెమెరాలు ఏర్పాటు

### జిల్లాలో 24 ఇసుక రీచ్ లకు ప్రభుత్వ అనుమతులుఅధికారులతో సమీక్ష సమావేశంలో :జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 20: ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో భాగంగా నిఘాను, తనిఖీలను తీవ్రతరం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.ఇసుక అక్రమ రవాణాను అరికట్టే విషయమై గురువారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి తహసిల్దార్లు ,ఎంపీడీవోలు, మైనింగ్ ,ఇరిగేషన్ ,పోలీస్ అధికారులతో ఉదయాదిత్య భవన్లో సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం ద్వారా ఆయా ఇసుక రీచ్ లలో అనుమతించిన వాహనాలు, అనుమతించిన వారికి మాత్రమే ఇసుకను తీసుకువెళ్లే అధికారం ఉందని, అలా కాకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందుకు ఇసుక రీచ్ ల వద్ద నైట్ విజన్ కెమెరాలతో పాటు, హైరెజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యమైన ఇసుక రీచుల వద్ద డ్రోన్ సర్వే సైతం చేయించడం జరుగుతుందన్నారు. పరిమితికి మించి ఇసుకను తవ్వినట్లయితే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.కొత్తగా గుర్తించిన ఇసుక రీచ్ లను ఎంపీడీవోలు, తహసిల్దారులు సంయుక్తంగా సందర్శించి వారంలోగా పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని తెలిపారు.జిల్లాలోని దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాల నుండి కొన్ని ఇసుక రీచుల ద్వారా అనుమతితో, అలాగే అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా జరగకుండా ఎంపీడీవో, తహసిల్దార్ ,పోలీస్, మైనింగ్ అధికారులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో 24 రీచ్ లలో ఇసుకను తీసేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందని, వాటిని బలోపేతం చేస్తామని, ఇందుకు పోలీసు సహకారం కావాలని జిల్లా ఎస్పీతో కోరారు. ప్రతి కొత్త రీచ్ ను ఎంపీడీవో ప్రత్యక్షంగా పరిశీలించాలని చెప్పారు.నది లోతట్టు ప్రాంతంలో ఇసుక తవ్వడానికి వీలులేదని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.ఇసుక అక్రమ రవాణాను గట్టిగా అరికట్టాలని, ఇందుకు సంబంధం ఉన్న ప్రతి శాఖ అధికారి గట్టి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా 31 గ్రామాలలో ఇండ్లు నిర్మించేందుకు అనుమతులు ఇవ్వడం జరిగిందని ,అనుమతించిన ఇండ్లకు మాత్రమే ఇసుకను మంజూరు చేయాలని ,ఈ విషయంలో ఎంపీడీవోలు తహసిల్దార్లు పూర్తి కఠినంగా ఉండాలని, అలాగే గృహ నిర్మాణ శాఖ పీడీ సైతం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. శాంక్షన్ మంజూరు పత్రం ఇస్తేనే ఇసుక ఇవ్వాలని పునరుద్ఘాటించారు.ఇసుకకు సంబంధించి ఎక్కడ నిర్లక్ష్యంగా ఉండవద్దని, అన్ని చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఇసుక పై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు వెంటనే స్పందించాలని తెలిపారు. అనుమతించిన ఇసుక రీచ్ ల వద్ద, ముఖ్యంగా లోడింగ్ పాయింట్ల వద్ద సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఇసుకను తవ్వేందుకు అనుమతి ఉంటుందని, సాయంత్రం 5 దాటిన తర్వాత ఎవరైనా లోడింగ్ పాయింట్ల వద్ద ఇసుకను తవ్వినట్లయితే కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు గాను గడచిన నాలుగు నెలల క్రితమే జాయింట్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ టీములన్ని మరోసారి గుర్తించిన ఇసుక రీచులన్నింటిని సందర్శించాలని అన్నారు.ఎక్కడ అనుమతి లేకుండా



ఇసుక అక్రమ రవాణా అయ్యే అవకాశాన్ని కల్పించవద్దని ఆయన కోరారు. తహసిల్దారులు ఎక్కడైనా ఇసుకకు అనుమతులు ఇస్తే ఒక కాపీని పోలీస్ డిపార్ట్మెంట్ కు ఇవ్వాలని కోరారు. దేవరకొండ ఏసీపీ మౌనిక మాట్లాడుతూ ఇసుకను అక్రమంగా తీసుకు వెళ్లే వారికి అలా తీసుకువెళ్లకుండా కౌన్సిలింగ్ చేయాలని సూచించారు.అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఇప్పటివరకు ఇసుక అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టగలిగామని ,ఇకపై కూడా సంయుక్త బృందాలు సమన్వయంతో పని చేయాలని కోరారు. కొత్తగా గుర్తించిన ఇసుక రీచులను తక్షణమే సందర్శించి వివరాలు ఇవ్వాలని, రిజర్వాయర్ల నుండి ఇసుకను తీసుకు వెళ్లినప్పుడు అలాగే ఇసుక డంప్ చేసే ప్రాంతం వద్ద రిజిస్టర్లను నిర్వహిస్తే అక్రమ రవాణాను అరికట్టవచ్చు అని అన్నారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా మైన్స్ శాఖ సహాయ సంచాలకులు జాకబ్, గృహ నిర్మాణ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ తదితరులు మాట్లాడారు.డిఎస్పీలు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు,మిర్యాలగూడ తాసిల్దార్ హరిబాబు, తహసిల్దార్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## పోస్టు మెట్రిక్ హాస్టల్ ఉద్యోగులకు కన్వెన్షన్ జీవో వర్తింపచేయాలి



సిద్దిపేట, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక): బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో ఔట్సోర్సింగ్ విధానంలో పోస్టు మెట్రిక్ హాస్టళ్లలో పని చేస్తున్న తమకు కన్వెన్షన్ జీవో వర్తించే విధంగా చేసి తమ జీతాలను ఇప్పించాలని బాధితులు కోరారు. గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో మిడియాతో మాట్లాడారు. బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో ఔట్సోర్సింగ్ విధానంలో పోస్టు మెట్రిక్ హాస్టల్ లో 49 మంది వర్కర్స్ పనిచేయగా 28 మందికి మాత్రమే కంటిన్యూషన్ జీవో ఇచ్చి... మిగిలిన 21 మంది ఉద్యోగులకి వచ్చిన కంటిన్యూషన్ జీవో వర్తించేలా సంబంధిత బీసీ వెల్ఫేర్ మినిస్టర్ సంబంధిత జిల్లా అధికారులు ఈ సమస్య పైన పూర్తిస్థాయిలో విచారణ జరిపి సమస్య పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల్ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్ర జేఏసీ సిద్దిపేట జిల్లా జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జి శ్రీకాంత్, ఈ కృష్ణ,భిక్షపతి లక్ష్మి, కల్యాణి, యశోద, డి.జ్యోతి, ఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## గూడ్స్ ట్రైన్ కిందపడి మహిళ మృతి




హుజరాబాద్ ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక): గురువారం రోజు 20.02.2025 ఉదయం కొత్తపల్లి నివాసురాలు అయిన అయేషా అఫ్రీన్ వయస్సు 34 సంవత్సరాలు జమ్మికుంట రైల్వే స్టేషన్లో ఆగి ఉన్న గూడ్స్ ట్రైన్ కింది నుండి రైలు పట్టాలు దాటుటకు ప్రయత్నించగా ట్రైన్ కదులుట వలన ట్రైన్ కింద పడగ కాళ్ళు తెగినందున అంబులెన్సు లో ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుక వెళ్లగా డాక్టర్ పరీక్షకించి చనిపోయినట్లు నిర్ధారించినారు. ఇట్టి కేసును జి. తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం పరిశోదనా చేస్తున్నారు.

## శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్...



రాయికల్ ఫిబ్రవరి 20 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో శ్రీరామ యూత్ వారు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ విజేతగా పోరండ్ల టీం, రన్నర్ గా కన్నాపూర్ టీం కు బహుమతులను బిజెపి సీనియర్ నాయకులు చిలుకమర్రి మదన్ మోహన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల శేఖర్ బిజెపి మండల నాయకులు మ్యాకల రమేష్, భారతపు నరసయ్య, టోర్నమెంట్ నిర్వాహకులు నూతి కట్ల సత్యం, తాటికొండ శ్రీకర్, తిరుపతి , నరేష్,అంజిత్, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ బోర్డుకు కమిషనర్ ను నియమించాలి




సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక): రాష్ట్రంలో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కారం కోసం లేబర్ బోర్డుకు కమిషనర్ ను నియమించకపోవడం శోచనీయకమని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చైర్మన్ నియమించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం ప్రశ్నించారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సమస్యలను చెప్పుకోవడానికి సరియైన అధికారిని ఇప్పటి వరకు నియమించకపోవడం శోచనీయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు లేబర్ బోర్డుకు కమిషనర్ను నియమించకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. 2వేల కోట్ల రూపాయలు లేబర్ బోర్డు వద్ద ఉన్నప్పటికీ భవన కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగితే నిధులు కేటాయించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. కార్మికులు పడే కష్టాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించితగిన ప్రాధాన్యత ఇవ్వాలని ప్రమాదాలు జరిగితే తక్షణమే భీమ వర్తింప చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావుకార్మికుల పక్షాన మాట్లాడడం శుభ సూచకమని మంత్రి జూపల్లి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చూడాలని దర్పలి చంద్రం కోరారు.

## ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 20 ( తెలంగాణ పత్రిక):మార్చి 5 నుండి ప్రారంభ మయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో కలిసి సమావేశం నిర్వహించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఇంటర్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీసు, ప్రజా రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలోకి ఎవరు సెల్ఫోన్ తీసుకొని వెళ్లడానికి అనుమతి లేదని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా అవసరమైన రూట్ లలో బస్సు సర్వీసులు నడిచేలా చేపట్టాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో ఒక ఏఎన్ఎంను కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు తదితర మౌలిక వసతులు ఉండేలా అన్ని చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు.పరీక్షలను సజావుగా నిర్వహించడానికి ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్లను చేర్చడం ద్వారా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగానే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల ఏరియాలలో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన నిఘా ఉండాలని, ఇందుకు గాను కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్, ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ, టేకులపల్లి జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సులోచన రాణి కొత్తగూడెం ఇల్లందు పాల్వంచ మున్సిపల్ కమిషనర్లు శేషంజన్ స్వామి, శ్రీకాంత్,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- గూడూరు మండలంలోని తీగలవేణి, గాజులగట్టు, గూడూరు, బొద్దుగొండ గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాస్ రావ్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల దుకాణదారుల తో మాట్లాడుతూ.. స్టాక్ రిజిస్టర్ లు, బిల్ బుక్ లో నిరంతరం వ్యవసాయ అధికారి దగ్గర అప్డేట్ చేయించుకోవాలని అన్నారు. యూరియాను ఎక్కువ మోతాదులో కాకుండా అధికారుల సూచనల మేరకు, తగిన మోతాదులో వాడాలని చెప్పారు. రైతుల అందరికీ అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచుతామని, ఎటువంటి కొరత లేకుండా చూస్తామని చెప్పారు. అదేవిధంగా తీగలవేణి, గ్రామంలో డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వేను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల వ్యవసాయ అధికారి ఎండి. అబ్దుల్ మాలిక్, గుండెంగా క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మధు, రైతులు పాల్గొన్నారు.

## పార, పలుగు పట్టి మట్టి తవ్విన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 20( తెలంగాణ పత్రిక):టేకులపల్లి మండలం లో జిల్లా కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సులానగర్, చింతలంక, కోయగూడెం, చంద్రు తండా, కొత్త తండా గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు.పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం క్రింద చేపడు తున్న ఫారం చెరువు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రోజులుగా పనిచేస్తున్నారు, పని ప్రదేశంలో త్రాగునీరు వసతి కల్పిస్తు న్నారా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కూలీలతో మమేకమై వారితో ముచ్చటిస్తూ పలుగు పారా పట్టి మట్టిని తవ్వికూలీలలో ఉత్సాహన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంత మంది కూలీలు పనిచేస్తున్నారు, పనిచేసే ప్రాంతం లో త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, జాబ్ కార్డు వున్న ప్రతి ఒక్కరికి పనిదినాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కోయగూడెంలో రైతు పకీర్ కు చెందిన పొలంలో ఆగస్టు నెలలో నాటి సాగు చేస్తున్న మునగ సాగును కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు.కలెక్టర్ మునగ కాయలతో పాటు ఆకు ను కూడా పొడిచేసి అమ్మవచ్చని, రైతులు లాభదాయకమైన మునగ పంట పండించి ఆర్థికా అభివృద్ధి చెందాలని సూచించారు. అనంతరం చింతలంక గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీ సందర్శించారు ఈ సందర్భంగా కలెక్టర్ నర్సరీలలో ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచాలని, వేసవిలో ఎండ ప్రభావం వల్ల మొక్కలు చనిపోకుండా రోజుకు రెండుసార్లు నీరు పొయ్యాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన మట్టి కట్టల పనిని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డీఎల్పీఓ రమణ, మిషన్ భగీరథ డీఈ పద్మావతి, విద్యుత్ శాఖ డీఈ రంగస్వామి, ఎంపీడీవో రవీందర్ రావు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సృష్టిలోని గొప్పదనం అన్న ప్రసాదం



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, విజయ విఘ్నేశ్వర దేవాలయం కమిటీ సభ్యులు ప్రతి బుదవారం చేస్తున్న అన్నదానం కార్యక్రమంలో, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ,మానవ జన్మ మహా గొప్పదని, అందులో భక్తి మార్గం చాలా గొప్పది ,మన సంపాదనలో కొంతైనా భక్తి మార్గం అన్న ప్రసాదం లాంటి కార్యక్రమాలు చేయాలన్నారు. భగవంతుడికి నచ్చేది ఒకటేనని భక్తులకు అన్న ప్రసాదం, పేదలకు అన్నదానం వస్త్ర దానం ఎంతో అవసరం మనకు తోచిన విధంగా చేయాలని అన్నారు. దీని ద్వారా మన కుటుంబాన్ని మన రక్తసంబంధీకులను స్నేహితులను శ్రేయోభిలా షులను దేవుడి దీవిస్తూ ఆశీర్వాదం పొందుతామని అన్నారు. కమిటీ సభ్యు లు అయిత ప్రకాష్ విజయలక్ష్మి దంపతుల 41 వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకోని వారిని సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పల్లపోతు వాసు, అనూప్ ఖండేల్ వాల్, సంకా. శ్రీనివాసరావు,రాము,జీవీ,బోగా.నారాయణ,(శీనివాసరావు ,బొడ్ల.మహేష్, నగేష్, బిక్షం,బొబ్బాల.వెంకట్ యాదవ్,వీర బాబు, గణేష్,మరియు విజయ విగ్నేశ్వర దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రికొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని మెయిన్ హాస్పిటల్ ఏరియాలోని స్థానిక జిల్లా ఎస్పీ కార్యాలయంలో, ఈరోజు మన జిల్లా %్రా% రోహిత్ రాజ్ ని కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిసి ముస్లీంల అతి పెద్ద పండుగా పవిత్ర రమజాన్ మాసం వచ్చేనెల 02/03/2025 ప్రారంభం అవుతున్న సందర్బంగ భద్రాద్రికొత్తగూడెం జిల్లా లోని ముస్లిం సోదరులకు ఏలాంటి అవంచనియ సంఘటనలు జరగకుండా,మరియు రమజాన్ ఉపవాసాల సమయంలో ఇఫ్తార్, మరియు రాత్రి తరబి నమాజ్, సమయాల్లో ఆలస్యం అవుతుంది. కావున జిల్లా, మండలాలలో ఉన్నటువంటి జామ మస్జిద్ ల వద్ద ఎలాంటి గొడవలు కాకుండా,30 రోజులు బందోబస్త్ ఏర్పడు చెయ్యవలసిందిగ కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం నియోజకవర్గ



మైనార్టీ అధ్యక్షులు గౌస్ మొయినుద్దీన్, కొత్తగూడెం టౌన్ సెక్రటరీ ఖామర్, మరియు కొత్తగూడెం పట్ట మైనారిటీ మహిళ అధ్యక్షురలు షబానా, పాల్వంచ పట్టణ అధ్యక్షురలు ఫర్జన, హసీనా, అస్మా, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులకు సన్మానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20 నూతనంగాఎన్నికైన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్ష, ఉపాధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రామర్తి గోపిని పలువురు సన్మానించారు. హైదరాబాద్ లో జరుగుతున్న శిక్షణ శిబిరంలో వారిని శాలువాతో సత్కరించారు. మాజీ ఎంపీ మధుయాష్కీ తదితరులు వారిని అభినందించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

### - హుజూర్ నగర్ ఎస్సై ముత్తయ్య



హుజూర్ నగర్, నియోజక ఇన్చార్జి,ఫిబ్రవరి 20, (తెలంగాణ పత్రిక): సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామానికి గురువారం 3:30 గంటల సమయంలో ఎస్సై ముత్తయ్య సిబ్బందితో వెళుతుండగా కాచవారి గూడెం స్టేజ్ వద్ద లింగగిరి వాగు నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న హుజూర్ నగర్ పట్టణానికి చెందిన యరగొర్ల గంగరాజును అదుపులో తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై ముత్తయ్య హెచ్చరించారు.

## పీసీసీ చీఫ్ కు ఘన సన్మానం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20:పీసీసీచీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వెల్నెస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, జనరల్ మేనేజర్ రాజేశ్ పీసీసీ చీఫ్ మర్యాదపూర్వకంగా కలిసి నిజామాబాద్ లోనూతన బ్రాంచ్ వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు సుమన్ గౌడ్, అసదఖాన్, వివేకానంద రెడ్డి తదితరులున్నారు.


## నిరుపేద వధువు పెళ్లికి పుస్తె మట్టెల అందజేత



నంగునూరు, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక):నిరుపేద వధువు వివాహానికి మానవతా దృక్పథంతో పుస్తె మట్టెలను పంపిణీ చేసి యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బాగు శ్రీకాంత్ యాదవ్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొండంరాజపల్లి గ్రామానికి చెందిన గడిపి సుజాత, యాదయ్య దంపతుల కూతురు పెళ్లికి బాగు శ్రీకాంత్ యాదవ్ సొంత డబ్బులతో పుస్తె, మట్టెలను గురువారం టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి చేతుల మీదుగా అమ్మాయి తల్లి దండ్రులకు అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ ను యాదగిరి అభినందించారు. ఎన్ని ఆస్తులు డబ్బులు సంపాదించిన కలగని సంతోషం నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడంలో కలుగుతుందన్నారు. కష్టాలలో ఉన్న వారికి మానవత్వంతో సహాయం చేయడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పేర్కొన్నారు. వధువు బంధువులు శ్రీకాంత్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొలుపుల బాలకిషన్, నాయకులు మేక రజినీకాంత్, ముక్క సాగర్, సుధాకర్, తిరుపతి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## దామెర బాబురావును గెలిపించండి.

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దామెర బాబురావు మాట్లాడుతూ ఇప్పటివరకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిసారి అగ్రకుల ఆధిపత్య యూనియన్లకు సంబంధించిన పార్టీలకు సంబంధించిన అభ్యర్థులే నిలబడి శాసనమండలికి వెళుతూ ప్రభుత్వ విద్యారంగా వ్యవస్థను గాని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి గాని ఏ మాత్రం పాటుపడకుండా వారి వ్యక్తిగత స్వలాభం కోసం, వారి వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికి మాత్రమే వారు శాసనమండలికి వెళుతున్నారని తెలిపారు. మొట్టమొదటిసారిగా ధర్మ టీచర్స్ యూనిటీ ఒక అణగారిన వర్గాల అభ్యర్థిగా తనను ఎమ్మెల్సీ బరిలో నిలపడం జరిగిందని అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసనమండలికి పంపించాల్సిందిగా, ఆయన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యాయ లోకాన్ని అభ్యర్థించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మరియు ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించడానికి 100 శాతం కృషి చేస్తానని మీ అందరికీ మాటిస్తున్నాను అన్నారు. ఈ మీడియా సమావేశంలో డిటియు బాధ్యులు వేణు సార్, నాగరాణి మేడం,రాజు సార్, నాయకులుమురళి కృష్ణ, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకిస్తే ఉచితాలు పెద్దలకిస్తే రాయితీలా

## సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

సూర్యాపేట జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక ) ఉచితాలతో సోమరితనం పెరుగుతుందని అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తి వ్యాఖ్యానించడం సరికాదని పేదలకు ఇస్తే ఉచితాలు పెద్దలకు ఇస్తే రాయితీల అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు సిపిఎం జిల్లా కార్యాలయం ఎంబీఎన్ భవనంలో జరిగిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజల సంపదను దోచుకుంటున్న పెద్దలకు ఇస్తున్న రాయితీల పట్ల మాట్లాడని కోర్టులు పేదల కోసం ఉచితాలు ఇస్తే సరికాదని మాట్లాడటం దుర్మార్గమని అన్నారు. ఎరువులు, పురుగుమందుల మీద ఇచ్చే సబ్సిడీలు రైతులకు పెట్టుబడి భారం తగ్గిస్తాయని,విద్యుత్తు, మంచినీరు, రేషన్ సరుకుల మీద ఇచ్చే సబ్సిడీలు, మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం పేద కుటుంబాల మీద భారం తగ్గిస్తాయని, వృద్ధులకు, మహిళలకు, వికలాంగులకు ఇచ్చే పింఛన్లు వారి రోజువారీ ఆదాయానికి తోడవుతూ ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని అన్నారు. కేంద్ర బడ్జెట్కు ముందురోజు ప్రవేశపెట్టిన ఆర్థికసర్వే రిపోర్టు, ప్రజల కొనుగోలు శక్తి పడిపోయినందువల్ల సరుకుల అమ్మకాలు తగ్గాయని,ఉపాధి అవకాశాలు పడిపోయాయని, ధరలు పెరిగాయని, ఆహార సరుకుల ధరలు మరింత పెరిగాయని తేల్చిందన్నారు. ఆర్థిక వ్యవస్థ మీద వీటి పర్యవసానాలు తీవ్రంగా ఉన్నాయని హెచ్చరించిందని తెలిపారు.గత ఐదేండ్లుగా నెలసరి వేతన జీవులకు, స్వయం ఉపాధి కార్మి కులకు నిజవేతనాలు పడిపోయాయని ఆర్థిక సర్వే రిపోర్టు స్పష్టం చేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం వెచ్చించే ప్రతి రూపాయి ప్రజల కొనుగోలు శక్తి పెంచదానికి, ధరల పెరుగుదలతో ప్రస్తుతం పేదల ఆదాయం తిండికే సరిపోతున్నదన్నారు. అందుకే పేదలకు ప్రభుత్వం ఏ రూపంలో ఆర్థిక సహాయం చేసినప్పటికీ అది వారి మౌలిక అవసరాలు తీర్చుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. ఇందుకు భిన్నంగా రాయితీల పేరుతో పాలకులు బడాబాబులకు లక్షల కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారని ఫలితంగా వారి ఆస్తులు పెంచుకుంటున్నారే తప్ప పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించేవైపు వారి దృష్టి లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలను పెట్టుబడిదారులు దుబారా ఖర్చులకు వినియోగిస్తున్నారని అన్నారు. గతంలో మోడీ ప్రభుత్వం పది శాతం కార్పొరేట్ పన్ను తగ్గించడం ద్వారా ప్రభుత్వం వదులుకున్న ఆదాయం ఏటా రూ.ఒక లక్షా నలభైఐదు వేల కోట్లు. ఇది పెట్టుబడుల్లోకి రాలేదని, బడాబాబులు ఆస్తులు పెంచుకున్నారని అన్నారు. రాయితీల పేరుతో వీరికిచ్చేవన్నీ ఉచితాలు కాదా? కార్మికులు కంపెనీల్లో, వ్యవసాయ కూలీలు భూమి మీద పని చేస్తారని వీరికి యజమానులు తగిన వేతనం చెల్లించటంలేదని ఫలితంగా వారి ఆదాయం తిండి ఖర్చుకే సరిపోవడంలేదన్నారు. వీరికి కనీసం నెలకు రూ.26 వేలు వేతనం చెల్లించాలని ఆదేశించడానికి పాలకులు సిద్ధంగా లేరని ప్రభుత్వం సహాయం చేయవలసింది ఈ పేదలకు తప్ప పెద్దలకు కాదన్నారు. బడాబాబుల ప్రయో జనాల కోసం అవసరమైనపుడు సంక్షేమ పథకాలనీ, లేనప్పుడు ఉచితాలనీ మాట్లాడతారునీ సరళీకృత ఆర్థిక విధానాల ఫలితంగా నిజ వేతనాలు, ఉపాధి అవకాశాలు పడిపోయి. నిరుద్యోగం, ధరలు పెరిగి. ప్రజల్లో అసంతృప్తి రగులుతుందన్నారు ఇలాంటి సందర్భాల్లో పేదలకు



విద్యా వైద్యం సంక్షేమ పథకాలు అందించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలపైనే ఉందని తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేదలకు ప్రాముఖ్యత ఇవ్వలేదని అన్నారు తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసే విధంగా నిర్మలా సీతారామన్ బడ్జెట్ ఉందని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానా లను అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల పట్ల ప్రజల నుండి వెలువెత్తుతున్న అసంతృప్తిని చల్లార్చి విధంగా పథకాల అమలు ఉండాలని తెలిపారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు రావలసి న వాటా కోసం, రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది , కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, నాగారపు పాండు,కోట గోపి మట్టిపల్లి సైదులు,చెరుకు ఏకలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

### కొన్నూరు శివారులోని పౌల్ట్రీ ఫామ్'ను

## పరిశీలించిన జిల్లా అధికారులు

### చికెన్ అమ్మకాలను నిలిపివేయాలని ఆదేశించినజిల్లా కలెక్టర్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20: వనపర్తి జిల్లాలోని మదనాపురం మండలంలోని ఓ పౌల్ట్రీ ఫామ్ లో కోళ్లు అంతుచిక్కని వ్యాధితో మృత్యువాత పడిన నేపథ్యంలో సమీప ప్రాంతాల్లో చికెన్ అమ్మకాలను నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి మదనాపురం మండల పరిధిలోని కొన్నూరు శివారులోని పౌల్ట్రీ ఫామ్ ను పరిశీలించారు. కోళ్ళు ఏ విధంగా మృత్యువాత పడ్డాయి అనే విషయంపై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని, సంబంధిత కోళ్ల ఫారం యజమానిని ఆరా తీశారు. ఇటీవల బయటకి ఏమైనా కోళ్లు అమ్మారా అని ప్రశ్నించగా, ఎవరికి అమ్మలేదని చనిపోయిన వాటన్నిటినీ ఫామ్ సమీపంలోనే పూడ్చి వేసినట్లు యజమాని బదులిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్నూరు గ్రామంలో గాని, సమీపంలో ఉన్న చికెన్ దుకాణాలను తెరవనీయ వద్దని, ఎవరైనా అమ్మకాలు జరిపితే వెంటనే బైండోవర్ చేసి, చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు ఆదేశించారు. ఎవరూ చికెన్ అమ్మడానికి వీల్లేదని ఆదేశించారు. సమీపంలోని ఇతర పౌల్ట్రీ ఫారంలను సైతం పశుసంవర్ధక శాఖ అధికారులు సందర్శించి పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు. ఏదైనా ఫామ్ లో కోళ్లకు అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే స్టాక్ బయటికి వెళ్లకుండా ఆపివేయాలని



ఆదేశించారు. కొన్నూరు సంఘటనపై శాంపిల్స్ వీబీఆర్ఐ కి పరీక్షల కోసం పంపినట్లు తెలిపారు. ల్యాబ్ నుంచి రిపోర్ట్స్ వచ్చిన తర్వాత కారణాలు ఏంటి అనే వివరాలు తెలుస్తాయని చెప్పారు. కొన్నూరు పౌల్ట్రీ ఫార్మ్ ఘటనపై కోడి పిల్లలు సరఫరా చేసిన సంబంధిత కంపెనీ ప్రతినిధులను పిలిపించి విచారణ చేయడం జరుగుతుందని చెప్పారు. కలెక్టర్ కొన్నూరు గ్రామంలో పర్యటించి చికెన్ దుకాణాలను తనిఖీ చేశారు. చికెన్ అమ్మడానికి వీల్లేదని దుకాణదారులకు తెలియజేయాలని సూచించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీవో, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించని డ్రైవర్ల పై కఠిన చర్యలు తప్పవు



పెబ్బేరు ఫిబ్రవరి20 ( తెలంగాణ పత్రిక) ట్రాఫిక్? రూల్స్? పాటించని 3 ఇసుక ట్రాక్టర్లను పెబ్బేరు ఎంవీఐ వాసుదేవరావు గురువారం పట్టుకున్నారు. 2 ట్రాక్టర్లను సీజ్? చేశారు. 3 కేసులు నమోదు చేశారు. చాలా మంది ట్రాక్టర్ల డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించడం లేదని గురువారం శాఖాపూర్ వై, రామాపూర్ ఇసుక రీచ్ ల వద్ద ఆయన వెహికిల్ చెకింగ్ చేశారు. అందులో 3 ట్రాక్టర్లను ఆపగా అందులో ఇద్దరికి డ్రైవింగ్ లైసెన్సు లేదు, సరైన పత్రాలు చూపించకుండా ఇసుకను తరలిస్తుండటంతో రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. మరో ట్రాక్టరుకు సైతం ఎంవీ ఆక్ట్ ప్రకారం సరైన పత్రాలు చూపించకపోవడంతో ఆ ట్రాక్టరు డ్రైవరుపై కేసు నమోదు చేశారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని, లేదంటే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎంవీఐ వాహనదారులను హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం- ఓడితల ప్రణవ్



కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( ఫిబ్రవరి20)కమలాపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ వొడితల ప్రణవ్ బాబు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గ్రామస్థాయి ఇన్చార్జిలతో సమీక్ష సమావేశం జరిగింది ఇట్టి సమావేశానికి ఎన్నికల ఇన్చార్జి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై గ్రామస్థాయి ఇన్చార్జిలు ప్రతి ఓటర్ ని కలిసి కాంగ్రెస్ పార్టీ ఓటు వేసే విధంగా, ఆనాడు కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చినట్టు విద్యకు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి ప్రతి హామీని నెరవేరుస్తుంది కనుక కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి %మీజ% అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జిలు, యూత్ కాంగ్రెస్ నాయకులు , తదితర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు.

## బెల్గావి ఎక్స్ప్రెస్, డోర్నకల్ ప్యాసింజర్ రైళ్లు ను తిరిగి పునరుద్ధరించండి

**- కాకతీయ ఎక్స్ప్రెస్ లో రిజర్వేషన్ బోగీలను ఏర్పాటు చేయండి.-పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శిరిడి, భద్రాచలం కు ప్రత్యేక రైళ్లు నడపాలి- నత్త నడక నడుస్తున్న కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు తక్షణం పూర్తి చేయాలి- సౌత్ సెంట్రల్ రైల్వే అడిషనల్ డివిజన్ మేనేజర్ గోపాలకృష్ణయ్య రైల్వే అధికారులును కలిసి వినతి పత్రం సమర్పించిన సెంట్రల్ రైల్వే డి. ఆర్. యు. సి. సి. మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి.**

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 20( తెలంగాణ పత్రిక):కొత్తగూడెం ఏరియాలో రైల్వే అభివృద్ధి పనులు పరిశీలన తదిత సమస్యల పై సమీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సౌత్ సెంట్రల్ రైల్వే అడిషనల్ డివిజనల్ మేనేజర్ గోపాలకృష్ణయ్య ను, మరియు సికింద్రాబాద్ డివిజన్ రైల్వే అధికారులను సౌత్ సెంట్రల్ రైల్వే డి .ఆర్. యు. సి. సి మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి రైల్వే సమస్యలపై వినత పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి రైల్వే సమస్యలను వివరిస్తూ రద్దు చేసిన బెల్గావి ఎక్స్ప్రెస్ తో పాటు కొత్తగూడెం నుండి డోర్నకల్ వెళ్లే ప్యాసింజర్ రైలు నుతిరిగి తక్షణమే పునరుద్ధరణ చేపించాలని కోరారు తెలంగాణ ప్రాంత అభివృద్ధి ప్రజల సౌకర్యం కోసం కొవ్వూరు రైల్వే లైన్ తోపాటు కొత్తగూడెం కేంద్రంగా రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని, పుణ్యక్షేత్రాలైన తిరుపతి, శిరిడి, భద్రాచలం ప్రాంతాలకు ప్రత్యేక స్పెషల్ ట్రైన్స్ లు నడపాలని చెప్పారు.కొత్తగూడెం నుండి సికింద్రాబాద్ కు వెళ్లే కాకతీయ ఎక్స్ప్రెస్ లో జనరల్ బోగీలతో పాటు రిజర్వేషన్ బోగీలు కూడా ఏర్పాటు చేయాలని కోరారు గత



రెండు సంవత్సరాలుగా నత్త నడకగా సాగుతున్న కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులును వేగంగా పూర్తి చేసి ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే డివిజన్ అధికారులు కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఏరియా ఆఫీసర్ మీనా, ఏరియా ఇన్స్పెక్టర్ పాషా, స్టేషన్ మేనేజర్ మరియు రైల్వే పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ మాల మహానాడు

## జిల్లా అధ్యక్షులుగా తోట మల్ల నియామకం

### - హర్షం వ్యక్తం చేసిన మాల మహానాడు నాయకులు జెట్టి మోహన్

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక ) జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా చర్ల మండలానికి చెందిన తోటమల్ల రమణమూర్తిని, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్,ఆదేశాల మేరకు నియమించినట్లు,జిల్లా ఇన్చార్జ్ జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ వెల్లడించారు, ఈ మేరకు బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం మాల మహానాడు కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం, లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, ఆధ్వర్యంలో కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము,అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ మాట్లాడుతూ, జాతీయ మాల మహానాడు భవిష్యత్తులో బలోపేతం చేసే దిశగా జిల్లాలో నూతన జిల్లా అధ్యక్షున్ని నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు పిల్లి సుధాకర్, ఆదేశాల మేరకు నూతన జిల్లా అధ్యక్షునిగా తోటమల్ల రమణమూర్తిని నియమించినట్లు తెలిపారు, ఈ సమావేశంలో జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఎడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, ఇల్లెందు నియోజకవర్గ



సీనియర్ నాయకులు కాలే పుల్లయ్య, జిల్లా మహిళా నాయకురాలు బోడ దివ్య, పాల్వంచ పట్టణ అధ్యక్షులు దార చిరంజీవి, భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కారంపూడి సాల్మన్ రాజ్, చర్ల మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ బోళ్ల వినోద్, నాయకులు, జీవీ రత్నం, సెనగ ప్రభాకర్, దాసరి అశోక్, కెందెం రాము, గందూరి సంజీవరావు, తోటమల్ల కృష్ణారావు కొంగూరి సత్యనారాయణ, పల్లంటి హరీష్, రుంజా సుమన్, నిట్ట అబ్బులు, తదితరులు పాల్గొన్నారు

## వెల్దుర్తి మండల రైతు వేదికలలో రైతులకు అవగాహన సదస్సు

వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి20 తెలంగాణ పత్రిక: మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని రైతు వేదిక ఆవరణలో గురువారం వ్యవసాయ శాఖ ఏడిఏ విజయలక్ష్మి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని బండ పోసాని పల్లి, హస్తాల్పూర్, మన్నే వారి జలాల్పూర్, కుకునూరు, వెల్దుర్తి గ్రామాలకు చెందిన రైతులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పంట కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో రామ్ శివ, ఏ ఈ ఓ మజీద్ అలీ, ఉత్తం, వందన, రేవతి, గౌతమి తదితరులు పాల్గొన్నారు



# దళిత హక్కుల నేతకు సన్మానం



కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 20.జాతీయ దళిత హక్కుల పోరాట సమితి తెలంగాణ అధ్యక్షులు తాళ్లపెల్లి లక్ష్మణ్ ను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఘనంగా సన్మానించారు. గురువారం కోరుట్ల లోని పేట భాస్కర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన తాళ్లపెల్లి లక్ష్మణ్ పలు దళిత బహుజన ప్రజా సమస్యలపై చర్చించారు. ఈనెల 22 న జగిత్యాల లో నిర్వహించనున్న దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సదస్సుకు రావాలని భవిష్యత్తులో పలు సమస్యల పరిష్కారం లో కలిసి పనిచేద్దామని భాస్కర్ ను కోరారు. మొదటి సారి తన నివాసం కు వచ్చిన సందర్భంగా లక్ష్మణ్ ను సన్మానించినట్లు సిపిఐ పార్టీలో సీనియర్ నాయకులు గా సుదీర్ఘ అనుభవం గల నేత దళిత ప్రజా సమస్యల సాధనలో రాష్ట్ర వ్యాప్తంగా కలిసి పని చేద్దామనడం ను స్వాగతిస్తున్నమని పేట భాస్కర్ తెలిపారు. ఈకార్యక్రమంలో కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శి రామిల్ల రాంబాబు, రాజు, భూమేష్ పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలో వెయ్యి మెగావాట్లు దాటిన విద్యుత్

## -విద్యుత్ అంతరాయం నివారించేందుకు ఎమర్జెన్సీ రెస్పాన్స్ వాహనాలు ఏర్పాటు -జిల్లా కు అదనంగా 2900 ట్రాన్స్ ఫార్మర్లు -జిల్లాలో విద్యుత్ కాల్ సెంటర్ 1912:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 20: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి నల్గొండ పట్టణంలో జరుగుతున్న సమ్మర్ ప్లాన్ పనులను సమీక్షించిన దక్షిణ తెలంగాణ పంపిణీ సంస్థ సీఎం డి శ్రీ ముషారఫ్ ఫరూఖి (ఐఏఎస్)గతేడాది దాదాపు 67 పి.టి.ఆర్ లు ఓవర్ లోడ్ అయ్యాయి. ఇప్పుడు ఎలాంటి ఓవర్ లోడింగ్ సమస్యలు లేవు. హైదరాబాద్ నగరానికే పరిమితమైన 1912 విద్యుత్ కాల్ సెంటర్ జిల్లాలకు విస్తరణ సమ్మర్ ప్లాన్ లో భాగంగా క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనుల తనిఖీలో భాగంగా బీట్ మార్కెట్ సబ్ స్టేషన్ సందర్శన. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ జిల్లా విద్యుత్ అధికారులతో సమావేశం. సమావేశం అనంతరం తిప్పర్తి మండలం ఇందుగల సబ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. నకిరేకల్ దగ్గర నిర్మితమవుతున్న ఆర్లగడ్డ గూడెం 33 కేవీ ఫీడర్ పనులను తనిఖీ చేశారు. నల్గొండ జిల్లాలో మొట్టమొదటిసారిగా విద్యుత్ డిమాండ్ 1000 మెగావాట్లుకు చేరింది. ఈ నెల 17 వ తేదీన 1002 మెగా వాట్లు గా రికార్డు అయ్యింది. గత ఏడాది ఫిబ్రవరి 23 న 966 మెగావాట్లుగా నమోదయ్యింది. నల్గొండ జిల్లాలో గృహ వాణిజ్య పారిశ్రామిక , వ్యవసాయం రంగాల్లో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతున్నది. గత ఏడాది తో పోల్చుకుంటే ఈ ఏడాది నూతనంగా దాదాపు 20 వేల మంది వినియోగదారుల చేరికతో కింద దాదాపు 2.37 లక్షల మంది గృహ వినియోగదారులు లబ్ధి పొందుతున్నారు. ప్రస్తుతం 2.37 లక్షల వ్యవసాయ వినియోగదారులు ఉన్నారు. ఈ ఏడాది దాదాపు 5600 వ్యవసాయ కనెక్షన్స్ ను నూతనంగా మంజూరు చేయడం జరిగింది. గతేడాది దాదాపు 67 సబ్ స్టేషన్ల పరిధిలోని పవర్ ట్రాన్స్ ఫార్మర్లు ఓవర్ లోడ్ అయ్యాయి. డివిజన్ల వారీగా పెరుగుతున్న లోడ్ లకు తగ్గట్టు నూతన ట్రాన్స్ ఫార్మర్లు, ఫీడర్ల విభజన చేయడం వంటివి చేయడం జరిగింది. సమ్మర్ ప్లాన్ లో భాగంగా నల్గొండ జిల్లాలో అదనంగా 2900 ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఏడాదిలో మొత్తం 10 సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్లాన్ చేయడం జరిగింది. వాటిలో ఇప్పటికే నాలుగు సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది. మిగతావి కూడా వివిధ దశల్లో ఉన్నాయి. ఇంతకు ముందు వరకు కేవలం హైదరాబాద్ నగరానికే పరిమితమైన విద్యుత్ కాల్ సెంటర్ 1912 సదుపాయాన్ని జిల్లాలకు కూడా విస్తరించడం జరిగింది. విద్యుత్ అంతరాయాలు జరిగినపుడు వెంటనే పరిష్కరించేందుకు గాను అంబులెన్స్ తరహా వాహనాలు ఏర్పాటు చేయడం జరిగింది. డిమాండ్ ఎంతగా పెరిగినా ఓవర్ లోడింగ్ వంటి సమస్యలు గానీ, విద్యుత్ శాఖ పరంగా ఎలాంటి సమస్యలు లేకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. యాసంగి, ఎండా కాలం ముగిసే వరకు అధికారులకు సిబ్బందికి ఎలాంటి సెలవులు మంజూరు చేయరాదని సిఎండి తెలిపారు. ఈ సీఎండి పర్యటనలో సంస్థ డైరెక్టర్ ఆపరేషన్ డాక్టర్ నరసింహులు రూరల్ జోన్ చీఫ్ ఇంజనీర్ శ్రీ బాలస్వామి నల్గొండ జిల్లా నోడల్ అధికారి చీఫ్ ఇంజనీర్ శ్రీ బిక్షపతి నల్గొండ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ చంద్ర మోహన్,అధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## - కాంగ్రెస్ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి- అందరిలో కెల్లా మెరుగైన అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్- కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



రాయికల్ ఫిబ్రవరి 20 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండే నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ రూపొందించి ఉద్యోగాల భర్తీ చేపట్టిందని విద్యావంతులైన పట్టభద్రులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలోని వి ఎస్ గార్డెన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 2018 శాసనసభ ఎన్నికల్లో మనం ఆశించిన ఫలితాన్ని పొందలేక కొంత నిరాశ చెందాం తర్వాత మీ అందరి సూచనలతో సహకారంతో రాజకీయాలకు అతీతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసి గెలుపొందడం జరిగిందన్నారు. పట్టభద్రులు అంటే మేధావులు ఉద్యోగులు ఉపాధ్యాయులు నిరుద్యోగ యువత మేధావులు ప్రాతినిధ్యం వహించే ఎన్నిక పట్టభద్రుల ఎన్నికలన్నారు. సాధారణ ఎన్నికలు అంటే ఆర్థిక భారంతో ముడిపడి ఉంటుంది కానీ మనం ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 42 నియోజకవర్గాల్లో మనం ఓట్లు సంపాదించి మొదటి ప్రాధాన్యత క్రమంలో గెలుపొందడం జరిగిందని గుర్తు చేశారు. నేను 1981వ సంవత్సరంలో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టాను ఆనాటి నుండి ఈనాటి వరకు నాలుగు దశాబ్దాల కాలం నుండి ప్రజా సేవలో ఉంటున్నానని తాను ప్రాణం ఉన్నంతవరకు ప్రజాసేవలో ఉంటాను అన్నారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో ఆశించిన ఫలితం రాకపోవడంతో ఇప్పుడున్న శాసనమండలి పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేయడం కొంతవరకు వయస్సు, ఆర్థికమైన సమస్యల వలన పోటీ చేయడానికి ధైర్యం చాలా లేదని భావోద్వేగానికి గురయ్యారు. ఉన్న అభ్యర్థుల్లో అందరికంటే మెరుగైన అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సూచించారు. మెరుగైన,నాణ్యమైన విద్యా బోధన కోసం నరేందర్ రెడ్డి ఫీజు ల దగ్గర కచ్చితంగా ఉండేవారని గతంలో విద్య కోసం గుంటూరు, నెల్లూరు వైపు వెళ్లే వారిమి బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కూడా గుంటూరు వెళ్లి చదివారని తెలిపారు. అలాంటి సమయంలో తెలంగాణ ప్రాంత ప్రజలకు నరేందర్ రెడ్డి శ్రీ చైతన్య,నారాయణ విద్యాసంస్థలకు దీటుగా అల్ఫోర్స్ విద్యాసంస్థలను తీసుకొచ్చి విద్యార్థులకు మెరుగైన నాన్యమైన విద్యను అందించాడని అన్నారు. మన ప్రత్యర్థి పార్టీ బిజెపి పార్టీ ఆ పార్టీకి కొన్ని సైదాంతిక సిద్ధాంతాలు మతతత్వ విధానాలు, ఆయన ఓ వ్యాపారవేత్త ,ఒక రియల్ ఎస్టేట్ ఆయన ఓ విద్యావంతుడు కాదు విద్యావంతులను తీర్చిదిద్దలేదని విమర్శించారు. మనమందరం కలిసికట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి తన గెలుపు కోసం శాయశక్తుల పని చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, యూత్ మండల అధ్యక్షులు ఏలేటి జలంధర్ రెడ్డి ,మాజీ సర్పంచులు ఎద్దండి భూమ రెడ్డి,తంగేళ్ల రమేష్,అత్తినేని గంగారెడ్డి,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,తలారి రాజేష్,ఎద్దండి దివాకర్,బాపురపు నర్సయ్య,హరీష్ రావు, గంగారెడ్డి,రాజీవ్, శివ,సంతోష్, సాగర్, జలపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 20 ఢిల్లీ సీఎం గా రేఖాగుప్తా ను నియమించడంతో రాజపేట మండలం ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేస్తూ గురువారం భారత ప్రధాని మోడీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ ఆధ్వర్యంలో రాజపేట పట్టణ కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మోడీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేసి బిజెపికి కృతజ్ఞతలు చెప్పారు. ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్,కోశాధికారి బెజగం చంద్రశేఖర్,ఉప్పల శ్రీనివాసులు,నాళ్ల శేఖర్, బుడమ సత్యనారాయణ, పుల్లూరు శ్రీనివాసులు, బెజగం శ్రీనివాసులు, నంగునూరు కిష్టయ్య తదితరులు పాలాభిషేకం చేశారు. అంతకుముందు నంగునూరు కిష్టయ్య జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## తెలంగాణ పత్రిక లో వచ్చిన వార్తకు స్పందించిన బ్యాంక్ మేనేజర్

# వృద్ధురాలు శేషం పెంటమ్మకు న్యాయం

## ఐదు నెలల పింఛన్ డబ్బులు అందించిన బ్యాంక్ మేనేజర్

వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 20 తెలంగాణ పత్రిక:మాసాయిపేట కెనరా బ్యాంకులో పెన్షన్ బుక్ మీద ఫోటో మార్చి వృద్ధురాలు డబ్బులు కాజేశారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేయడంతో తెలంగాణ పత్రికలో వార్త ప్రచురించడంతో బాధితురాలికి న్యాయం జరిగింది ఈ విషయమై బ్యాంకు మేనేజర్ నవీన్ రెడ్డిని సంప్రదించగా మాసాయిపేట గ్రామానికి చెందిన శేషం పెంటమ్మ కు చెందిన పాసుబుక్ ను రాజమ్మ అనే మహిళ తీసుకువెళ్లి పాస్ బుక్ లో ఫోటో మార్పిడి చేసి పెంటమ్మకు చెందిన ఐదు నెలలకు సంబంధించిన పింఛన్ డబ్బులు 12 వేల రూపాయలను తీసుకోవడం జరిగిందని దీంతో బాధితురాలు పెంటమ్మ బుధవారం నాడు తమను ఆశ్రయించడం జరిగిందని దీంతో విచారణ చేపట్టగా తమ బ్యాంకు సిబ్బంది తప్పిదాల వల్ల పెంటమ్మకు సంబంధించిన పింఛన్ డబ్బులు రాజమ్మకు ఇవ్వడం జరిగిందన్నారు



నేడు రాజమ్మ వద్ద నుండి 12 వేల రూపాయలను రికవరీ చేసి బాధితురాలు పెంటమ్మ అకౌంట్ లో జమ చేయడం జరుగుతుందని బ్యాంక్ మేనేజర్ నవీన్ రెడ్డి తెలిపారు

## పులి సర్వోత్తమ్ రెడ్డి కే

# మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

## బీజేపీ రాష్ట్ర నాయకురాలు గూగులోతు స్వరూప

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, స్థానిక కొత్తగూడ మండల కేంద్రంలో, ఈనెల 27న జరగనున్నటువంటి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో, భారతీయ జనతా పార్టీ, టీపాస్ బలపరిచినటువంటి పులి సరోత్తమ్ రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకురాలు కొత్తగూడ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్, గుగులోతు స్వరూప మాట్లాడుతూ.. శాసనమండలిలో ఉపాధ్యాయుల యొక్క సమస్యలను లేవనెత్తడానికి, వాటి పరిష్కార మార్గాలను చూపడానికి ప్రశ్నించే గొంతుక పులి సర్వోత్తమ్ రెడ్డికే, మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా మండలంలో వివిధ గ్రామాల్లోని




ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు యాదగిరి మురళి, ప్రధాన కార్యదర్శులు తోటకూర మధు, బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, కొట్టే శ్రీనివాస్ గూగులోతు స్వామి నాయక్, వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిశునికి మొక్కులు

# చెల్లించుకున్న ఆటో కార్మికులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 20కొండపైకి ఆటోలను అనుమతించి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా గురువారం కొండపైకి ఆటోలు నడుపుతున్న ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఆటో యూనియన్ ఐ ఎన్ టి యు సి అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు చెబుతూ రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బీర్ల శంకర్ కు సత్కారం చేశారు. కొండపైకి ఆటోలు అనుమతించి300 కుటుంబాలకు జీవనోపాధి కల్పించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న మాట నిలబెట్టుకొని ఆటోలను కొండపైకి అనుమతించి తమ కుటుంబాల్లో వెలుగును నింపారని,జీవనోపాధికి తోడుగా ఉన్నారని బిర్లా ఐలయ్యను ఎన్నడు మర్చిపోలేమన్నారు. అధ్యక్షులు గుండు సాయిలు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బిర్లా శంకర్,మాజీ దేవస్థానం ధర్మకర్త పెలిమెల్లి శ్రీధర్ గౌడ్ మాజీ ఎంపిటిసి సాదునేని మధుకర్ గుండ్లపల్లి భరత్ గౌడ్ యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు గుండు నరసింహ గౌడ్ ఆర్టిఏ మెంబర్ ఆకుల నరసింహ గారు టౌన్ మహిళా అధ్యక్షురాలు గుండు జ్యోతి గౌడ్ లతో కలిసి శ్రీ స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అధ్యక్షులు గుండు సాయిలు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సర్పంచుల ఫోరం కార్యదర్శి బిర్లా శంకర్,మాజీ దేవస్థానం



ధర్మకర్త పెలిమెల్లి శ్రీధర్ గౌడ్ మాజీ ఎంపిటిసిసర్పంచుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి బిర్లా శంకర్ ఆటో యూనియన్ గౌర అధ్యక్షులు పెలిమెల్లి శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే ఐలయ్య కి ఆ లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటా యని అన్నారు. నాయకులు ఆటో డ్రైవర్లు కొమ్మ గాని సత్యం గౌడ్ అన్నం దాస్ విజయ్ మోహన్ నాయక్ మంగ్యా నాయక్ సురేష్ నాయక్ చియాబాయ్ రాజు హరీష్ గోర్ల నరేష్ రంగ సంతోష్ జమాల్ రంగ శీను తదితర ఆటో కార్మికులు స్వామివారి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.

## పదవతరగతి విద్యార్థులు

# ప్రణాళిక బద్ధంగా చదువాలి

## -ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు

పాలకుర్తి,ఫిబ్రవరి 20(తెలంగాణ పత్రిక):ఎమ్మెల్సీ ఎలక్షన్లో ప్రచారంలో భాగంగా పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా స్కూల్ పదోతరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలంటేప్రణాళికా బద్ధముగ చదవాలని కోరిన బడ్జెట్ ప్రైవేట్ విద్య సంస్థల ట్రెస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నెమురుగోమ్ముల రమేష్ రావు.రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఒక ప్రణాళిక బద్ధంగా చదివి మంచి ఫలితాలు సాధించాలని, ఒత్తిడికి గురి కావడం వద్దు అని, వివిధ బడ్జెట్ స్కూల్స్ సమస్యల పై జనగామ జిల్లా ట్రెస్మా అధ్యక్షులు పప్పు వెంకట్ రెడ్డి అధ్యక్షతన స్థానిక సుధా టెక్నో స్కూల్ లొ నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు దిశ నిర్దేశం చేశారు, ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎన్నికలలో ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఓటు హక్కు కలిగివున్న కారణాన సద్వినియోగ పరుచుకోవాలని, ప్రైవేట్ స్కూల్స్, ప్రైవేట్ టీచర్ల సమస్యలు పరిష్కారానికి ఈ ఓటు హక్కు ఉపయోగ పడుతుందని తెలియచేసారు ఈ కార్యక్రమం లో ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ సతీష్, సుధా టెక్నో స్కూల్ కరెస్పాండంట్ ట్రెస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక విజయ్, జిల్లా ఈ సి మెంబెర్ కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నూతన తహసిల్దార్ ను కలిసిన కాంగ్రెస్ కమలాకర్



దుబ్బాక (ప్రతినిధి, ఫిబ్రవరి20(తెలంగాణ పత్రిక):అక్బర్ పేట భూంపల్లి మండల తహసిల్దార్ గా ఇటీవలే పదవి బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి ని గురువారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరి కమలాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కాకుండా వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నవీన్, మహిపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20 నిజామాబాద్ ఇంచార్జ్ సిపి సిహెచ్ సింధు శర్మ ఐపీఎస్ మేడం ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యంచ గ్రామ శివారులో పేకాట స్థావరంపై రైడ్ చేసి పదిమంది పేకాటరాయుళ్లని 9 సెల్ ఫోన్లు 11 ద్విచక్ర వాహనాలు మరియు 47720 నగదు స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం నవీపేట్ పిఎస్ ఎస్సై కు అప్పగించారు.

## 'విద్యార్థుల స్వయం' ఉపాధ్యాయుల దినోత్సవం



పెద్దేరు ఫిబ్రవరి 20( తెలంగాణ పత్రిక)పెద్దేరు మునిసిపల్ పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరుగా తేజస్విని, డి ఈ ఓ రేణుక, ప్రధానోపాధ్యాయురాలు సాయి మానస, ఎం ఈ ఓ కీర్తి లు వ్యవహరించారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి పర్యవేక్షించారు. చక్కగా బోధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు విద్యార్థిని, విద్యార్థులు ఏదో ఒక రంగంలో ముందుండి ఉన్నత స్థాయిలో ఎదగాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు రాధా, రాణి, సుమిత్ర,కమల,శాంత, భాగ్యచంద్రిక,భారతి,రాధా తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 20 ఢిల్లీ సీఎం గా రేఖాగుప్తా ను నియమించడంతో రాజపేట మండలం ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేస్తూ గురువారం భారత ప్రధాని మోదీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేశారు. రాజపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ ఆధ్వర్యంలో రాజపేట పట్టణ కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మోదీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేసి బిజెపికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల యువజన విభాగం అధ్యక్షులు నంగునూరు రాజు,పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్,కోశాధికారి బెజగం చంద్రశేఖర్,ఉప్పల శ్రీనివాసులు,నాళ్ల శేఖర్, బుడమ సత్యనారాయణ, పుల్లూరు శ్రీనివాసులు, బెజగం శ్రీనివాసులు, నంగునూరు కిష్టయ్య తదితరులు పాలాభిషేకం చేశారు.అంతకుముందు నంగునూరు కిష్టయ్య జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బంగారం దుకాణంలో ఓ మహిళ చోరీ యత్నం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20 నగరంలోని బంగారం దుకాణంలో ఓ మహిళ చోరీకి యత్నించింది. వివరాల్లోకి వెళ్తితే.. బుధవారం అర్ధరాత్రి ఆజామ్ రోడ్ లో గల బంగారు దుకాణంలో బాన్సువాడకు చెందిన మహిళ బుర్కా ధరించి బంగారు చెవి కమ్మలను కొనుగోలు చేసేందుకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆ ఆమె చేతిలో సెల్ఫోన్ కింద జత కమ్మలను ఉంచుకొని, పలు డిజైన్లు చూసి నచ్చలేదని వెళ్లేందుకు యత్నించింది. అది గమనించిన షాపు యజమాని ఆమెను పట్టుకుని రెండవ టౌన్ పోలీసులకు అప్పగించారు. సంబంధిత మహిళ బంగారు చెవి కమ్మల చోరీయత్నం దృశ్యాలు సీసీటీవీ రికార్డుల్లో అయ్యాయి. ఈ మేరకు రెండో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని మహిళను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

# సేవాలాల్ ఆశయాలు సాధిద్దాం

### - కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు - సేవాలాల్ మహరాజ్ ఆలోచనలే గిరిజన ప్రాంతంలో ఐటీడీఏ లు - వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్- సేవాలాల్ మహరాజ్ ఆశీస్సులు అందరిపై ఉండాలి -భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ -ఇల్లందు క్రాస్ రోడ్డులో తాను నాయక విగ్రహం ఏర్పాటు చేయాలి :రమేష్ రాథోడ్



భద్రాద్రి కొత్తగూడెం 20 ఫిబ్రవరి ( తెలంగాణ పత్రిక) ఈరోజు ఉదయం హరిత కన్వెన్షన్ హాల్ లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలో సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుక అధికారికంగా కొత్తగూడెం నియోజకవర్గస్థాయిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరాఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్,జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ , సేవాలాల్ జయంతి కన్వీనర్ రమేష్ రాథోడ్, భూక్యా శ్రీనివాస్ నాయక్,యస్సై సాబీర్ పాషా, నాగ సీతారాములు, అన్నీ మండలాల ఎంపిడిఓలు, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లు అన్ని గిరిజన సంఘాల ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహారాజ్ భోగ్ బండారో కార్యక్రమాన్ని పూజారి భోజ్యా నాయక్ జరిపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ...రాజకీయ హత్యలు లేని సామాజిక వర్గంగా, వ్యవసాయం ప్రధానంగా జీవించే బంజారాల తో నాకు ఏళ్లుగా అనుబంధం ఉందనిపేదరికం, నిరక్షరాస్యత, అనాగరికత కారణంగా లంబాడీ గిరిజనులు చెడు వ్యసనాల్లో కూరుకుపోతున్న రోజుల్లో వారిలో మార్పు తెచ్చేందుకు సేవాలాల్ అలుపెరగకుండా చేసినట్లు పేర్కొన్నారు,అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ... అన్నీ కుల సంఘాల నాయకులు ఐక్యత తో వెనుక బడిన వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ..... గోర్ బోలి గురించి, గిరిజన సంప్రదాయం గురించి వివరంగా చెప్పారు, మహిళలతో సంప్రదాయ నృత్యం చేసారు, సేవాలాల్ మహారాజ్ ఆలోచనలు బంజారాతో పాటు మిగతా అన్నీ పాటించి, చెప్పిన నియమాలు అన్నీ వర్గాల వారికి ఆదర్శ మార్గం అని కొనియాడారు,.... ఈ కార్యక్రమంలో డ్యాన్స్, ఆట పాటలతో కొనసాగింది, వచ్చిన అందరికీ భోజన సౌకర్యం అధికారులు కల్పించారు,..

..... ఇల్లందు క్రాస్ రోడ్డు లో రాను నాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలి రమేష్ రాథోడ్ ఈ సందర్భంగా ఇల్లందు క్రాస్ రోడ్డు లో రాను నాయక్ జంక్షన్, విగ్రహ ఏర్పాటు చేయాలని, జిల్లాకు గాను కలెక్టర్ కార్యాలయం సమీపంలో సేవాలాల్ బంజారా భవనం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు,సాబీర్ పాషా , నాగ సీతారాములు ఎల్ హెచ్ పి ఎస్ రాజేష్ నాయక్, బానోతు రమేష్ నాయక్ అడ్వకేట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , విజయ్ మాలోత్, ధారవాత్ కన్నిరాం, అజ్మీరా విజయ్ నాయక్,ఏజెన్సీ పరిరక్షణ సమితి లాల్ సింగ్ నాయక్,బంజారా సంఘం దేవిలాల్, సేవాలాల్ సేన శివ నాయక్, కుషా నాయక్, కన్నిరాం నాయక్, భరత్ బానోత్ ,ఇస్లావత్ రాజేష్ నాయక్, గుగులోత్ భద్రు, పరమేష్ అలాగే టియస్ టీటీ యఫ్ బానోత్ రాములునాయక్ ప్రధాన కార్యదర్శి,వాసం రామకృష్ణదొర బాలకృష్ణ చౌహాన్, బాబులాల్ నాయక్, అశోక్ చౌహాన్,భూక్యా రాంబాబు భాస్కర్ నాయక్, మాలోత్ నాగేశ్వరరావు, మంగీలాల్ భూక్యా శ్రీనివాస్, ఉపేందర్,రాంబాబు,రాజా యూట్యూబ్ నాయక్, హీరోలాల్ నాయక్, రవి నునవత్, ఇస్లావత్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయం ముట్టడించిన రైతులు.!

### - హైవే రోడ్డు నిర్మాణం పనులు నిలిపివేయాలంటూ ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక):జనగామ క్రాస్ రోడ్ నుండి సిరిసిల్ల వైపుగా చేపట్టిన హైవే రోడ్డు నిర్మాణం పనులు నిలిపివేయాలని సుమారు 15 గ్రామాల రైతులు గురువారం సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయాన్ని ముట్టడించారు.సదరు రైతులు మాట్లాడుతూ హైవే రోడ్డు నిర్మాణంతో తమ సాగు చేసుకుంటున్నటువంటి కోట్లాది భూములను కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. తాము సన్న కారు రైతులమేనని.. తమ భూములను నమ్ముకొని జీవనోపాధి పొందుతు న్నామని చెప్పారు. ఉన్నటువంటి చిన్నపాటి జీవితాలకు జీవనాధారాన్ని కోల్పోతున్నామని... వెంటనే హైవే రోడ్డు నిర్మాణం పనులను నిలిపివేయా లని... లేనియెడల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.



# సోల్జర్‌కి గన్ను ఎంత ముఖ్యమో, విద్యార్థి కి పెన్ను అంత ముఖ్యం!: శ్రీ శ్రీ ఆత్మారాం సురేష్ శర్మ మహరాజ్



తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20 జగిత్యాల జిల్లా ప్రతినిధి ధర్మసంస్థాపన అధ్యక్షులు. శ్రీ చిలుకూరు బాలాజీ – శ్రీ సుందరేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు. 10వ తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తి, ఆశీర్వాదం ఇస్తూ "శ్రీ బాసర సరస్వతి మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన పెన్నులను" మహారాజ్ గారు గత 10 సంవత్సరాలుగా ఉచితముగా అందిస్తున్నారు. 2.5 లక్షల విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నారు, వారందరికీ ఫిబ్రవరి 2025 లోపున పెన్నులు అందచేయాలని సంకల్పించారు. ఇంతటి పుణ్య దైవకార్యంలో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థకు పాలుపంచుకునే అవకాశం ఇవ్వమని కోరగా గురువుగారు శ్రీనివాసుల సేవా సంస్థ ను అభినందిస్తూ, భగవానుగ్రహం మీకు ఎల్లప్పుడు ఉంటుంది అని ఆశీర్వదిస్తూ అంగీకరించారు. పెన్నులు మహారాజ్ గారు ఇస్తారు. విద్యార్థులకు అందించుటయే మన బాధ్యత, సభ్యులు అందరూ పాల్గొంటారని ఆశిస్తున్నా.గాజుల శ్రీనివాస్ తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ జగిత్యాల జిల్లా

# గర్భగుడికి చేరుకున్న రెక్కల రామక్క వనదేవత

### ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యేలు లకొమరం కనకయ్య,పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకటరావు

(తెలంగాణ పత్రిక)ఫిబ్రవరి:20: అశ్వాపల్లి మండలం:మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో గురువారం 20వ తారీకున మహా జాతరకు భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు,పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,ముఖ్య అతిథులుగా హాజరై మొక్కులు తీర్చుకున్నారు ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు మాట్లాడుతూ పెద్దూరు గ్రామంలో కనుల పండుగగా కొమరం వారి వంశస్తుల శ్రీ రెక్కల రామక్క మహా జాతరకు రావటం వనదేవతలను దర్శించుకోవడం జరిగిందని శ్రీ రెక్కల రామక్క కమిటీ సభ్యులు తెలిపారు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెద్దూర్లో జరుగుతున్న క్రీడలు వాల్ బాల్ పోటీలు ఈరోజు ప్రారంభించడం జరిగిందని వనదేవత సాయంత్రం 6 గంటలకు బయలుదేరి గర్భగుడికి వచ్చి కొలువుదీరిన శ్రీ రెక్కల రామక్క వనదేవతకు ముక్కులు తీర్చుకున్నామని తెలియజేశారు పెద్దూరులో జరుగుతున్న మహాజాతరని జాతర కమిటీ సభ్యులు దగ్గరుండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సూకారం ముందుకు వెళ్లాలని తెలిపారు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ పెద్దూరులో మహా జాతర అతిపెద్ద జాతరగా పేరు గాంచిన కొమరం వారి వంశస్తుల శ్రీ రెక్కల రామక్క జాతరకు వచ్చిన భక్తులకు హెల్త్ పరంగా హెల్త్ క్యాంపులు పెట్టించి తాగునీటి పరంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయం రామ నరసయ్య,పాయం నరసింహారావు, పడిగ సమ్మయ్య, వాసం శ్రీకాంత్,కొమరం వెంకన్న, కొమరం వెంకటకృష్ణకొమరం రవి, కొమరం బన్నీ,కొమరం నరసింహారావు,కొమరం సత్యనారాయణ,బొమ్మల నాగేష్, కొమరం హనుమంతు,కొమరం హనుమంతు,పాయం నరసింహారావు, సుతారి కృష్ణ,ప్రజలు పాల్గొన్నారు.



## చిన్నికృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేసిన పరీక్ష కిట్స్

తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక : ఫిబ్రవరి 20తుంగతుర్తి మండలం రావులపల్లి గ్రామంలోని హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు తుంగతుర్తి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిన్నికృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, స్కేల్లు, పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి కష్టపడి చదవలి అలాగే మన గ్రామానికి మీ తల్లిదండ్రులకి పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ నర్సోజోయిన సుధాకర్ యాదవ్, సుమన్, ప్రవీణ్, గణేష్, యశ్వంత్, శ్రీను, యువజన కాంగ్రెస్ నాయకులు, పాఠశాల టీచర్లు , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## దశదినకర్మకు హాజరై చిత్రపటానికి నివాళులర్పించినకాంగ్రెస్ మల్ల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి



నల్లబెల్లి ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి మండలం నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండలం గోవిందాపూర్ శివారు వేదనగర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జిల్లా మునీందర్ మామ గారైనా పింది చంద్రయ్య దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 20 )జహీరాబాద్ నియోజకవర్గంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా సిద్దం ఉజ్వల్ రెడ్డి హాజరయ్యారు వారితో పాటు జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హ నర్సింహారెడ్డి మరియు మాజీ యం పి టి సి లు మాజీ సర్పంచ్ లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు%ద%యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## వివాహా వేడుకల్లో పాల్గొన్న టీజీఎస్సి సిడిసి మాజీ చైర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 20)మునిపల్లి మండలం కంకోల్ గ్రామంలోని లక్ష్మీ కన్వెన్షన్ లో ఈ రోజు జరిగిన ఝరాసంఘం మండలం గుంతమర్పల్లి గ్రామ కేతకి సంఘమేశ్వర ఆలయ మాజీ చైర్మెన్ జి నర్సింహ గౌడ్ బావమరిది భరత్ గౌడ్ వివాహానికి టీజీఎస్సి సిడిసి మాజీ చైర్మెన్ వై నరోత్తం గారు హాజరు అయి నూతన వధు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ వివాహా వేడుకల్లో నాయకులు జి నర్సింలు షాహీద్ పటేల్ చెంగల్ జైపాల్ పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20 నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సి. హెచ్ సింధు శర్మ,ఐ.పి.ఎస్, ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అంజయ్య మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో ఒక ఇసుక టిప్పర్ నం. టి ఎస్16 యు ఏ2283 గల దాన్ని ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని అట్టి టిప్పర్ ను మరియు డ్రైవర్ ను తదుపరి చర్య నిమిత్తం నవీపేట్ పి.ఎస్ ఎస్సై కు అప్పగించారు.

## అనుమానస్పదంగా వ్యక్తి మృతి

### - వివరాలు వెల్లడించిన సిద్దిపేట ఏసిపి మధు

సిద్దిపేట, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక): అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. సిద్దిపేటలోని నర్సాపూర్ చౌరస్తా సమీపంలో గల మైసమ్మ దేవాలయం దగ్గర నిర్మాణంలో ఉన్న భవనంలో శ్రీనివాస్ అనే వ్యక్తి చనిపోయాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలాన్ని సిద్దిపేట ఏసీపీ మధు, సిఐ ఉపేందర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మధు మాట్లాడుతూ తొగుట మండలం పెద్ద మాసాన్ పల్లి గ్రామానికి చెందిన బోదాస్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి కూలి పనిచేస్తూ హైదరాబాదులో ఉండేవాడు. ఈ మధ్యకాలంలో శ్రీనివాస్ తల్లికి కేసీఆర్ నగర్ లో డబల్ బెడ్ రూమ్ రావడంతో ఇక్కడ ఉంటున్నారు. ఈ క్రమంలో నిర్మాణంలో ఉన్న ఇంట్లో బుధవారం రాత్రి ఇరువురు వ్యక్తులు ఘర్షణ పడినట్లు తెలిసిందన్నారు. సంఘటనలో శ్రీనివాస్ కు బలమైన గాయాలు కావడంతో మృతి చెందినట్లు తెలుస్తుందని అన్నారు. శ్రీనివాస్ పై దాడి చేసిన వారు పరారీలో ఉన్నారని... త్వరలోనే నిందితులను పట్టుకుంటామని ఆయన వెల్లడించారు. అంతకు ముందు సంఘటన స్థలం వద్ద క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో ఆధారాలు సేకరించి.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జర్నలిస్టులకు అండగా కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా



మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి, 20, (తెలంగాణ పత్రిక) జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా వారి సమస్యల పరిష్కారం దిశగా ముందుకు కొనసాగుతామని కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు పడిశాల రఘు అన్నారు. మునగాల మండలం నరసింహులగూడెం గ్రామానికి చెందిన స్నేహ టీవీ రిపోర్టర్ సోమపంగు వెంకటేశ్వర్లు గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై ప్రస్తుతం ఇంటి వద్ద చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ తరపున గురువారం వెంకటేశ్వర్లను పరామర్శించారు. అనంతరం ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం ఐదు వేల రూపాయల చెక్కును వెంకటేశ్వర్లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంధం వెంకటనారాయణ, చెరుకుపల్లి శ్రీకాంత్, తోటపల్లి నాగరాజు, కలకొండ బుచ్చి రాములు, కుర్ర రామారావు, గడ్డం లక్ష్మీనారాయణ, మొగిలిచర్ల నాగరాజు,సోమపంగు సూర్య తేజ, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఎ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో తెలంగాణ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఐఎంఏ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కృషి ఐటిఐలో మెగా జాబ్ మేళా




### - నిరుద్యోగులకు గొప్ప శుభవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 20నిర్మాణ్ స్వచ్ఛంద సంస్థ మరియు కృషి ఐటిఐ పారామెడికల్ ఇనిస్టిట్యూట్ భువనగిరి వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా తేది 22-02-2025 శనివారం రోజు నిర్వహించబడుతున్నది. అని కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ చెప్పారు.ఇందులో 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయసు వరకు ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడును అని అన్నారు.నిర్మాణ సంస్థ ఆర్గనైజర్ సంపత్ మాట్లాడుతూ..విద్యార్హతలు టెన్త్ లేదా ఇంటర్ లేదా డిగ్రీ లేదా పీజీ మరియు బిటెక్ మరియు ఐటిఐ విద్యార్థులు అర్హులు కావున ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోగలరని ఆశిస్తున్నాము అని అన్నారు.తీసుకురావలసిన ధ్రువపత్రాలు (జిరాక్స్) ఎస్ఎస్సి మెమో ఇంటర్ మెమో బిటెక్ మెమో పిజి మెమో ఐటిఐ మెమో రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు ఆధార్ కార్డ్ రెజ్యూమ్ తీసుకు రాగలరు ఇందులో ఫార్మా బ్యాంకింగ్ బిపిఓ ఆటోమొబైల్స్ ఎలక్ట్రానిక్ సంబంధించిన సంస్థలు పాల్గొంటున్నాయి.సంప్రదించాల్సిన నెంబర్లు కృషి ఐటిఐ పారామెడికల్ ఇనిస్టిట్యూట్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ సెల్ 9246969401, ప్లేస్మెంట్ ఆఫీసర్లు రమేష్ 9948556767,యాకుబ్ బాబా 8247825208,శ్రావణ్ రెడ్డి 9948607537 కాల్ చేసి మీ యొక్క సందేహాలను నివృత్తి చేసుకొనగలరు.

# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం...

### - జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక)కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో గురువారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా



లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాధలవుతున్నారన్నారు.రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్అండ్బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు.జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలోట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ లు కొత్తగూడెం, భద్రాచలం వెంకటేశ్వర్లు, లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్టీవో వెంకటరమణ,ఎం వి ఐ వెంకట పుల్లయ్య, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, డి ఎం హెచ్ ఓ భాస్కర్ నాయక్ , నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్మెంట్ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు...

### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:జిల్లాలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశము మందిరం లో జిల్లా వ్యాప్తంగా రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలం వారిగా మండలం లో ఎన్ని పైప్ లైన్ లు ఉన్నాయి, పని చేస్తున్నాయా, ఏమైనా సమస్యలున్నయా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో రానున్న వేసవి కాలాన్ని ద్రుష్టి లో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని, వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని, మండలంలలో ఉండే పైపు లైన్లు , బోర్లు పని తీరును పరిశీలించి ఎక్కడైనా పైప్ లైన్ లు లీకేజీ ఉంటె వాటికీ మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో నీటి వనరుల స్థితిగతులను పర్యవేక్షించేందుకు స్థానిక అధికారులను బాధ్యతగల వ్యక్తులుగా నియమించాలని,వేసవి కాలంలో నీటి సరఫరా విషయంలో ఎలాంటి సమస్య ఏర్పడకుండా



చూడాలని అన్నారు.గత ఏడాది జిల్లాలో ఎక్కడెక్కడ నీటి సమస్య తలెత్తయో ఆ ప్రాంతాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ ఏడాది వేసవి సీజన్ ముగిసేంత వరకు ఏదైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. బోరుబావుల మరమ్మతులు చేపట్టే మెకానిక్ కు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోరు చెడిపోయిందన్న సమాచారం అందిన వెంటనే గంటల వ్యవధిలోపు మరమ్మతులు పూర్తి చేయించి దాహార్తి సమస్య ఏర్పడకుండా సత్వరమే పనులు జరిపించాలన్నారు. తాగునీటి సరఫరానుమెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ



ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఎక్కడైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే పక్క జీ.పీకి చెందిన ట్యాంకర్ ను కూడా వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్.ఈ. మల్లేశం, ఈ ఈ సుభాష్, డి పి ఓ దేవ్ రాజ్, ఆర్ డబ్ల్యూఎస్ డి ఇ లు, ఎంపీడీవోలు, ఏం పి ఓ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ ఎస్ సి ఫలితలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

### -జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20:పదవ తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి అన్నారు. గురువారం కొత్తకోట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో వంట సామాగ్రిని భద్రపరిచిన గదిని తనిఖీ చేసిన కలెక్టర్ రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాలలో తప్పకుండా మెస్ కమిటీ ఉండాలని, వంట సామాగ్రి స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల మిస్ కమిటీ సమక్షంలోనే దించుకోవాలని సూచించారు. స్టాక్ దించుకున్నప్పుడు రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని చెప్పారు. విద్యార్థుల సమక్షంలోనే స్టాక్ ను దించుకోవాలని సూచించారు. మెస్ కమిటీ విద్యార్థులను పిలిచి స్టాక్ వచ్చినప్పుడు సంతకాలు చేస్తున్నారా లేదా అని అడిగారు. వంట సామాగ్రి కి సంబంధించిన వస్తువులు ఎక్స్పైరి డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి



భోజనం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం వడ్డించడానికి ముందు సూపర్ వైజర్లు రుచి చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఒకవేళ ఆహారం రుచికరంగా లేకపోతే తిరిగి మళ్ళీ వండి విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్



మాట్లాడుతూ ఆహారము, వసతి ఎలా ఉన్నాయని ప్రశ్నించగా బాగానే ఉన్నాయని విద్యార్థులు బదులిచ్చారు. పదో తరగతి బోర్డు పరీక్షల్లో బాగా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్, తహసిల్దార్ వెంకటేష్, పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం(వెంకటాపూర్) ఫిబ్రవరి20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:విద్యార్థులకు నాణ్యమైన, విద్య భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.వెంకటపూర్ మండలం రామంజాపూర్ లోని ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ మెనూ ప్రకారం గా భోజనం నాణ్యతంగా, రుచికరంగా అందిస్తునారా, విద్య బోదిస్తున్న తీరును కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, పడక గదులు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు.విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆదివారం మెనులో విద్యార్థులకు అందించే భోజనం ఫోటోలు గూగుల్ షీట్ లో పంపాలని ఆదేశించారు.ఆకస్మిక తనిఖీ



చేపటడతామని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మారిన బడి రూపురేఖలు...



జయపాల్ యాదవ్, ప్రధానోపాధ్యాయుడు
ప్రాథమిక పాఠశాల, బీసీ కాలనీ, నంగునూరు

## - బడిని అందంగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయుడు

మనసుంటే మార్గం ఉంటుంది. పని చేయాలనే తపనకు చిత్తశుద్ధి, సంకల్పం తోడైతే ఎలాంటి పరిస్థితులు అయినా అనుకూలంగా మారుతాయి. అంకిత భావంతో పనిచేస్తే పనులన్నీ సానుకూలం అవుతాయి. విధి నిర్వహణకు ప్రాధాన్యతను ఇచ్చి పని చేసే వారికి సమాజంలో గుర్తింపు లభిస్తుంది. పనిని దైవంగా భావించి విధులను నిర్వర్తించే వారు అందుబాటులో ఉన్న కొద్దిపాటి సౌకర్యాలను వినియోగించుకుని అద్భుతాలు సృష్టించగలరు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న పయ్యావుల జయపాల్ యాదవ్ పనితీరు దీనికి నిదర్శనం. సరిగ్గా 8 నెలల కిందట ఈ పాఠశాలలో ఉద్యోగ బాధ్యతలు తీసుకున్న జయపాల్ యాదవ్ ఇక్కడి పరిస్థితులను చూసి కుంగి పోలేదు. ఎటు చూసినా బొద్దింకలు, ఎలుకలు, బల్లులతో కనిపించే తరగతి గదులు, చిన్నపాటి వర్షానికి చెరువులా తయారయ్యే ఆవరణ, నిధుల కొరతతో మధ్యలోనే నిలిచిపోయి పెరిగిన పిచ్చి మొక్కలతో గొర్రెల కొట్టంలా మారిన వంటగది... వంటి పరిస్థితులు ఉన్న ఈ పాఠశాలలో బదిలీలలో భాగంగా 2024 జూలై 1వ తేదీన జయపాల్ యాదవ్ విధుల్లో చేరారు. పాఠశాల పరిస్థితులను చూసిన జయపాల్ ఒక్క క్షణం బాధపడినా... కుంగి పోలేదు. ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ, దాతల సహకారంతో ఆరు నెలల్లోనే పాఠశాలను నందనవనంలా తీర్చిదిద్దారు. తల్లిదండ్రులు,గ్రామస్తులు,ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు.

### పలుగు, పార చేతబట్టి..

వచ్చి రాగానే పాఠశాల పరిస్థితులను చూసి జయపాల్ యాదవ్ చలించిపోయాడు. వర్షం కురిసినప్పుడు ఒక అడుగు మేర నీరు నిలిచేది. దీంతో ఆవరణ నుంచి తరగతి గదుల్లోకి వెళ్లడానికి విద్యార్థులు ఇబ్బంది పడేవారు. తరగతి గదుల్లోకి వెళ్లడం ఉపాధ్యాయులకు కూడా ఇబ్బందిగా ఉండేది. మురికి నీటితో ఆవరణ నునుపుగా మారి విద్యార్థులు జారి పడేవారు. ముందుగా పాఠశాల ఆవరణలో మీరు నిలవకుండా చేసేందుకు స్వయంగా పలుగు, పార చేతబట్టారు. ఆవరణలో కుప్పలుగా ఉన్న మట్టిని తవ్వి చదును చేశారు. ఇందుకు పాఠశాలలో పెద్ద పిల్లల సహకారం తీసుకున్నాడు. రెండు వారాల పాటు ప్రతిరోజు ఒక పీరియడ్ ఇందుకోసం కేటాయించాడు. రెండు శనివారాలు పచ్చదనం పరిశుభ్రత పేరిట పాఠశాల ఆవరణను పూర్తిగా శుభ్రం చేశారు. తరగతి గదుల్లో పేరుకుపోయిన రెండు ట్రాక్టర్ల చెత్తను పూర్తిగా తొలగించి డంప్ యార్డ్ కు తరలించారు. అర్ధాంతరంగా నిధుల కొరతతో ఆగిపోయిన వంటగది ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను స్వయంగా జయపాల్ యాదవ్ గొడ్డలితో తొలగించారు. ఈ స్థలంలో గొర్రెలను తోలకుండా చర్యలు తీసుకున్నారు. మొదట్లో అక్కడి గొర్రెల కాపరుల నుంచి కొంత వ్యతిరేకత ఎదురైనా.. విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీలోని విద్యాభిమానుల సహకారంతో అధిగమించారు. వంటగది ఆవరణలోని గొర్రెల ఎరువును తొలగించారు. దీంతో పాఠశాల పరిశుభ్రంగా మారింది. అంతకు ముందు ఎలుకలు, బొద్దింకలు, బల్లుల నిలయంగా మారిన తరగతి గదులు పరిసరాల పరిశుభ్రతతో బోధనకు అనుకూలంగా మారాయి.



దాతల సహాయంతో నంగునూరు బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన వంటగది

### రంగులు వేసి.. మొక్కలు నాటి..

తరగతి గదులు బోధనకు అనుకూలంగా మారడంతో గోడలకు రంగులు వేయించారు. గోడలపై అందంగా బొమ్మలు వేయించి సూక్తులు రాయించారు. పాఠశాలకు ఆవరణకు ప్రహరీ గోడ లేకపోవడంతో చుట్టుపక్కల ఇళ్లకు చెందినవారు పాఠశాల ఆవరణలో నిలిపేవారు. చుట్టుపక్కల నివసించే వారికి చెందిన ట్రాక్టర్లను ఇక్కడే నిలిపే వారు. దీనికి తోడు కాలనీలో ఏదైనా ఫంక్షన్ లు జరిగితే పాఠశాల ఆవరణ వాహనాలతో నిండిపోయేది. ఫలితంగా బోధనకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడేవి. దీనిని దృష్టిలో పెట్టుకుని పాఠశాల ఆవరణ చుట్టూ ప్రహరీ హద్దులో మొక్కలు నాటారు. ఇందుకోసం నర్సరీ నుంచి తన ద్విచక్ర వాహనంపై మొక్కలను స్వయంగా తెచ్చారు. మొక్కలకు రక్షణగా, ఆవరణకు ప్రహరీ లాగా ట్రీ గార్డులను బిగించారు. మొక్కలు ఏపుగా పెరిగేందుకు వారానికోసారి ఎరువులు వేసి ప్రతి రోజూ నీటిని పడుతున్నారు. దీంతో పాఠశాల ఆవరణ తరగతి గదులు ఆహ్లాదకరంగా మారాయి.

### విద్యార్థుల ఆరోగ్యం పై దృష్టి నిలిపి..

పాఠశాల ఆవరణ ఆహ్లాదకరంగా మారడంతో విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి నిలిపారు. ఇందుకోసం విద్యార్థుల గోర్లు, చేతులు కడుక్కోవడం వంటి వాటిపై దృష్టి సారించారు. గోర్లు కత్తిరించుకోక పోవడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు వివరించి గోర్లు కత్తిరించుకునేలా అవగాహన కల్పించారు. తినేముందు, తిన్న తర్వాత, మరుగు దొడ్డికి వెళ్లి వచ్చిన తర్వాత చేతుల ను కడుక్కోవడంపై అవగాహన కల్పించారు. చేతులు కడుక్కోక పోవడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించారు. ప్రతిరోజు ప్రార్థన సమయంలో గోర్లు పెరిగిన విద్యార్థులను గుర్తించి పాఠశాలలోనే గోర్లు కత్తిరించేందుకు నేయిల్ కట్టర్ తో ఉపాధ్యాయులు స్వయంగా కత్తిరిస్తున్నారు. దీంతో విద్యార్థుల ఆరోగ్యం మెరుగై ప్రతి విద్యార్థి స్కూల్ డ్రెస్ తో ప్రార్థన సమయానికి బడికి వస్తున్నాడు.

### దాతల సహాయంతో వంటగది నిర్మించి...

పాఠశాలలో ఆవరణలో వంటగది నిర్మాణం అర్ధంతరంగా ఆగిపోవడంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండడం వంట వారికి ఇబ్బందిగా మారింది. నిధుల కొరతతో అయిపోయిన వంటగది నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు కోసం విద్యా శాఖ ఉన్నతాధికారులను సంప్రదించారు. నిధులు మంజూరయ్యే అవకాశం లేకపోవడంతో దాతల కోసం వెతికారు. మిత్రుని సహాయంతో బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ ప్రతినిధిని ఫోన్లో సంప్రతించారు. పాఠశాల పరిస్థితులకు సంబంధించిన ఫోటోలను తీసి, వీడియోను చిత్రీకరించి అమెరికాలోని బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ కు వాట్సాప్ ద్వారా పంపారు. స్పందించిన బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ వారు పాఠశాలకు టీవీ లేదా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు ఇవ్వడానికి మాత్రమే ముందుకు వచ్చారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటగది సమస్యను వారికి అర్థమయ్యేలా వివరించి వంటగది నిర్మాణానికి సహాయం అందించేలా వారిని ఒప్పించారు. దీంతో బెస్ట్ రన్నర్స్ అసోసియేషన్ వారు జీఎస్టీ తో కలిపి రూ.96,150లు మంజూరు చేశారు. ఈ డబ్బులతో జయపాల్ యాదవ్ తన పర్యవేక్షణలో నెల రోజులపాటు సెలవు దినాలలో కూడా పాఠశాలకు వచ్చి వంటగది నిర్మాణాన్ని పూర్తి చేయించారు. దీంతో మధ్యాహ్నం భోజనం వంటగది సమస్య తీరిపోయింది. గతంలో ఖానాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో సతీశ్ అనే దాత సహకారంతో జయపాల్ యాదవ్ పాఠశాల ప్రధాన గేటు నిర్మింప చేశారు. విద్యార్థులకు నంగునూరుకు చెందిన శనిగరం కనకయ్య అందించిన ఆర్థిక సాయంతో మధ్యాహ్న భోజన ప్లేట్లు అందించారు. పాఠశాలలో దేశ నాయకుల చిత్రపటాలు దాతలు అందించిన ఆర్థిక సహాయంతో పెట్టించారు.



పాఠశాల ఆవరణలో చెత్త (పాత చిత్రం)



నంగునూరు బీసీ కాలనీ లోని ప్రాథమిక పాఠశాలలో నిధుల కొరతతో మధ్యలో నిలిచిపోయిన వంటగది (పాత చిత్రం)

### బడిని గుడిలా కాపాడుకోవాలి..!
### - పయ్యావుల జయపాల్ యాదవ్, (ప్రధానోపాధ్యాయుడు)

ప్రభుత్వ బడి దేవాలయం లాంటిది అని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పయ్యావుల జయపాల్ యాదవ్ అన్నారు. తాను ప్రభుత్వ పాఠశాలలోనే ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాను అన్నారు. అందుకే పాఠశాల పరిస్థితులను మార్చేందుకు శ్రమించానని చెప్పారు. దాతల సహకారం తో బడికి సౌకర్యాలు కల్పించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వ బడి నేర్పిన పాఠం అన్ని వర్గాల పిల్లల భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. పిల్లల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే ప్రభుత్వ బడి ని గుడిలా కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు

కత్తుల లక్ష్మారెడ్డి ( సిద్ధన్నపేట, నంగునూరు మండలం, సిద్దిపేట జిల్లా)

## ఆధ్యాత్మిక సంరంభం. కుంభమేళా సంబరం



రాయికోడ్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20 మహాకుంభమేళాలో స్నానం ఆచరించిన రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. దాదువై పవన్ కుమార్. పీపాడ్ పల్లి తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి అనిల్ కుమార్పుష్కర స్నానం మించిన. పుణ్యం స్నానం మరొక్కటి లేదు అని బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. పవన్ కుమార్ అన్నారు. 45 కోట్ల మంది ప్రజలు కుంభమేళాలో పవిత్ర స్నానం చేయడం ఒక్క భారతదేశంలోనే జరుగుతుందన్నారు. జనవరి 13న ప్రారంభమైన ప్రయాగ్ రాజ్ కుంభమేళా ఫిబ్రవరి 26తో పూర్తికాబోతుంది. గంగా, యమున, సరస్వతి నదుల సంగమమైన ప్రయాగ్ రాజ్ లో 144 సంవత్సరాలకోసారి జరిగే కుంభమేళా కావడంతో విదేశాల నుండి కూడా భక్తులు తరలివస్తున్నారు అని పవన్ కుమార్ తెలియజేసారు. ప్రయాగ్ రాజ్ కుంభమేళాకు వెళ్ళిన వారిలో రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. కర్చల్ దాదువై పవన్ కుమార్. పీపాడ్ పల్లి గ్రామం. తాజా మాజీ సర్పంచ్ అనిల్ కుమార్. సంగమేశ్వర్. గంగాధర్. సంతోష్. నాగశెట్టి. ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్...



హుజురాబాద్ ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్సి ఇంచార్జ్ అయిత రాధాకృష్ణ మాతృమూర్తి అయిత రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్. నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్ సి ఇన్చార్జిగా పనిచేస్తున్న రాధాకృష్ణ కుటుంబ సభ్యులను విలాసాగర్ గ్రామంలో పరామర్శించి రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ, రాధాకృష్ణ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు అండగా ఉండాలని ఆ మాతృమూర్తి మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. భవిష్యత్తులో వారికి వారి కుటుంబానికి అండగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న ఎండి సలీం భాష మాజీ మార్కెట్ డైరెక్టర్ సలీం ఎగ్గని శ్రీనివాస్ రాకేష్ ఉమ్మడి సందీప్ చిన్నాల శ్రీకాంత్ యాదవ్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ సందర్శించిన కలెక్టర్..



నంగునూరు, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మేట్ట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీలో జరుగుతున్న నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు ఎంత పని జరిగింది ఎప్పటి లోగా ఫ్యాక్టరీ పనులు పూర్తి అవుతుంది అని ఆరా తీశారు. ఫ్రెష్ ఫ్రూట్ బంచెస్ ప్రాసెసింగ్ షెడ్లు, బాయిలర్ లు మే నెల లోపల పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ మొదటి వారం నాటికి పవర్ ప్లాంట్ పని పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని సివిల్ మెకానికల్ పనులు త్వరగా పూర్తి చేసి ఫ్యాక్టరీని జూన్ మొదటి వారం లోగా రైతు లకు అందుబాటులో తేవాలని ఆయిల్ఫేడ్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, నిర్మాణ సంస్థ సైట్ మేనేజర్ ను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా ఉద్యానవన, పరిశ్రమ అధికారి సువర్ణ, ఉద్యాన శాఖ అధికారులు, నంగునూరు మండల తహసిల్దార్ సరిత, ఎంపిడిఓ లక్ష్మప్ప తదితరులు ఉన్నారు.

# ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలి...

### - న్యూడెమోక్రసీ కొక్కిరేణి గ్రామ శాఖ కార్యదర్శి : దరవత్ రవి

మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి, 20, (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగే మహా ధర్నా కార్యక్రమానికి మునగాల మండలం కొక్కిరేణి గ్రామం నుండి సీపీఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం–ఎల్)న్యూడెమోక్రసీ కొక్కిరేణి గ్రామ శాఖ కార్యదర్శి ధరవత్ రవి మాట్లాడుతూ రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, మిర్చి పంటకు క్వింటాకు ఇరవై ఐదు వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులతో సహా రైతులందరికి రైతుభరోసా, రైతు రుణమాఫీ పథకాలను రైతాంగానికి సకాలంలో అందించాలన్నారు. వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు పెన్షన్లు ఇచ్చిన హామీ ప్రకారం పెంచి ఇవ్వాలన్నారు. గృహ లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ప్రతి నెల ఇరవై ఐదు వందలు ఇవ్వాలన్నారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి పదిహేను వేలు ఆర్థిక సహాయం వెంటనే ఇవ్వాలన్నారు. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్ష రూపాయలు తులం బంగారం అందించాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు గుర్తించి నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని, అప్పటి వరకు నిరుద్యోగులకు భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అర్హులైన వారికి ఇవ్వాలని, ఆర్టిసిని ప్రైవేటీకరణ చేసే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నూతన వ్యవసాయ, లేబర్ చట్టాలను తెలంగాణలో తిరస్కరించాలని, డ్రగ్స్, మద్యం మాఫియాను అరికట్టాలని, బూటకపు ఎన్ కౌంటర్లను నిలిపివేయాలని, కుట్రకేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ నాయకులు వీరబోయిన బాలయ్య,




పొన్నం బ్రహ్మం, యల్లావుల సైదయ్య, బూరగొమ్ముల కోటయ్య, వీరయ్య, కిట్టయ్య, కోటయ్య, యల్లావుల శివ, గడ్డం రామానుజం, దరావత్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# పంట విక్రయాలను నిశితంగా పర్యవేక్షించాలి...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:–20ఎర్రజొన్న,తెల్లజొన్న, పసుపు పంటల అమ్మకాలు ప్రారంభమైన నేపథ్యంలో క్రయవిక్రయాలను నిశితంగా పర్యవేక్షించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ట్రేడర్లు, సీడ్ వ్యాపారులు మార్కెట్ రేటుకనుగుణంగా ధరలు చెల్లించే విధంగా చూడాలన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తోకలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కంపెనీలు రైతులతో కుదుర్చుకున్న బైబ్యాక్ ఒప్పందానికి కట్టుబడి కొనుగోళ్లు జరగేలా చూడాలని ఆదేశించారు. బయట మార్కెట్లో ఎక్కువ ధరకు పంట విక్రయించాలని భావిస్తే ట్రేడర్లు వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలన్నారు. మార్చి 15వ తేదీ వరకు జొన్న, పసుపు పంట దిగుబడులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులకు ఇబ్బందులకు ఎదురవకుండా చూడాలని సూచించారు. పసుపు పంటను ఆరబెట్టి తీసుకువచ్చేలా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అలాగే డైరెక్ట్ పర్చేస్ సెంటర్ల ద్వారా విక్రయించేలా చూడాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలనిసూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి వాజీద్ హుస్సేన్, ఉద్యాన శాఖ



సంయుక్త సంచాలకులు శ్రీనివాస్, మార్కెటింగ్ శాఖ ఏడీ గంగవ్వ, ఏడీఏలు, ఏవోలు, పసుపు ట్రేడర్లు, విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఖాతాలు విద్యార్థులకు అందరికీ అవసరం




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 20బ్యాంకు ఖాతాలు విద్యార్థులకు అందరికీ అవసరమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆలేరు మేనేజర్ యాగతీల చంద్రశేఖర్ అన్నారు.గురువారం ఉదయం మండల కేంద్రమైన ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్సిసి ఆధ్వర్యంలో నూతన బ్యాంకు ఖాతాల ఓపెనింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు చాలా అవసరమని ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి విషయానికి అకౌంట్లు ముఖ్యమని, అందుకే తాము విద్యార్థులు అందరికీ బ్యాంకు ఖాతాలు అందజేయనున్నామని తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విద్యార్థులకు విద్యాపరమైన రుణాలతో పాటు ఎన్నో అవకాశాలను కల్పిస్తుందని అన్నారు. అందరూ తప్పనిసరిగా బ్యాంకు ఖాతాలు తెరిపించుకోవాలని తెలిపారు.ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్షిప్లకు గాని,ట్రాన్స్పోర్ట్ కు సంబంధించిన డబ్బులకు గాని రకరకాల పోటీ పరీక్షలకు బ్యాంకు అకౌంట్లు తప్పనిసరిగా మారాయని,అలాంటి అకౌంట్లను ఇవ్వడానికి సహకరిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆలేరు వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని,ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్,కస్టమర్ సర్వీస్ పాయింట్ ఇంచార్జ్ రామ్మోహన్,ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య,పసుపులేటి నరేంద్ర స్వామి,జె.సైదులు,ఆర్ సైదులు,సత్యనారాయణ, శంకర్ రెడ్డి, శ్రీధర్,మల్లేశం, స్వర్ణలత,సుజారాణి,జ్ఞాన ప్రసూన,రాధిక తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర మోస్ట్ వాంటెడ్ క్రిమినల్
# థార్ గ్యాంగ్ లీడర్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ అరెస్ట్










- పరారీలో మరో ముగ్గురు నిందితులు
- మహమ్మద్ అస్రఫ్ ఖాన్ పై దేశవ్యాప్తంగా పలు దొంగతనాల కేసులు
- నిందితుడు నుండి 25 లక్షల నగదు,కారు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ (ఐపీఎస్)

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 20:నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రయివేట్ ట్రావెల్ బస్ లో నుంచి 25 లక్షల రూపాయలు దొంగలించి పారిపోయిన థార్ గ్యాంగ్ చెందిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ మహమ్మద్ అస్రఫ్ ఖాన్ ను నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అరెస్టు చేయడం జరిగింది. ఫిబ్రవరి 9వ తారీఖు నాడు చెన్నై నుంచి హైదరాబాద్ వెళ్లే శ్యామ్ సర్దార్ ట్రావెలింగ్ బస్సులో ప్రయాణిస్తున్న నెల్లూరుకు చెందిన బోయిన వెంకటేశ్వర్లు హైదరాబాద్ లోని మౌరీ టెక్ సంస్థ యజమాని దామోదర్ రెడ్డి కు సంబంధించి వ్యవసాయ భూమిని అమ్మగా వచ్చిన 25 లక్షల రూపాయలను హైదరాబాద్ తీసుకెళ్తున్నాడు. ఇట్టి బస్ నార్కట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పూజిత హోటల్ వద్ద ఉదయం 9 గంటలకి అల్పాహారాం కొరకు ఆపగా, కిందికి దిగి మూత్ర విసర్జన చేసి వచ్చేవరకు తన బ్యాగులో ఉన్న 25 లక్షల రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలిచారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్కట్పల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ నార్కట్ పల్లి ఆధ్వర్యంలో నాలుగు బృందాలు సిసియస్ నల్గొండ రెండు బృందాలను ఏర్పాటు చేసి పూజిత హోటల్ నందు సీసీ కెమెరాలు పరిశీలించగా ఒక మారుతి సుజుకి ఫ్రాంక్స్ వెహికల్ లో నలుగురు వ్యక్తులు వచ్చి ఒక వ్యక్తి బస్సులోకి ఎక్కి బ్యాగును తీసుకొని కిందికి వచ్చి కారులో హైదరాబాదు వైపు వెళ్తున్నట్టుగా గుర్తించడం జరిగింది.ఈ సీసీ కెమెరాలు ఆధారంగా నలుగురు వ్యక్తుల ఫోటోలని గుర్తించి అన్ని క్రైమ్ టీంలకు పంపగా పాత నేరస్థుల ఫొటోలతో సరి పోల్చగా వీరు మద్యేప్రదేశ్ చెందిన థార్ గ్యాంగ్ గా సిసిఎస్ పోలీస్ లు గుర్తించి, సిసియస్ సీఐ జితేందర్ రెడ్డి యస్. ఐ వెంకట్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి,సత్యనారాయణ లతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి మధ్యప్రదేశ్ లోని థార్ జిల్లాలో మనవార్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక ప్రధాన నిందితుని పట్టుబడి చేసి ఇతని వద్ద నుండి 25 లక్షలు రూపాయలు, ఒక కారు, స్వాధీనం చేసుకొని అక్కడి కోర్టులో ప్రొడ్యూస్ చేసి ఈరోజు నార్కెట్పల్లి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించారు.నిందితుల వివరాలు..మహమ్మద్ అస్రఫ్ ఖాన్ ముల్తాని షేక్ (42)తండ్రి హాజీ రోషన్ ఖాన్, కులం ముస్లిం, వృతి వ్యవసాయం కూలీ, నివాసం రాళ్లమండల్ కేద్వా జాగీర్, మన్వర్ తాలూకా, బార్ డిస్ట్రిక్ట్, మధ్యప్రదేశ్ రాష్ట్రం.పరారీలో ఉన్న నిందితులు:లైబ్ ఖాన్,అక్రమ్ ఖాన్,మహబుబ్ ఖాన్ పైన తెల్పిన నిందితులు విలాసాలకు అలవాటు పడి అక్రమ మార్గం లో డబ్బులు సంపాదించాలని దొంగతనాలు చేయడం మొదలుపెట్టి ఇలా స్వంత రాష్ట్రం లో అనేక దొంగతనాల చేసి జైలుకు వెళ్లడం జరిగింది. స్వంత రాష్ట్రంలో దొంగతనాలు చేస్తూ పోలీసులు ప్రతిసారి పట్టుబడి చేసి జైల్ కు పంపుతుండటం తో అక్కడ కాకుండా వేరే రాష్ట్రాలలో దొంగతనాలు చేస్తే పోలీసులు పట్టుకోలేరు అని నిర్ణయించుకున్నారు.ఇట్టి దొంగతనాలలో భాగంగా హైవే రోడ్ల వెంబటి ప్రయాణిస్తూ రోడ్డు పక్కన ఉండే పెద్ద పెద్ద హోటల్స్ దగ్గర ఆగి అక్కడికి వచ్చే ట్రావెల్స్ బస్ లను గమనిస్తూ బస్ లోని ప్రయాణికులు టిఫిన్ చేయడానికి బస్ దిగగానే బస్సులోకి వెక్కి తనికి చేసి దొంగతనలు చేస్తారు.ఫిబ్రవరి 9వ తేదీన నార్కెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో హైవే పక్కన ఉన్న పూజిత హోటల్ వద్దకు ఉదయం 9.00 గంటల సమయం లో ప్రైవేట్ ట్రావెల్ బస్ రాగ అట్టి బస్ లోని ప్రయాణికులు తమ లగేజ్ ను బస్ లోనే ఉంచి టిఫిన్ కోసం బస్ దిగడం గమనించి.బస్ లో ఉన్న బ్యాగ్ లను తనిఖీ చేయగా అందులో డబ్బులు ఉండడం గమనించి వెంటనే అట్టి బ్యాగ్ లోని డబ్బును వీరి బ్యాగ్ లో వేసుకొని దిగి కారులో హైద్రాబాద్ మీదిగా మధ్య ప్రదేశ్ లో వారి స్వగ్రామాని వెళ్ళగా ప్రత్యేక బృందాల ద్వారా అక్కడికి వెళ్లి అక్కడి పోలీస్ అధికారుల సహకారంతో పట్టుబడి చేసి 25 లక్షలు రూపాయలు,ఒక కారు,స్వాధీనం చేసుకొని నేడు వారిని అరెస్టు చేసి కోర్ట్ లో హాజరు పరచడం జరిగింది.గతంలో నిందితుడు అష్రఫ్ పై పూణే (మహారాష్ట్ర) ఇండోర్ జిల్లాలోని సిమ్రోల్ పోలీస్ స్టేషన్లో దొంగతనానికి సంబంధించిన నేరాలు మనవార్ పోలీస్ స్టేషన్లో దాడికి సంబంధించిన నేరాలు నమోదయ్యాయి. సుళ్ళూరు పేట,నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కేసులు నమోదు అయ్యాయి.ఇంకా పరారి లో ఉన్న ముగ్గురు నిందితులను త్వరలో పట్టుకోవడం జరుగుతుంది.ఇట్టి కేసును నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో ఛేదించిన సి.సి.యస్ సిఐ జితేందర్ రెడ్డి,నార్కట్ పల్లి సిఐ నాగరాజు,యస్.ఐలు క్రాంతి కుమార్, వెంకట్ రెడ్డి సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధనగిరి, రబ్బాని, పుష్పగిరి, కానిస్టేబుల్ సత్యనారాయణ లను జిల్లా ఎస్పి అభినందిచి రివార్డ్ ప్రకటించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలి





- ప్రతి ఓటరును ఇంటి,ఇంటికి వెళ్లి కలవాలి.
- నిరంతరం సమీక్ష,సమన్వయంతో పని చేయండి.
- కో-ఆర్డినేటర్ సమీక్ష సమావేశంలో పరకాల ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి,హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్.

హుజురాబాద్ ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక)పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని,దానికి కో-ఆర్డినేటర్ లు సమిష్టిగా,సమన్వయంతో పని చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు.హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఇళ్ళందకుంట,జమ్మికుంట మండల కో-ఆర్డినేటర్ ల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టభద్రుల హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరును నేరుగా ఇంటికి వెళ్లి కలవాలని,పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని,పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో నరేందేర్ రెడ్డి గట్టిగా కొట్లాడతారని అన్నారు.ప్రచారం చేసే సమయంలో వారి సమస్యలు తెలుసుకోవాలని,వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




రాయికల్ ఫిబ్రవరి 20(తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు అన్నారు. రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే మండలంలోని ఇటిక్యాల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 153 మందికి కంటి పరీక్షలు చేయగా 36మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యతో సహా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయికల్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు మారుముల గ్రామాల్లో విస్తరించాలన్నారు.లయన్స్ క్లబ్ సుమారు 2036 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. అనంతరం శ్రీని ల్యాబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్,లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు మ్యాకల రమేష్,కొమ్ముల ఆది రెడ్డి,బత్తిని భూమయ్య,కాటిపల్లి రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు బొడుగం అంజిరెడ్డి,కనపర్తి శ్రీనివాస్, మండలజు శ్రీనివాస్,బెక్కెం తిరుపతి,జిల్లాల సూర్యం రెడ్డి,వైద్యులు ప్రభాకర్,ల్యాబ్ టెక్నీషియన్ లు అందే రంజిత్,కటకం లవకుమార్,రాజేందర్,పంచాయతీ కార్యదర్శి రాజేష్,విడిసి అధ్యక్షులు నల్ల గంగారెడ్డి,నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి,కొల్లూరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దులగుట్టను దర్శించుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టను గురువారం మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ భూక్య దర్శించుకున్నారు. గుహలోని శివలింగం, రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ వినయ్ రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ సాయిబాబా గౌడ్, జంబి హనుమాన్ ఆలయ ఛైర్మన్ రేగుళ్ల సత్యనారాయణ, వెంకటరామిరెడ్డి, కొంతం మురళి, చిట్టి రెడ్డి, జిమ్మీ రవి ఉన్నారు.

## రాయినిపేట చెరువు పరిసరాలను పరిశీలించిన

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- రికార్డులు పరిశీలించి లోకాయుక్తకు నివేదిక సమర్పిస్తాం
- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20:వనపర్తి జిల్లాలోని కొత్తకోట మండల పరిధిలోని రాయినిపేట రాయసముద్రం చెరువుకు సంబంధించి అన్ని రికార్డులు పరిశీలించిన తర్వాత లోకాయుక్తకు పూర్తి నివేదిక సమర్పిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కొత్తకోట మండల పరిధిలోని రాయినిపేట చెరువు నీటి వల్ల తమ భూములు మునుగుతున్నాయని, మునిగిన తమ భూములకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలంటూ చెరువు ఆయకట్టు రైతులు ఇదివరకు లోకాయుక్తలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో లోకయుక్తకు నివేదిక సమర్పించడం కొరకు జిల్లా కలెక్టర్ గురువారం నాడు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి చెరువు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన రాయిని పేట, వనపర్తి మండలంలోని కడుకుంట్ల గ్రామాల రైతులతో మాట్లాడి, పరిస్థితులను తెలుసుకున్నారు. చెరువు నీటి వల్ల మునుగుతున్న తమ భూముల సమస్య గురించి రైతులు కలెక్టర్ కు విన్నవించారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రికార్డులు పరిశీలించిన అనంతరం లోకాయుక్తకు పూర్తి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, వనపర్తి తాసిల్దార్ రమేష్ రెడ్డి, కొత్తకోట తహసిల్దార్ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



## ఘనంగా స్వచ్ఛత పక్షోత్సవాలు...

- భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ
- భారత ఆహార సంస్థ మేనేజర్ కె. ప్రసాద్




తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 20:పరిసరాల స్వచ్ఛత పై అవగాహన కల్పించే ప్రయత్నంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని భారత ఆహార సంస్థ నల్గొండ జిల్లా సీనియర్ మేనేజర్ కే ఎన్ కే ప్రసాద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా పని ప్రదేశాలు ఇతర బహిరంగ ప్రదేశాలలో మాత్రమే కాక, ఇతర పరిసరాల శుభ్రత, స్వచ్ఛత గణనీయంగా మెరుగుపడిందని ఆయన అన్నారు.సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛత పక్షోత్సవల్లో భాగంగా సంస్థ నల్లగొండ గోదాము నుండి జిల్లా కలక్టరేట్ వరకు గురువారం సామూహిక ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఉద్యోగులు స్వచ్ఛ భారత్ నినాదాలతో కలక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి స్థానికుల్లో అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సీనియర్ అధికారులు బిల్లా శ్రీనివాస రావు, సతీశ, పవన్, కుసుమ, కాసిరెడ్డి, సుకుమార్, ఆదిమల్ల శంకర్, రాము నిర్వాహకులు సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిద్దులగుట్టను దర్శించుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్ధుల గుట్టను గురువారం మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ భూక్య దర్శించుకున్నారు. గుహలోని శివలింగం, రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ వినయ్ రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ సాయిబాబా గౌడ్, జంబి హనుమాన్ ఆలయ ఛైర్మన్ రేగుళ్ల సత్యనారాయణ, వెంకటరామిరెడ్డి, కొంతం మురళి, చిట్టి రెడ్డి, జిమ్మీ రవి ఉన్నారు.

# బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలి

**- కమిషనర్ అనుమతి లేకుండా ప్రభుత్వ నిధులను కాజేసిన ఘనాపాటి**
**- పిల్లల పైసలు సైతం పీక్కుతింటున్న పిశాచి**
**- రేపటిలోగా సస్పెండ్ చేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తాం**
**- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**





తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20:అనేక అవినీతి అక్రమాలకు పాల్పడటమే కాకుండా ప్రభుత్వ నిధులను కాజేసిన వనపర్తి జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ని కలిసి ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీసీ కార్పోరేషన్ కమిషనర్ అప్రూవల్ లేకుండా దాదాపు 16 లక్షల రూపాయలు తన డ్రైవర్, అటెండర్ల పేరు మీద చెక్కు రాసి డ్రా చేశారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. బీసీ కార్పోరేషన్లో జమ అయిన నిధులు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న బీసీలకు ఇవ్వాలని, ఏదైనా ఖర్చు చేయాలంటే తప్పనిసరిగా కమిషనర్ అనుమతి ఉండాలని నిబంధనలు ఉన్నప్పటికి అవేమీ పట్టించుకోకుండా తన స్వంతానికి వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆతనిపై అనేక ఆరోపణలు వచ్చినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ వచ్చారని, దీంతో ఆదికారి ఆగడాలు మరీ ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో పనిచేస్తున్నప్పుడు హాస్టల్ విద్యార్థులకు అన్యాయం చేశాడని ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారని, ఈ కేసు పెండింగ్లో ఉండగా వనపర్తి జిల్లాకు అసిస్టెంట్ జిల్లా అధికారిగా బదిలీ చేయడమే కాకుండా ఇంచార్జి బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారిగా మరియు ట్రైబల్ వెల్ఫేర్ ఇంచార్జ్ జిల్లా అధికారిగా నియమించడం జరిగిందన్నారు. అంతేకాకుండా డబ్బులు తీసుకుని దాదాపు ఆరుగురుకి అవుట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగాలు కల్పించాడని ఆరోపణలు ఉన్నాయన్నారు. హాస్టళ్లలో పనిచేసే ఐదుగురు ఉద్యోగులను తన స్వంత అవసరాలకు ఉపయోగించుకోవడమే గాక, ఒకరి బదులు మరొకరిని డ్యూటి చేయిస్తున్నాడన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే మెస్ బిల్లులో ప్రతి విద్యార్థి నుంచి ప్రతినెల 50 రూపాయలు ఇవ్వాలని హాస్టల్ వార్డెన్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని తమ దృష్టికి వచ్చిందన్నారు. విద్యార్థుల కడుపు కొట్టే అధికారులను ఉపేక్షించేది లేదని, జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే అతనిని సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు గుర్రం రాఘవేందర్ కొత్తకోట మండల అధ్యక్షులు అంజన్న యాదవ్, ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, దేవర శివ, చెలిమిల్ల రామన్ గౌడ్, కిరణ్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ ఫిబ్రవరి 20 గురువారం కొత్తకోట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు.పాఠశాలలో వంట సామాగ్రిని భద్రపరిచిన గదిని తనిఖీ చేసిన కలెక్టర్ రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాలలో తప్పకుండా మెస్ కమిటీ ఉండాలని, వంట సామాగ్రి స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల మిస్ కమిటీ సమక్షంలోనే దించుకోవాలని సూచించారు. స్టాక్ దించుకున్నప్పుడు రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని చెప్పారు. విద్యార్థుల సమక్షంలోనే స్టాక్ ను దించుకోవాలని సూచించారు. మెస్ కమిటీ విద్యార్థులను పిలిచి స్టాక్ వచ్చినప్పుడు సంతకాలు చేస్తున్నారా లేదా అని అడిగారు. వంట సామాగ్రి కి సంబంధించిన వస్తువులు ఎక్స్పైరి డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని చెప్పారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు భోజనం వడ్డించడానికి ముందు సూపర్ వైజర్లు రుచి చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఒకవేళ ఆహారం రుచికరంగా లేకపోతే తిరిగి మళ్ళీ వండి విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని మాత్రమే అందించాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఆహారము, వసతి ఎలా ఉన్నాయని ప్రశ్నించగా బాగానే ఉన్నాయని విద్యార్థులు బదులిచ్చారు. పదో తరగతి బోర్డు పరీక్షల్లో బాగా చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్, తహసిల్దార్ వెంకటేష్, పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# సమర్థవంతమైన పోలీసు వ్యవస్థలో పనిచేస్తున్నాం
# ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**





ఉమ్మడి మహబూబ్ నగర్ ఫిబ్రవరి 20 ఇసుక అక్రమ రవాణపై కఠినంగా వ్యవహరించాలి.న్యాయం వైపు పనిచేస్తూ బాధితులకు అండగా నిలిచి న్యాయం చేయడం ద్వారా ప్రజలలో పోలీసుశాఖ పట్ల మరింత నమ్మకం, గౌరవం పెంపొందించేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించి పెండింగ్ కేసుల గురించి తెలుసుకొని క్షేత్రస్థాయిలో వారికి ఎదురవుతున్న సమస్యలను కూలంకషంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పలువిలువైన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. డిఎస్పీ, సీఐలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను సందర్శించి, వారి పనితీరు సమీక్షించాలని , తమ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకుని వాటి ప్రకారం నేర నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. పోలీస్టేషన్ పరిధిలో ఇరవై నాలుగు గంటల పెట్రోలింగ్ గస్తీ ఉండాలని అన్నారు.రోజువారీ పెట్రోలింగ్ ను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు చేరుకోవాలని సూచించారు. నేరస్తులను పట్టుకోవటంలో, నేరపరిశోధనలో, సాంకేతిక ఆధారాలను మరియు సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్తుల కదలికల మీద నిఘా వేసి ఉంచాలని, వారు మళ్ళీ నేరాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు తమ విధి నిర్వహణలో పారదర్శకంగా, నిజాయితీగా,జవాబుదారీతనంతో ఉండాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవటానికి ప్రజలతో మమేకమై పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఫుట్ పెట్రోలింగ్ ను మరింత ముమ్మరంగా చేయాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలని, చట్టపరిధిలోనే పని చేయాలని, దర్యాప్తు నిబంధనలకు అనుగుణంగా నేర పరిశోధన జరగాలని, గరిష్ట శిక్షా రేటు సాధించేలా కృషి చేయాలని సూచించారు.మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, షీ టీమ్స్ బృందాలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్ధవంతంగా పనిచేయాలని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలియజేసారు.ఈ నేర సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరావు, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూర్ సిఐ, శివకుమార్ , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, నరేష్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి , జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసలైన లబ్ధిదారుల నివాసం గుర్తించి నోటీసులు జారీ చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ ఫిబ్రవరి 20 గురువారం సాయంత్రం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు, గృహ నిర్మాణ శాఖ పి.డి, సంబంధిత తహశీల్దార్లతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పై సమీక్ష నిర్వహించారు.ఇటీవల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించగా వాటిలో ఎవరైతే పట్టాలు పొందారో అట్టి లబ్ధిదారులు నివాసం ఉండటం లేదనే విషయం గుర్తించడం జరిగిందన్నారు. జిల్లాలో 1488 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు నిర్మించి 543 మందికి నిరుపేద కుటుంబాలుగా గుర్తించి లక్కీ డీప్ ద్వారా ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. మరికొన్ని రోడ్డు విస్తీర్ణంలో ఇళ్ళు, దుకాణాలు కోల్పోయిన వారికి పట్టాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇచ్చిన ఇళ్లలో అసలు పట్టాదారులు నివాసం ఉండకుండా అద్దెకు ఇవ్వడం మరికొన్ని ఖాళీగా పడి ఉన్నట్లు తెలిసిందన్నారు. నిబంధనల ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు అద్దెకు గాని, లీజ్ కు లేదా అమ్ముకోడానికి వీలు లేదని, అందువల్ల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాల జాబితా, ఇటీవల కుటుంబ సర్వే లో ఉన్న ఇంటి నెంబర్ల జాబితాను పరిశీలించి సంబంధిత తహశీల్దార్లు తమ వెంట ఇంజనీరింగ్, పోలీస్ సిబ్బందిని వెంట తీసుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించాలని ఆదేశించారు. ఖాళీ ఉన్న వాటిని ప్రభుత్వ అధీనంలోకి తీసుకొని అద్దెకు ఉన్న వారికి ఫారం 2, అసలు పట్టాదారు కు ఫారం 1 ద్వారా నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. స్వాధీనం చేసుకున్న ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎక్కడైతే 90 శాతానికి పైగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివాసం ఉంటున్నారో ఎలాంటి కాలనికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఎంకావాలో నివేదిక సిద్ధం చేసి ఇవ్వాలని సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, పి.డి. హౌజింగ్, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత క్యాన్సర్ మెడికల్ క్యాంపు




TRINITY HOSPITALS

TRINITY HOSPITALS

తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురగ్రామం మరియు పరిసర ప్రాంతాలలో ఎక్కువగా క్యాన్సర్ మహమ్మారి బారిన పడ్డవారు చాలామంది ఉన్నారు.ఈ విషయమై గ్రామ పెద్దలు,నాయకులు, యువత సహకారంతో కాకినాడ " ట్రినిటీ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నల్లమిల్లి బుచ్చిరెడ్డి పర్యవేక్షణలో బలభద్రపురం దేవిసెంటర్,మిల్లు సోమిరెడ్డి కాంప్లెక్స్ వద్ద,రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఉచిత క్యాన్సర్ మెడికల్ క్యాంపు ఫిబ్రవరి 22 శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1వరకు నిర్వహించడం జరుగుతుంది.

# రికార్డులు పరిశీలించి లోకాయుక్తకు పూర్తి నివేదిక ఇస్తాం

ఉమ్మడి మహబూబ్ నగర్ ఫిబ్రవరి 20 కొత్తకోట మండల పరిధిలోని రాయినిపేట చెరువు నీటి వల్ల తమ భూములు మునుగుతున్నాయని, మునిగిన తమ భూములకు ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలంటూ చెరువు ఆయకట్టు రైతులు ఇదివరకు లోకాయుక్తలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో లోకయుక్త కు నివేదిక సమర్పించడం కొరకు జిల్లా కలెక్టర్ గురువారం నాడు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి చెరువు పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన రాయిని పేట, వనపర్తి మండలంలోని కడుకుంట్ల గ్రామాల రైతులతో మాట్లాడి, పరిస్థితులను తెలుసుకున్నారు. చెరువు నీటి వల్ల మునుగుతున్న తమ భూముల సమస్య గురించి రైతులు కలెక్టర్ కు విన్నవించారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రికార్డులు పరిశీలించిన అనంతరం లోకాయుక్తకు పూర్తి నివేదిక సమర్పించడం జరుగుతుందని తెలిపారు.ఇరిగేషన్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, వనపర్తి తాసిల్దార్ రమేష్ రెడ్డి, కొత్తకోట తహసిల్దార్ శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



### 14 రోజులు తర్వాత

# మొన్న ఎఫ్ఐఆర్-నిన్న పోస్టుమార్టం

## పసి పాప ప్రాణాల బలిగున్న వారికి శిక్ష పడుతుందా..?



## అధికార యంత్రాంగాన్ని కదిలించిన తెలంగాణ పత్రిక











మొదటి పేజీ తరువాయి

**అశ్వారావుపేట ఫిబ్రవరి 20. (తెలంగాణ పత్రిక)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన నారదుల రామకృష్ణ భార్య వరలక్ష్మి ల కుమార్తె అయినా నాలుగు నెలల వయసుగల పసిపాపను అశ్వరావుపేట రెండోవ ఏఎన్ఎం సుజాత వ్యాధి నిరోధక టీకా వేయించడంతో ఈనెల ఆరో తారీకు మృతి చెందిన సంగతి అందరికీ తెలిసిందే. ఇటువంటి సంఘటన జరిగినప్పటికీ 12వ తారీకు మృత్యువాత పడిన శ్రావిక( లేటు) తల్లిదండ్రులు ఈనెల 12వ తారీకు స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇచ్చినప్పటికీ స్పందించకపోవడం మరల. ఈనెల 17వ తారీకునా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజావాణి లో ఫిర్యాదు ఇవ్వడం తదుపరి స్థానిక పోలీస్ స్టేషన్ నందు 17 తారీకు సీ ఐ కరుణాకర్ ఆదేశాల మరల ఫిర్యాదు ఇవ్వటం జరిగినప్పటికీ స్పందన లేకపోయినా తెలంగాణ పత్రిక పట్టు విడన విక్రమార్కుడు లాగా అనేక కథనాలు రాయడంతో స్పందించిన జిల్లా ఉన్నతాధికారులా ఆదేశాల అనంతరం ప్రభుత్వ యంత్రాంగంలో కదలికల మొదలయ్యాయి. దీనితో వివిధ శాఖల అధికార యంత్రాంగం స్పందించకపోవడం నిన్న మృతి చెందిన శ్రావిక తల్లిదండ్రులకు స్థానిక ఎస్ హెచ్ ఓ రామ్మూర్తి ఎఫ్ఐఆర్ నమోదు జరిపించి నిన్న పోస్ట్ మార్టం నిర్వహించినట్లు( శ్రావిక) తల్లిదండ్రులు మీడియం ముఖ్యంగా తెలిపారు.

### పలు కథనాలతో యంత్రాంగం లో కదలికలు

పాప ఆరోగ్యకరంగా ఉన్నప్పటికీ చిన్న చిన్న విషయాలైనా జలుబు నిమిత్తం ఔషధాలు వాడుతున్న అట్టి విషయం ఏఎన్ఎం అయినా సుజాతకు అమ్మకు తెలియజేసినప్పటికీ వాటికి వీటికి ఎటువంటి ఇబ్బంది ఉండదని బలవంతంగా వ్యాధి నిరోధిక టిక వేయించడం ద్వారానే తమ నాలుగు నెలల పాప మృతి చెందిందని తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసినప్పటికీ తెలంగాణ దినపత్రిక అండగా నిలిచిందని పలు కథనాలలో ప్రభుత్వ అధికారి యంత్రంగాలలో అనూహ స్పందన కలగటం జిల్లా కలెక్టర్ సైతం జితేష్ వి పటేల్ సైతం అధికార యంత్రాంగంపై సీరియస్ గా ఉండటంతో యంత్రాంగంలో కదిలికల మొదలయ్యాయని కేవలం తెలంగాణ దినపత్రిక కథనాలకు ప్రభుత్వం మెడలోంచి పని చేసే విధంగా కథనాలు ప్రచురించడం జరిగిందని ఇటువంటి తెలంగాణ దినపత్రికకు కుటుంబ సభ్యులు ఎన్నటికి రుణపడి ఉంటారని ఆనందం వ్యక్తం చేశారు.

### మొన్న ఎఫ్ఐఆర్ నిన్న పోస్టుమార్టం

ప్రభుత్వ యంత్రాంగంలో కదలికలు రావడంతో స్పందించిన పోలీస్ శాఖ హుటా హుటిన ఈనెల 18 తారీకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయటం 21వ తారీకు పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది నిజానికి ఈనెల ఆరో తారీకు మృత్యువాతకు గురై 12వ తారీకు ఫిర్యాదు ఇచ్చిన అట్టి ఫిర్యాదు పని చేయదని మరల 17వ తారీకు ఫిర్యాదు ఇవ్వటం తో యంత్రాంగంలో కదలికలు రావడం లో అనుమానాలు సైతం ఉన్నప్పటికీ ఫోరమ్స్ శాఖపై పూర్తి నమ్మకం గా ఉన్నామని తల్లిదండ్రులు ముక్తకంఠంతో తెలుపుతున్నారు

### ఫోరమ్స్ శాఖపై పూర్తి నమ్మకం ఉంది తల్లిదండ్రులు

ఓచిన్నారి పాపను చిదివేసిన ఏఎన్ఎంను కాపాడేందుకు తన భర్త(ఓ పత్రిక విలేకరి) ఉన్నత స్థాయి అధికారులతో సత్య సంబంధాలను కొనసాగిస్తూ పోస్టుమార్టం నిర్వహించే సందర్భంలో తమకే అనుకూలంగా రిపోర్ట్స్ వస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నట్లు విశ్వసినియ సమాచారం నిజానికి ఏఎన్ఎం భర్త ఓ పత్రిక విలేఖరి మరియు అగ్ర కులానికి చెందిన నాయకుడు కావడంతో ఇప్పటికే మంత్రి స్థాయిలో లో ఉన్న కొందరితో నాయకులతో సంభాషణ కార్యక్రమాలు కొనసాగించినట్లు విశ్వసనీయ సమాచారం దీంతో మంత్రి స్థాయిలో ఉన్నవారు నేనున్నానుమీకు అంటూ భరోసా ఇవ్వటంతో ప్రశార్థులు ఆనందం నికి హద్దులు లేకుండా పోతున్నాయని పోస్టుమార్టం రిపోర్ట్స్ అంతా తమ తెలిసిన అధికారుల చేతుల్లోనే ఉంటున్నాయని ల్యాబ్‌లో పనిచేసే అధికారులుసైతంమంత్రి చెప్పు చేతుల్లోనే ఉన్నారని అటువంటి రిపోర్ట్స్ అంతా వరంగల్ లోని ప్రభుత్వ ల్యాబ్లో పరిశోధన జరుగుతుందని అప్పుడు కూడా రిపోర్ట్ తారుమారు అవకాశం చేయవచ్చని అంగట్లో సరుకుల్లాగా ప్రచారాలు కొనసాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### న్యాయపోరాటానికి అయినా మేము సిద్ధమే..!
### నారదుల రామకృష్ణ భార్య వరలక్ష్మి

తమ నాలుగు నెలల పసిపాపను చిదివేసిన ఏఎన్ఎం కాపాడేందుకు భర్త అన్ని రకాలుగా కొన్ని మీడియా పత్రిక ప్రతినిధుల సహకారాలతో రాజకీయ నాయకులు అన్నదండలతో తమ బిడ్డపై తప్పుడు ప్రచారాలు కొనసాగిస్తూ పోస్టుమార్టం రిపోర్ట్ లు కూడా తారుమారు చేయొచ్చని ధీమాగా ఉండటం పై తల్లిదండ్రులు అవసరమైతే న్యాయస్థానం ద్వారా రీ పోస్టుమార్టం కోసం అయినా సిద్ధంగా ఉన్నామని పాప మరణించి పుట్టుడు దుఃఖంలో ఉంటే ఇటువంటి తప్పుడు ప్రచారాలు కొనసాగిస్తున్న వారిపై అధికారులు సైతం స్పందించకపోవడం దురదృష్టకరంగా ఉందని దీనికి పోలీస్ అండ్ వైద్య శాఖల ఉన్నతాధికారులు సైతం ఏఎన్ఎం సుజాతను కాపాడేందుకు విష ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని ఏది ఏమైన న్యాయం గెలుస్తుందని నమ్మకంతో అధికారులు వెంటపడుతున్నామని నిజానికి ఏ నాయకుడు సహకారం లేనప్పటికీ స్వయం శక్తితో ముందుకు కొనసాగడం జరుగుతుందని మృత్యువాత పడ్డ శ్రావిక(లేట్) తల్లిదండ్రులు మీడియా ముఖంగా తెలుపుతున్నారు.

### కష్టానికి ఫలితం ఉంటుందని
### అందరం భావిస్తున్నాం: బంధువులు

**మరణించి 14 రోజులు కావస్తున్నప్పటికీ తెలంగాణ పత్రిక కథనాలు ద్వారా ప్రభుత్వ యంత్రాంగాల్లో చలనం వచ్చిందని కానీ ప్రచార్యులు మాత్రం కుట్ర జరిగే విధంగా నడుచుకోవడం బాధాకరంగా ఉందని పాప చనిపోయిన కనీసం పలకరించని ఏఎన్ఎం సుజాత నో ప్రభుత్వం కచ్చితంగా శిక్షిస్తుందని ఆ..నమ్మకం యావత్తు ప్రజానీ కానికి తెలుస్తుందని ఎంత పోరాడిన తెలంగాణ పత్రిక యాజమా న్యానికి అశ్వరావుపేట పట్టణవాసులు సంతోషిస్తున్నారని ఈ పోరాటానికి రేపు రాబోయే రిపోర్ట్స్‌లో న్యాయబద్ధంగా ఉంటే కచ్చితంగా ప్రత్యేక పడుతుందని ఎలాంటి పక్షపాతం లేకుండా అధికార యంత్రాంగం పని చేయాలని అశ్వరావుపేట పట్టణం వాసులు కోరుకుంటున్నారు.**

# ఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా ప్రమాణం

- హాజరైన ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్
- వారిద్దరిని అప్యాయంగా పలకరించిన ప్రధాని మోదీ
- జనసేనాని వద్ద ఆగి ప్రత్యేకంగా ముచ్చటించిన ప్రధాని



మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి,20:** ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. ఆమె చేత లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ప్రమాణం చేయించారు. అలాగే మంత్రులుగా పర్వేశ్ శర్మ, సాహిబ్ సింగ్, అశీశ్ సూద్, మంజీందర్ సింగ్, రవీందర్ ఇంద్రజ్ సింగ్, కపిల్ మిశ్రా, పంకజ్ కుమార్ సింగ్ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా,ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమ ంత్రులు హాజరయ్యారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తా ప్రమాణస్వీకారోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు,
ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరైన విషయం తెలిసిందే. ఇదే కార్యక్రమానికి ఏపీ నుంచి సీఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు.
అయితే,ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఓఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది.వేదిక మీదున్న ఎన్‌డీఏనేతలకుఅభివందనం చేస్తూ ముందుకెళ్తున్న ప్రధాని మోదీపవన్‌ను చూసి ఆగిపోయారు. ఆయన తోకరచాలనం చేయడంతో పాటు కొద్దిసేపు ముచ్చటించారు.

### ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా

# విజేందర్ గుప్తా

మొదటి పేజీ తరువాయి



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి,20:** ఢిల్లీ అసెంబ్లీ సమావే శాలు జరుగుతుండగా ఓ సభ్యుడిని మార్షల్స్ బలవంతంగా మోసుకుంటూ బయటకు తీసుకెళ్లారు. 2015లో జరిగిందీ ఘటన. ఆప్ ఎమ్మెల్యే ఆల్కాలంబాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో బీజేపీ ఎమ్మెల్యే విజేందర్ గుప్తాను సభలో నుంచి బయటకు పంపించారు. పదేళ్ల తర్వాత ఇప్పుడు అదే ఎమ్మెల్యే సగర్వంగా సభాపతి స్థానంలో కూర్చోబోతున్నారు. విజేందర్ గుప్తాను అసెంబ్లీ స్పీకర్ పదవికి బీజేపీ నామినేట్ చేసింది. స్పీకర్ గా ఆయన ఎంపిక లాంఛనమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో పాత సంఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఢిల్లీలోని రోహిణి నియోజకవర్గం నుంచి విజేందర్ గుప్తా మూడోసారి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. గతంలో అసెంబ్లీ ప్రతిపక్ష నేతగా వ్యవహరించిన గుప్తాను ఆప్ సర్కారు పలుమార్లు అవమానకర రీతిలో సభ నుంచి బయటకు పంపించింది.

### చిన్నపిల్లలకు ఆయిల్ మసాజ్ చేస్తున్నారా..?

# ఈ నిజాలు తప్పక తెలుసుకోండి..!



పిల్లల సంరక్షణ చాలా బాధ్యతతో కూడుకుని ఉంటుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, అప్పుడే పుట్టిన పిల్లలు చాలా సున్నితంగా ఉంటారు. వారికి ఒక వయసు వచ్చేవరకు వారిని చాలా జాగ్రత్తగా హ్యాండిల్ చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా పిల్లలకు స్నానం చేయించడం అమ్మమ్మలు, బామ్మల పర్యవేక్షణలో లేదా వారి చేతుల మీద జరుగుతూ ఉంటుంది. చాలా కాలం నుంచే చిన్న పిల్లలకు ఒళ్లంతా నూనెతో మసాజ్ చేసి ఆ తరువాత స్నానం చేయించడం జరుగుతోంది. ఇదే పద్ధతి మళ్లీ ఈ మధ్య కాలంలో బేబీ మసాజ్ పేరిట కొత్త పుంతలు తొక్కుతోంది. పిల్లలకు మసాజ్ చేయడం కోసం కొబ్బరినూనె, ఆలివ్ నూనె, బాదం నూనె లేదా ఆవాల నూనె వంటివి ఉపయోగిస్తుంటారు. అసలు పిల్లలకు మసాజ్ చేయడం ఎంత వరకు మంచిది? పిల్లలకు మసాజ్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలేంటి? తెలుసుకుంటే.. మసాజ్ అనేది శరీరంలో కండరాలను ఒత్తిడికి గురి చేసే ప్రక్రియ. ఇది శరీరంలో కండరాలను రిలాక్స్ చేస్తుంది.

### ప్రొటీన్ ఫుడ్ అతిగా తింటున్నారా?

# రిస్క్‌లో పడ్డట్టే..

మంచి ఆరోగ్యానికి ప్రొటీన్ ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కండలు, కణాల మరమ్మతులకు, హార్మోన్లు, ఎంజైమ్‌ల ఉత్పత్తికి ఇవి అవసరం. రోగనిరోధక శక్తి బలోపేతమయ్యేందుకు కూడా ప్రొటీన్లు దోహదపడతాయి. ఇన్ని రకాలుగా ఉపయోగపడే ప్రొటీన్లను పరిమితికి మించి తీసుకుంటే పలు సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు ప్రొటీన్ ఫుడ్ అధికంగా తింటే కిడ్నీలపై ఒత్తిడి పెరుగుతుంది. ప్రొటీన్ల వినియోగం తరువాత ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను తొలగించేందుకు కిడ్నీలు మరింతగా పనిచేయాల్సి వస్తుంది. దీంతో, వాటిపై ఒత్తిడి పెరుగుతుంది. దీర్ఘకాలంలో అనేక సమస్యలు వస్తాయి.



నాన్ వెజ్‌ఆహారంలోని ప్రొటీన్‌తో ఒంట్లో కొవ్వుకూడా చేరుతు ంది. ఫలితంగా రక్తంలో కొలెస్టెరాల్ స్థాయిలు పెరుగుతాయి.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# అడ్వాంట సీడ్స్ మొక్కజొన్న విత్తనాల పై రైతులకు అవగాహన సదస్సు





జగిత్యాల/ సారంగాపూర్, ఫిబ్రవరి 20 ( తెలంగాణ దినపత్రిక ) జిల్లా సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో గురువారం అడ్వాంట కంపెనీకి చెందిన పిఎసి 741 బ్రాండ్ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనం యాసంగి రకం పిఎసి 741 గురించి గ్రామంలోని రైతు కోసవెని రాజేందర్ తన తోటలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసి 741 మొక్కజొన్న విత్తనాల పై రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో, రైతులు తడి/వర్షాలు, పొడి/తర్వాత వర్షాకాలం మరియు వసంతకాలంలో మా ఉత్పత్తుల ద్వారా ప్రయోజనం పొందుతారని రైతులకు అవగాహన కల్పించారు. . మా కొత్త తరం మొక్కజొన్న హైబ్రిడ్‌లు చాలా ఎక్కువ షెల్లింగ్ శాతం మరియు అధిక దిగుబడిని ఆపాదించే లక్షణాలను కలిగి ఉంటాయి మరియు విభిన్న పరిస్థితులలో అద్భుతమైన పనితీరును ప్రదర్శించగలవు అని పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో హాజరైన రైతులు, పలువురు గ్రామ సభ్యులు ఆ మొక్కజొన్న పంటను చూసి ఆనందం వ్యక్తం చేసినట్లు తెలిపారు. వచ్చే సీజన్లో పిఎసి 741 మొక్కజొన్న విత్తనాలను మాత్రమే సాగు చేయాలని రైతులు నిర్ణయించుకున్నారని కంపెనీ ప్రతినిధి పేర్కొన్నారు. అదేవిధంగా పిఎసి 741 మొక్కజొన్న రకం అధిక దిగుబడి వస్తుందని, కావున రైతులందరూ పిఎసి 741 రకం మొక్కజొన్న విత్తనాలను వినియోగించాలని రాజేందర్ రైతులకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ టెర్రిటరీ మేనేజర్ ప్రణీత్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ అభిలాష్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం పెంబట్ల మహేష్,ఆదర్శ రైతు ముండ్ల రాజ్కుమార్,సారంగాపూర్ మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి





**-జన విజ్ఞాన వేదిక పీవీ దుర్గా ప్రసాద్**

హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 20(తెలంగాణ పత్రిక) జాతీయ సైన్సినోత్సవంసందర్భంగాసైన్సోరోత్సవాలలోభాగంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జేవీవి నాయకులు పీవీ దుర్గాప్రసాద్ మానవ ప్రగతిలో సైన్స్ పాత్ర గురించి జడ్.పి.హెచ్.ఎస్ బురుగడ్డ,కరక్కయలగూడెం పాఠశాలలో వివరించారు. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుకోవాలని డార్విన్ జీవరిణామ సిద్ధాంతాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాసరెడ్డి ఉపాధ్యాయులు బొల్లం వెంకటేశ్వర్లు, ఆర్ శ్రీనివాస్, వీరాస్వామి, మైసయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టి ఎస్ చేనేత వస్త్ర పరిశ్రమ సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా కృష్ణానాయక్



మఠంపల్లి, ఫిబ్రవరి 20(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం కృష్ణాతండాకు చెందిన హైకోర్టు న్యాయవాది డాక్టర్ కృష్ణానాయక్ తెలంగాణ రాష్ట్ర చేనేత కౌన్సిల్ మెంబెర్ నియమితులై గురువారం హైకోర్టు నుండి నియామక పత్రం అందుకున్నారు. ఈసందర్బంగా కృష్ణానాయక్ మాట్లాడుతూ సుమారు 16సంవత్సరాలనుండి న్యాయవాది వృత్తిలో ఉన్న నేను పేదల పక్షాన అనేక వాదనలు హైకోర్టులో వినిపించడం జరిగిందన్నారు. న్యాయశాస్త్రంలో పి ఎచ్డి చేసిన తాను సుమారు ఒక సంవత్సరం సంగారెడ్డి లో ఉన్న ప్రభుత్వ న్యాయ కళాశాలకు ప్రిన్సిపాల్ గా పనిచేయడం జరిగిందన్నారు. నామీద నమ్మకంతో నాకు ఈఅవకాశం ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, సివిల్ సప్లై మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, అడ్వకేట్ జనరల్, అడిషనల్ అడ్వకేట్ జనరల్ కు ఈసందర్బంగా ధన్యవాదములు తెలియజేశారు. కృష్ణానాయక్ అభినందనలుతెలంగాణ రాష్ట్ర చేనేత వస్త్రపరిశ్రమ సంస్థకు స్టాండింగ్ కౌన్సిల్ మెంబెర్ గా నియమితులైన హైకోర్టు న్యాయవాది కృష్ణానాయక్ కు ఉస్మానియా యూనివర్సిటీ తెలంగాణ ఉద్యమ కారుడు సపవత్ సుమన్ నాయక్, బానోతు లచ్చిరాం నాయక్, మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ జిల్లా అధికార ప్రతినిధి దేవపంగు బాబు అభినందనలు తెలిపారు.

# సొంతింటి కల నెరవేర్చుకోవడం అదృష్టం..



**-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20: మనిషి జీవితంలో సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం గొప్ప అదృష్టమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గోపాల్ పేట్ మండలం ఏదుల గ్రామానికి చెందిన సుఖేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డిల నూతన గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరయ్యారు. ముందుగా నరేందర్ రెడ్డి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే సత్యనారాయణ స్వామి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం సుఖేందర్ రెడ్డి గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే మాట్లాడారు కార్యక్రమంలో గోపాల్పేట, రేవల్లి, ఏదుల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బరిగెలగూడెం లో ముత్యాల పోచమ్మకు చలిబోనం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగేలా గూడెం కాలనీకి చెందిన కాలనీవాసులు నిత్యం దైవంగా పూజించే అమ్మవారైనా ముత్యాల పోచమ్మ తల్లికి చలి బోనం నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి కావలసిన తీర్థప్రసాదాల సామాగ్రినీ గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్ పంతులు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మా అభాగ్యుల వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు మల్లుగారి నర్సయ్య గౌడ్ తో పాటు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి 33500ఆర్థిక సహాయం అందజేసిన

**-2004 -2005 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్ర బృందం**

నర్సంపేట ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక)నర్సంపేట పట్టణంలో అనారోగ్యంతో మృతి చెందిన మంద రవి దహన సంస్కారాలకు చేయూతనందించిన 2004-05 ఎస్ఎస్ సి పూర్వ విద్యార్థుల బృందంగురువారం రోజు ఉదయం మంద రవి పరమానందించినారు అది తెలుసుకున్న టువంటి వారి యొక్క మిత్ర బృందం వెళ్లి వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి. దహన సంస్కరాలు చేయడానికి మంద రవి కుటుంబం ఆర్థిక పరిస్థితిని గుర్తించి. విద్యార్థుల నుండి గురువుల నుండి. సేకరణ చేసిన 33500 రూపాయలు . వారి యొక్క కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ సి ఫ్రెండ్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్ కే నాగార్జున ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యదర్శిగూడూరు సందీప్ . ఫ్రెండ్స్ అసోసియేషన్ కోశాధికారి ఆర్ హరీష్ . ఎం రాజు బి జగదీష్ ఎస్ రామకృష్ణ, కమ్మంపాటి కిరణ్, రుద్రోజు నరేష్,దండు వెంకన్న, అశోక్, కార్తీక్,కృష్ణ, కపిల్ తదితరులు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది.

# రాష్ట్ర క్రీడలకు బయలుదేరిన జిల్లా కబడ్డీ క్రీడాకారులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 20ఈనెల 20 నుండి 23 వరకు వికారాబాద్ పట్టణంలో జరుగు 34వ రాష్ట్ర కబడి పోటీలకు యాదాద్రి భువనగిరి,సబ్ జూనియర్ బాలబాలికలజట్లుఆలేరునుండివికారాబాద్కుబయలుదేరినాయి. ఇట్టి క్రీడాకారులకు స్థానిక ఎస్సై రజినీకర్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు వీడ్కోలు జరిగింది. క్రీడాకారులకు దుస్తులు పులేపాక అశోక్,రవాణా ఖర్చులు కనుకుల సిద్ధారెడ్డి సైదాపురం అందజేశారు. దాతలకు, అతిధులకు, క్రీడాకారులకు కోచ్ మేనేజర్లకు,జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పూల నాగయ్య , కోశాధికారి గంధమాల కుమార్ అభినందనలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మాదాస్ జోసఫ్ కబడ్డీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి చిందం విజయ్,పూల చంద్రకుమార్, యాట సందీప్,ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు అనీఫ్,పిడి వరలక్ష్మి, బాలికల కోచ్ సాత్విక,మాజీ ఎంపిటిసి ఆనంద్ మరియు బలరాం ,ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# సెయింట్ జేవియర్స్ స్కూల్ నందు సైన్స్ ఫెయిర్...



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20 స్థానిక న్యాల్కకల్ రోడ్డు ఫారెస్ట్ ఆఫీస్ ఎదురుగా గల సెయింట్ జేవియర్స్ పాఠశాలనందు ప్రీ ప్రైమరీ విద్యార్థులచే ప్రతిభా ప్రదర్శన నిర్వహించడం జరిగిందని పాఠశాల చైర్మన్ పాకాలనరసింహారావు గురువారం ప్రకటనలు తెలిపారు. విద్యార్థులుఆటలాడుకునే ఆట వస్తువులతోనే వారికి ఉపయోగపడేఇతరవస్తువులనుచేయించడంవారిలోఉన్నప్రతిభనుప్రతి బింబించడమే లక్ష్యంగా వారి సమయాన్ని విద్యతో పాటునైపుణ్యాన్ని ప్రదర్శించే విధంగా సైన్స్ ఫెయిర్ ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ముఖ్యముగా పిల్లల ఆటవస్తువులతోనే పెయింటింగ్స్ పువ్వులను దూది దారంతోఎలా పూలదండగా మార్చాలి, తమ షూల లో లేస్ ఎలాకట్టాలో అలాగే ఇళ్లలో వంటగదిలో ఎలాంటి చిన్న చిన్నపనులు చేయాలో, గణితాన్ని సులభంగా ఎలా చేయాలో వారిఆట వస్తువులతోనే ప్రయోగ పూర్వకంగాచూపించడంజరిగిందన్నారు. ఇంగ్లీషును తప్పులు లేకుండా ధారాళంగాఎలా మాట్లాడాలో కూడా వారు నేర్చుకున్నది ప్రదర్శించారనితెలిపారు. ఈ విధంగా పిల్లలలోనినైపుణ్యాన్ని బయటకులాగడమే కాకుండా వారి యొక్క మానసిక శక్తిని శారీరక శక్తినిపెంపొందించడంతోపాటు వారి సమయాన్ని వృధాచేయకుండా వారికి ఉపయోగపడే విధంగా ఈ సైన్స్ ఫెయిర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రీ ప్రైమరీస్థాయివిద్యార్థులలో మాంటెస్సోరి విద్య విధానం తెలియజేసిబోధించడమే మా యొక్క కర్తవ్యమని పాఠశాల చైర్మన్పాకాల నరసింహారావు మరియు ప్రిన్సిపాల్ లతా గౌడ్ తెలియజేశారు.


# కష్టపడిన వాళ్లను పార్టీ గుర్తిస్తుంది



**-రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి**

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 20 ( తెలంగాణ పత్రిక) పార్టీ కోసం కష్టించి పని చేసిన వారిని భారతీయ జనతా పార్టీ గుర్తిస్తుందని దీనికి తానే ఉదాహరణ అని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షునిగా నియామకమైన రెడ్డబోయిన గోపి అన్నారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో బిజెపి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా మీడియాతో గోపి మాట్లాడారు. బిజెపి పార్టీలో తాను ఒక సామాన్య కార్యకర్తనని పార్టీ తన కృషిని గుర్తించి ఈ పదవిని ఇచ్చిందని దీనికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, అలాగే రెండు నియోజకవర్గాలలో పార్టీ జెండాను ఎగరవేయడానికి కృషి జరుగుతుందని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ను నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ఓటు అడిగే హక్కు కూడా లేదని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బిజెపి నుంచి పోటీ చేస్తున్న అంజిరెడ్డిని, టీచర్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న కొమరయ్యను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు ఖాయమైందని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పాడి రైతులపై కక్ష సాధింపు



**-గంభీరావుపేట పాల కేంద్రం చైర్మన్ నెవూరి కోటయ్య గారి రాజేందర్ రెడ్డి**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పట్టణ కేంద్రంలోని పాల డైరీ చైర్మన్ నెవూరి కోటయ్య గారి రాజేందర్ రెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ ప్రజా పాలన కొనసాగిస్తాం అని ప్రగల్బలు పలికే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల వ్యవసాయం మీదనే కాకుండా ఇప్పుడు పాడి రైతుల మీద పగ పట్టింది మూడు రోజుల క్రితం అగ్రహారం పాల డైరీ ప్రహరీ గోడను కూల్చి వేశారు నేడు ఏ విధమైన రాజకీయ పార్టీల తో సంబంధం లేని పాడి రైతుల జీవితాలను విచ్ఛిన్నం చేయడానికి చూస్తుంది అన్ని రకాల అనుమతులు వున్న పాడి రైతుల మీద కక్ష సాధింపు చర్యలలో భాగంగా అగ్రహారం డైరీ ని సీజ్ చేయడం నీచమైన చర్యగా పరిగణిస్తూ తక్షణమే సీజ్ చేసిన అగ్రహారం డైరీ ని వెంటనే తెరవాలని తెలుపుతూ లేనిచో రాబోవు రోజులలో రైతుల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం బలి కావడం తప్పదని హెచ్చరించారు

# బాలికల భద్రతకు ప్రాధాన్యతనివ్వాలి





### -జిల్లా కలెక్టర్ మనో చౌదరి

నంగునూరు, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక):బాలికల వసతి గృహాలలో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలోని షెడ్యూల్ కులాల బాలికల సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో బాలికల డార్మెటరీ, వంటగది స్టోర్ రూమ్ లను పరిశీలించారు. వంట సరుకుల సరఫరా ఎలా ఉందని ఆరా తీశారు. ఏదైనా ఇబ్బంది ఉంటే తెలియజేయాలని అన్నారు. మెనూ ప్రకారం అల్పాహారం వండేందుకు అవసరమైన వంట పాత్రల కొరత ఉంటే జిల్లా వ్యాప్తంగా అన్ని ఎస్సీ హాస్టల్లలో పరిశీలించి వాటి కొనుగోలు కోసం ప్రతిపాదనలు పంపాలని జిల్లా ఇంచార్జి ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి హామీద్ ను ఆదేశించారు. మెనూ ప్రకారం అల్పాహారం, భోజనంతో పాటు స్నాక్స్ ఖచ్చితంగా అందించాలని సూచించారు. స్నానపు గదులకు తలుపులు సరిగా లేకపోవడంతో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మాధవిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలికల వసతి గృహాల్లో భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే కొత్త డోర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట తాసిల్దార్ సరిత, ఎంపీడీవో లక్ష్మప్ప ఉన్నారు.

# చదువును కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవండి

### -రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెల చిన్నారెడ్డి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20:
వనపర్తి పట్టణ కేంద్రంలో దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో కాకతీయ స్కూల్ యజమాన్యం అన్యవల్ డే ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ వనపర్తి పట్టణంలో గల ప్రముఖ స్కూల్స్ లలో కాకతీయ స్కూల్ కూడా ఒకటి అని స్కూల్లో విద్యతో పాటు ఆటలకు కూడా తగు ప్రాధాన్యత ఇస్తారని అన్నారు. పదో తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు, వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. చదువును కష్టపడి చదవకుండా ఇష్టపడి చదవడం వల్లనే ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు. స్కూల్ యజమాన్యం చిన్నారెడ్డి గారిని శాలువాలతో




సన్మానించి జ్ఞాపికను అందజేశారు చిన్నారెడ్డి స్కూల్ యజమాన్యన్ని కర్ణాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఫిరోజ్ లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, చీర్ల జనార్ధన్, గట్టు రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది

# వైద్య సిబ్బందికి కుష్టు వ్యాధి నివారణ పై తగు సూచనలు అవగాహన..

### -రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ బృందం పర్యటన
### -మండల వైద్యాధికారి డాక్టర్ పరమేశ్వరి

కొడిమ్యాల ఫిబ్రవరి 20. తెలంగాణ పత్రిక. .జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడి వైద్య సిబ్బందికి కుష్టు వ్యాధి నివారణ పై తగు సూచనలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టు వ్యాధి రహిత సమాజం కొరకు వైద్య సిబ్బందితో పాటు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు సూచించారు ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి ఎం డి టి డ్రగ్స్ ద్వారా పూర్తిగా నిర్మూలించవచ్చునని పేర్కొన్నారు.మరియు ఆసుపత్రి రికార్డ్స్ రిపోర్ట్స్ ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఎల్ సి డి సి మరియు ఎస్ ఎల్ ఏ సి. ప్రోగ్రామ్ నీ రివ్యూ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృంద సభ్యులు జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్ బాబు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే



ప్రమోద్ కుమార్.జిల్లా కుష్టు నియంత్రణ అధికారి డాక్టర్ బి.ఎస్ శ్రీనివాస్.మండల వైద్యాధికారి డాక్టర్ పరమేశ్వరి.మరియు డి పి ఎం ఓ వెంకటేశ్వర చారి,వెంకటరమణ,శ్రీనివాస్,శ్రీనివాస్ రెడ్డి,వెంకటరామిరెడ్డి,సురేందర్,శంకర్ నాయక్. డి ఈ ఎం ఓ.భూమేశ్వర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ ఢిల్లీ సీఎం గా ప్రమాణ స్వీకారం...

### -ముస్తాబాద్ ఆర్యవైశ్యులు సంఘ సభ్యులు ఘనంగా సంబరాలు

ముస్తాబాద్ ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు కూర సంతోష్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ బిజెపి ఎమ్మెల్యే ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా ఢిల్లీ సీఎంగా రేఖ గుప్త ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా ప్రధాని మోడీ ఆర్యవైశ్యులను గుర్తించి ఈ యొక్క ఆర్యవైశ్య బిడ్డను ఢిల్లీ సీఎంగా చేర్చినందుకు ముస్తాబాద్ మండల ఆర్యవైశ్య సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పటాసులు పేలుస్తూ సీట్లు పంపిణీ చేస్తూ ఆర్యవైశ్య సంఘ సభ్యులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అందరు కూడా రాజకీయంగా ఎదుగుదల ఉండాలని అందరూ కూడా రాజకీయంగా ముందుకు రావాలని కోరారు 16 మంది ఎమ్మెల్యేలు ఆర్యవైశ్యులు ఉండడం చాలా సంతోషదాయకమైన విషయం అన్నారు. అదే విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో కూడా భవిష్యత్తులో ఆర్యవైశ్యులు అందరు కూడా రాజకీయంగా ఎదగాలని ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘ



సభ్యులు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు లక్ష్మణ్ పట్టణ అధ్యక్షుడు సంతోష్ యువజన అధ్యక్షుడు శ్రీకాంత్, ఆర్యవైశ్య నాయకులు బిక్షపతి, విజయ్ కుమార్, చంద్రం, రమేష్, శ్రీనివాస్, నగేష్, నందం, సతీష్, నరేష్, పెంటయ్య, కృష్ణమూర్తి, అంజయ్య, బాలరాజు, భద్రయ్య, చంద్రం, శ్రీనివాస్, సుదర్శన్, నారాయణ, అమర్, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట లో రైతు సంఘం కౌన్సిల్ సమావేశం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణపత్రిక) ఫిబ్రవరి 20 రాజపేట మండలం రైతు సంఘం విస్తృత కౌన్సిల్ సమావేశం గురువారం మండల కేంద్రమైన రాజాపేట లో జరిగింది.ఈ సమావేశానికి ఒగ్గు కరుణాకరు అధ్యక్షతన 8 గ్రామాల నుండి రైతులు పాల్గొని మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గూర్చి చర్చించారు.మండలం లో గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం చేయడంతోనే రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా నాయకుడు కొల్లూరి రాజయ్య అన్నారు. రాజపేట మండలంలో గొలుసుకట్టు చెరువులకు కాళేశ్వరం నీళ్లను నింపడంతో రైతులకు శాశ్వత పరిష్కారం కాదని,గంధమల్ల రిజర్వాయర్ ను నిర్మాణం చేసి రెడ్డి చెరువు మొల్ల చెరువు నింపి గొలుసుకట్టు చెరువుల ద్వారా గ్రామాలలోని చిన్న చెరువుల నింపడంతో భూగర్భ జలాలు కొంచెం పెరిగి బోర్లలో నీటి మట్టం పెరిగి రైతులకు ఇబ్బంది ఉండకుండా సాగునీరు అందనుందన్నారు.రైతుల సమస్యల పై మార్చి ఒకటో తారీఖున యాదాద్రి భువనగిరి జిల్లా రైతు సంఘం జిల్లా మూడవ మహాసభ కాచారం ధర్మారెడ్డి గూడెం చౌరస్తాలో జరుగుతుందని,ఈ సభలో జిల్లాలో సాగునీరు సమస్య, రైతులకు గిట్టుబాటు ధరల పై,రైతుల రుణమాఫీ, రైతు భరోసా ఇతర అన్ని విషయాలను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర నాయకత్వం ముందు చర్చించి నిర్ణయాలు తీసుకొని, జిల్లా కలెక్టర్ కు,ముఖ్యమంత్రి కి మన స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లకి రైతుల సమస్యలు చర్చించి నివేదికలు అందిస్తామన్నారు.మండలం నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలన్నారు.రాజపేట మండలానికి రైతు సమస్యల పై



తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుల మేరకు మండలంలో రైతు సంఘం కమిటీని ఎన్నుకున్నారు.కొత్త కమిటీకి అధ్యక్షుడిగా ఒగ్గు కరుణాకరు, ప్రధాన కార్యదర్శిగా ముక్క పోశయ్య, నర్సింగ్, లింగం లను ఎన్నుకున్నట్లు వివరించారు.రాబోయే కాలంలో రైతుల సమస్యలపై ప్రభుత్వానికి తెలియపరచడానికి రైతుల పక్షాన పోరాటాలకు సిద్ధంగా ఉంటానని రైతు సంఘం అధ్యక్షుడు ఒగ్గు కరుణాకర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి చిగుర్ల లింగం పాల్గొని పార్టీని బలోపేతం రైతుల సమస్యలను పరిష్కారం చేసుకోవాలని రైతు రుణమాఫీలు సరిగా కాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మూల పోశయ్య, మూల హరినాథ్,మాచర్ల నరసయ్య, దేవి సత్తయ్య,గొల్లూరి రాములు,మండలంలో రైతులపై అవగాహన ఉన్న ఊటుకూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రామడుగు మండలం రుద్రారం గ్రామంలో బిజెపి ఎమ్మెల్సీ పట్టభద్రుల ప్రచారం

కొడిమ్యాల ఫిబ్రవరి 20. తెలంగాణ పత్రికపట్టభద్రుడల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన చిన్న మైల్ అంజిరెడ్డి ములక కొమురయ్యల విజయానికి బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్సీ ఎన్నికల శక్తి కేంద్రం ఇంచార్జ్ మరియు మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కట్ట రవీందర్ పిలుపునిచ్చారు రుద్రారం గ్రామ బిజెపి నాయకులు బూత్ అధ్యక్షులు కోటగిరి ప్రశాంత్ చారి ఓరుగంటి మహేష్ సూచన మేరకు ఎమ్మెల్సీ బూత్ ఇన్చార్జి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు కూటమి సభ్యులతో సమావేశాన్ని నిర్వహించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న పోలింగ్ జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు చిన్న మైల్ అంజిరెడ్డి ములక కొమరయ్యలకు ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కట్ట



పురుషోత్తం చారి ఓరుగంటి వీరయ్య కోటగిరి రవీంద్ర చారి నరేష్ తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# సీడ్స్ ఆర్గనైజర్ మోసం చేశాడని రైతు ఆవేదన

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20 మండలంలోనిచేపూరు గ్రామానికి చెందిన జోరిగె నవీన్ తొ మొక్కజొన్న సీడ్ పంటను సాగుచేయడానికి సీడ్ ఆర్గనైజర్ ఏలేటి జగన్ రెడ్డి ఒప్పందం చేసుకున్నాడు. క్వింటాలుకురూ.3,500 చెల్లిస్తానని రాసిచ్చాడు. దీంతోనవీన్ మూడెకరాలు కౌలుకు తీసుకొనిపంట సాగు చేశాడు. బైబ్యాక్ ఒప్పందంప్రకారం పంటను కొనుగోలు చేయాల్సిఉండగా సదరు ఆర్గనైజర్ ప్రస్తుతం ముఖంచాటేశాడు. పంటను అమ్ముకోలేక, కౌలుడబ్బులు చెల్లించలేక తీవ్రంగానష్టపోతున్నట్లు రైతు ఆవేదన వ్యక్తంచేస్తున్నాడు. ఏజెంట్గా వ్యవహరించినగ్రామానికి చెందిన గోపిడినర్సారెడ్డి సైతంపట్టించుకోవడం లేదని వాపోయాడు.



అధికారులు తనకు న్యాయం చేయాలనికోరుతున్నాడు.

# పొగాకు వాడకం ఆరోగ్య నికి హానికరం..

తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 20)పొగాకుతో తయారయిన వస్తువులను మనిషి ఉపయోగించడం ఆరోగ్యానికి హానికరమని పొగాకు నియంత్రణ విభాగం జిల్లా సూపర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా సదాశివపేట లోని గవర్నమెంట్ జూనియర్ కాలేజి వద్ద అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పొగాకు ఉత్పత్తులు మనిషి వాడకం వల్ల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని,ప్రతి ఒక్కరూ పొగాకువల్లజరిగేనష్టాలపైఅవగాహనకలిగిఉండాలన్నారు.పొగాకుఉత్పత్తులైనబీడీచుట్ట,సిగరెట్,జరదా,తంబాకు,పాన్ మసాలా లాంటివి ఉపయోగించరాదన్నారు.వీటి వాడకం వల్ల మనుషుల్లో హైపర్ టెన్షన్,నోటి క్యాన్సర్,శ్వాసకోస మరియు గుండె సంబంధిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు.అదేవిధంగా బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం సెక్షన్ 4 ప్రకారం నేరమని రూ. 200లు జరిమానా కూడా విధిస్తామన్నారు.




విద్యాలయంలో చుట్టూ ఉత్పత్తుల అమ్మకం నిషేధం విద్యాలయాల చుట్టూ ఎవరైనా పొగా ఉత్పత్తి అమ్మినచో జరిమానా విధి చాడం జరుగుతుంది అంతేకాకుండా ఈ కార్యక్రమంలో టీబీ కోఆర్డినేటర్ అరుణ టీబీ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి సూపెర్వైజర్ అరుణ టీబీ కోఆర్డినేటర్ లక్ష్మి కోఆర్డినేటర్. వైద్య సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ప్రైవేటు వ్యక్తి..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20 రాష్ట్ర ప్రభుత్వంరిజిస్ట్రేషన్ల శాఖలో కొందరు అధికారుల తీరుపై అసంతృప్తితో ఉంది. ముఖ్యంగా డాక్యుమెంట్ రైటర్లతో పలువురు అధికారులు కుమ్మక్కై ఇష్టారాజ్యంగా దస్తావేజులు సృష్టిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇటీవలే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ విషయమై అధికారులను హెచ్చరిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అయినా పలు కార్యాలయాల్లో ఏమాత్రం పరిస్థితి మారట్లేదు. ముఖ్యంగా నిజామాబాద్ అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఓ డాక్యుమెంట్ రైటర్(ప్రైవేటు వ్యక్తి) కార్యాలయంలో పనులు చేయడం చర్చకు దారితీసింది. సిబ్బంది విధులు నిర్వర్తించే క్యాబిన్లో బుధవారం ఉదయం సదరు డాక్యుమెంట్ రైటర్ ఎంచక్కా కంప్యూటర్లో పనులు చక్కబెడుతూ కనిపించారు. ఒకవైపు తాము ఎలాంటి అవినీతి చేయట్లేదని, అంతా పక్కాగా వ్యవహరిస్తున్నామని చెబుతున్న అర్బన్ కార్యాలయం అధికారులు దీనిపై ఎలా స్పందిస్తారో వేచిచూడాలి. మరోవైపు ఈ కార్యాలయంలో ఇద్దరు




ప్రైవేటు వ్యక్తుల ద్వారా జరుగుతున్న అక్రమ వసూళ్లపైడీఐజీ రమేశ్ రెడ్డి విచారణకు ఆదేశించారు. విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డీఆర్ ను ఆదేశించారు. కాగా.. డీఐజీ, డీఆర్ అన్నీ తానై ఉన్న అధికారి ఇలా.. మొక్కుబడిగా మెమో జారీ చేసి చేతులు దులుపుకోవడంపై విమర్శలు వస్తున్నాయి.

# ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొన్న డీసీఎం..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:- 20ఇందల్వాయి మండలంలోఆగి ఉన్నవాహనాన్ని అతివేగంగా వచ్చిన డీసీఎం వ్యాన్ ఢీకొంది. ఈ ఘటన గురువారం ఉదయం ఇందల్వాయి మండలం చంద్రయన్ పల్లి వద్ద చోటు చేసుకుంది. రోడ్డుపై వాహనాన్ని నిలిపి ఉన్న టోల్ ప్లాజా సిబ్బంది పనులు చేస్తుండగా డీసీఎం ఢీకొంది. దీంతో వాహన డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి.రెండువాహనాలుజాతీయరహదారిపైఇరుక్కుపోయాయి. దీంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది.

# కవితపై ఎంపీ అర్వింద్ సంచలన వ్యాఖ్యలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20 తాను కల్వకుంట్లకవిత లాగా తండ్రి పేరు చెప్పుకొని రాజకీయాల్లోకి రాలేదని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. మోదీని ఆదర్శంగా తీసుకుని రాజకీయల్లోకి వచ్చానని.. కానీ, తన రాజకీయ గురువు మాత్రం తండ్రి డి.శ్రీనివాస్ అని వివరించారు. ప్రజలకు నమ్మకం కలిగేలా చేయడం బీజేపీ పని అయితే.. నమ్మించి మోసం చేయడం కేసీఆర్ కుటుంబం పని అని విమర్శించారు.

# స్వగ్రామానికి చేరిన మృతదేహం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20 ఇందల్వాయిమండలంలోనిచంద్రాయన్ పల్లి పంచాయతీ పరిధిలోని గోల్యానాయక్ తండాకు చెందిన బాదావత్ మోహన్ ఈనెల 1న బ్రెయిన్ స్ట్రోక్తో సౌదీలో మృతి చెందాడు. ఆయన మృతదేహం గురువారం ఉదయం గ్రామానికి చేరుకుంది. మృతుడికి భార్య, నలుగురు పిల్లలున్నారు.

# ఆర్మూర్ మహిళ మృతదేహం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20 నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తగా నిర్మిస్తోన్న బిల్డింగ్ సంప్లో ఓ గుర్తుతెలియని మహిళ మృతదేహం గురువారం కలకలం రేపింది. అల్జాపూర్ రాజేశ్ అనే వ్యక్తి కొత్తగా నిర్మిస్తోన్న బిల్డింగ్ సంప్లో సుమారు 40-45 ఏళ్ల వయసున్న ఓ మహిళ ఫిట్స్తో సంపులో పడి చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. మొదట వాచ్మెన్ చూశాడని, మహిళ గురించి వివరాలు తెలిసినవారు 8712695858 నంబర్ కు ఫోన్ చేయాలని ఆర్మూర్ ఎస్ హెచ్ ఓ కోరారు.

# తల్లి లాంటి తెలుగు భాషను ఆదరిద్దాం



**-సాహిత్య కళా వేదిక అధ్యక్షుడు కర్ర శ్రీనివాస్**

హుజూర్ నగర్ నియోజక వర్గం ,ఫిబ్రవరి 20,(తెలంగాణ పత్రిక )తల్లి లాంటి తెలుగు భాషను అందరూ ఆదరించాలని స్పందన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు కర్ల శ్రీనివాస్ అన్నారు. ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని కర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుకు వెలుగునిద్దామని తెలుగు భాషను పరిరక్షించుకుంటూ అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారుతల్లి ఒడిలాంటి తెలుగు భాషను తరతరాలు సజీవంగా మాట్లాడుకునేటట్టు అందరూ ఆదరించాలని

# నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లు.చావ రవి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 20ఈ నెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి కోరారు.నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్ గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీలో చేరిపోయే అవకాశవాదులేనని, అప్పుడు ఓటర్ ఓడిపోతారని అన్నారు.నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు.నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, నర్సిరెడ్డి చొరవతోనే టెట్ వివాదం పరిష్కారమైందని,వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు,పదోన్నతులు వచ్చాయని అన్నారు.తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కేటాయించారని,ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు



మంజూరు చేయించారని తెలిపారు.గురువారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు పాఠశాలలను రవి సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు.అనంతరం ఆలేరు లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ..నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురుకులాలు,కెజిబివిల్లో అమలు జరగడం లేదన్నారు.రెండేళ్ళుగా ఉపాధ్యాయుల సప్లిమెంటరీ బిల్లులు,సెలవు జీతాలు,మెడికల్ రీయింబర్స్ మెంట్, జిపిఎఫ్,జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇకుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని,రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ,కమ్యుటేషన్ తదతర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సర్వీసు నిబంధనలు రూపొందించి డిఈఓ, డిప్యూటీ ఇఒ,ఎంఈఒ,డైట్, బిఈడి కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని,గురుకులాల పనివేళలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, కెజిబివి ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని,కేర్ టేకర్లను నియమించాలని,010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ముక్కెర్ల యాదయ్య, మెతుకు సైదులు, టా ప్ర రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగా అరుణమ్మ,జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు,సీనియర్ నాయకులు పెండెం నాగర్జున,కృష్ణారెడ్డి,టి ఎస్ యూ టి ఎఫ్ మండల అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వై వెంకటేశ్ యాదవ్, ఎం డి సయ్యద్, జిల్లా కమిటీ సభ్యులు బి.నర్సిరెడ్డి, కార్యకర్తలు వి సిద్దేశ్వర్,కే సత్యనారాయణ,ఎ నరేష్,పి భాస్కరాచారి,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కరికిఒక్కరుసహకరించుకొని ముందుకు సాగినప్పుడే అందరికీ సామాజిక న్యాయం సాధ్యమవుతుందని

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20 ప్రముఖ వ్యక్తులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు సేవా తాత్పర్యాన్ని అలవర్చుకోవాలని సూచించారు.. కుల మత లింగ దివ్యాంగ తారతమ్యాలు లేకుండా అందరికీ సమన్యాయం జరగడమే సామాజిక న్యాయమని వారు తెలియజేశారు... నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయ సేవ అధికారుల సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి, ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్ మరియు స్నేహ సొసైటీ సభ్యులు తాటి వీరేశం , బివి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.. సామాజిక న్యాయం కోసం డెన్మార్క్ లో 1995లో చర్చించడం జరిగిందన్నారు. అలాగే 2005 నవంబర్ 26న మరల చర్చించడం జరగగా 2009 ఫిబ్రవరి 20వ తేదీ సామాజిక న్యాయం అమల్లోకి వచ్చిందని తెలియజేశారు. సామాజిక న్యాయం అనేది ఒకరితో సాధ్యమయ్యేది కాదని ప్రతి ఒక్కరు తమకు తోచిన విధంగా ఎదుటి వారికి సహాయం చేయాలనే ఆలోచనతోనే సామాజిక న్యాయం అనేది జరుగుతుందని తెలిపారు.. ఎదుటివారికి తమకు తోచిన విధంగా నగదురుపైన గాని మాట సహాయంగా నే ఏ రూపకంగా సహాయం అందించిన కూడా సామాజిక న్యాయం కిందికి వస్తుందని వారు తెలియజేశారు.. అనంతరం తాటి వీరేశం గుప్త మాట్లాడుతూ హక్కులు మరియు వారి ఉన్నతి కోసం సామాజిక న్యాయం అంటే పిల్లలకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందించాల్సిన విషయం అన్నారు. ప్రతి పిల్లవాడికి సమాజంలో సమన్యాయం చేకూరే విధంగా ప్రతి ఒక్కరు



కృషి చేయాలని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల విశాల్ మాట్లాడుతూ మానసిక దివ్యాంగ విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు అనేది చేయించడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు.. ప్రస్తుత తరుణంలో ఆసుపత్రికి హెల్త్ ఆర్థిక ఇబ్బందులు తలెత్తే పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈ గొప్ప ఆలోచన చేసి నీరామయ హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను అందజేయడం సంతోషకరమన్నారు.. దీనివల్ల ఎంతో పిల్లలకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు.. దివ్యాంగ పిల్లలుగా జన్మించడానికి చాలా రకాల కారణాలు మన చేతులారా మనమే చేసుకోవడం జరుగుతుందన్నారు.. అనవసర మత్తు పదార్థాలు ఇలాంటి తీసుకోవడం, అలాగే ప్రభుత్వం గర్భిణీ స్త్రీల కోసం ఉచితంగా అందించే పౌష్టికాహారం తీసుకోవడం పట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల బుద్ధిమాంద్యం మరియు మానసిక ఇతరత్రా వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు.. తల్లిదండ్రులు మూఢనమ్మకాలను విస్మరించినప్పుడు ఇలాంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు.. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ న్యాయమూర్తి పద్మావతి మాట్లాడుతూ సమాజంలో కుల మత



వర్గ దివ్యాంగ వివక్షతలు లేకుండా అందర్నీ సమానంగా చూడడం మొదలు పెట్టినప్పుడే సామాజిక న్యాయం అందరికీ చేకూరుతుందని తెలిపారు ఇప్పటికీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో హక్కుల గురించి మరియు సామాజిక న్యాయం మరియు పిల్లలకు పెద్దలకు మహిళలకు ఎలాంటి హక్కులు వర్తిస్తాయో గౌరవ న్యాయస్థానం ఏ విధంగా సహకరిస్తుందో ప్రతి గ్రామాన తెలియపరచడం జరుగుతుందన్నారు.. ప్రతి ఒక్కరు ఒకరికొకరుకు చేదోడు వాదోడుగా ఉంటూ సామాజిక అన్యాయం కోసం పాటుపడాలని సూచించారు.. అనంతరం కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలకు వికాస్ శకుంతల మరియు ఇతర పిల్లలకు శాలువా జ్ఞాపిక తో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన న్యాయమూర్తి పద్మావతి డాక్టర్ ఆకుల విశాల్ మరియు నారాయణరెడ్డి రమణారెడ్డి,తాటి వీరేశం, జీవన్ రావు, బాబా గౌడ్, విగ్నేష్ తదితరులను స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి శాలువా జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్నేహ సొసైటీ సిబ్బంది ఉపాధ్యాయ బృందం పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ పార్టీది నీచమైన సంస్కృతి...

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పార్టీ ఇంచార్జ్ కేకే ల విమర్శ**

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక)బి ఆర్ ఎస్ పార్టీ బరితెగించి ముందుకు పోతుంది అనడానికి గత రెండు రోజులుగా సోషల్ మీడియా వేదికగా చేస్తున్న పోస్టింగులే తేటతెల్లం చేస్తున్నాయని, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. రోత పుట్టించే రాతలు పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని విమర్శించారు. సిరిసిల్ల టిఆర్ఎస్ భవన్ కబ్జా విషయంలో ఐఏఎస్ అధికారులు పట్టుకొని అనరాని మాటలు అన్న రోజు తాము తీవ్రంగా ఖండించామని ఐఏఎస్ లకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్సి సంఘాలు కేటీఆర్ ను బహిరంగ క్షమాపణలు చెప్పాలని హెచ్చరికలు చేసినా వాళ్ల ఆలోచన విధానంలో మార్పు రాలేదని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా టిఆర్ఎస్ పార్టీ ద్వారా దుబాయ్ కేంద్రంగా నడుస్తున్న సోషల్ మీడియాలో అకౌంట్స్ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై అనేక ఆరోపణలు చేస్తున్నారని వెల్లడించారు. జిల్లా కలెక్టర్ చట్టాన్ని సంరక్షిస్తే నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో 10 ఎకరాల భూమి కబ్జాకు గురైందని పేర్కొన్నారు. తాను పట్నంలో కబ్జా చేస్తా.. మీరు పల్లెల్లో కబ్జా చేయండి అని అన్నట్లుగా కేటీఆర్ తీరు ఉందని ఆరోపించారు. కబ్జా చేసిన భూములను వెలికి తీసి చట్టాన్ని కాపాడేలా తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తున్న జిల్లా కలెక్టర్ వ్యక్తిగత జీవితంలోకి తొంగి చూస్తున్నారని విమర్శించారు. ఇంతకన్నా నీచమైన సంస్కృతి మరొకటి ఉంటుందా అని ప్రశ్నించారు. జడ్జిలు సినిమా తారలు, భార్య భర్తలు మాట్లాడుకున్న మాటలను టెలిఫోన్ టాపింగ్ చేసి వినడం ఇదేమి సంస్కృతి అని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు పక్కన పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలు ప్రజాధనం ప్రభుత్వ ఆస్తులను కాపాడడానికి ప్రజా ప్రభుత్వానికి అవకాశం ఇచ్చారని పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ ఉన్నతాధికారులను ట్రోల్ చేయొద్దని తమ కార్యకర్తలకు చెప్పాల్సింది పోయి తన ట్విట్టర్లో కేటీఆర్ ట్వీట్ చేయడాన్ని ఖండించారు. తన పైన ఎలాంటి కేసులు లేవని కలెక్టర్ ప్రకటించినా, ఉన్నాయని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని నిరసించారు. వ్యక్తిగత జీవితంపై తప్పుడు ఆరోపణలు చేసిన వారు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా రాజకీయ నాయకుల ఫోటోలు శిలాఫలకాలు ముసుగు వేస్తారన్న సంగతి తెలియదా అని ప్రశ్నించారు. కేటీఆర్ బొమ్మలతో ప్రభుత్వ స్థలంలో కట్టిన టీ స్టాల్ లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని చెప్పడం తప్ప ఉపాధి



పోగొట్టాలని ఆలోచన తమకు లేదని చిరు వ్యాపారులకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. లెక్కపెడుతున్న అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. 10 ఏళ్ల అవినీతి అక్రమ పాలనలో తమ కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టినా భయపడ లేదన్నారు. జిల్లా కలెక్టర్ ను టార్గెట్ చేస్తూ రోత పుట్టించే రాతలు రాస్తే, భవిష్యత్తులో చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. సిరిసిల్ల ప్రాంతంలో జరిగిన భూభాగోతాలు డబుల్ బెడ్ రూమ్ లో అవినీతి, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు ఆత్మహత్యలు

**-ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 20 కాంగ్రెస్ పాలనలో ఆకలి చావులు ఆత్మహత్యలు తప్ప అభివృద్ధి శూన్యమని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆరోపించారు.గురువారం రాజపేట మండలం నమిల గ్రామంలో ఇటీవల మృతి చెందిన గీత కార్మికుడు పాలసిద్ధులు కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. సిపిఐ నాయకులు గవ్వల బిక్షపతి మృతిచెందగా కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం రాజపేటలో విలేకరులతో మాట్లాడారు.గీత కార్మికుల ప్రమాదం నివారించేందుకు కేసీఆర్ ప్రభుత్వం సేఫ్టీ మోకులు ఇవ్వాలని నిర్ణయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ పంచింది లేదన్నారు.9 కోట్ల 80 లక్షల ఎక్స్గ్రేషియా కాంగ్రెస్ విడుదల చేయలేదన్నారు.15 నెలల్లో 475 మంది రైతులు, 55 మంది నేత కార్మికులు,57 మంది ఆటో కార్మికులు, గురుకులాల్లో లెక్కలేనంత మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు.అయినా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేకపోవడం విచారకరమన్నారు.రుణమాఫీ చేశామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ 35 శాతం మించి ఎక్కడ మాపి కాలేదన్నారు.రైతు భరోసా నిధులు కూడా పూర్తిస్థాయిలో వేయలేదన్నారు.పాడి రైతులకు నాలుగు రూపాయలు బోనస్ ఇస్తానని ఒక రూపాయి కూడా ఇచ్చిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు.కళ్యాణ లక్ష్మి తులం బంగారం,మహిళలకు నెలకి 2500 ఊసలేదన్నారు.కెసిఆర్ కిట్లు ఎక్కడ పంచలేదని గర్భిణి స్త్రీలు పసిపిల్లలు పాపం,ఉసురు ప్రభుత్వానికి తగులుతుందని శపించారు.బిఆర్ఎస్ పార్టీ వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం కోసం 14 ఏళ్ళు శ్రమించి తెలంగాణ సాధించి పదేళ్లు అభివృద్ధి పథంలో నడిపించిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు.ఏడాది కాలంలోనే ప్రజావ్యతిరేకత కూడగట్టుకున్న పార్టీ కాంగ్రెస్ అన్నారు.రానున్న కాలంలో కాంగ్రెస్ బిజెపిలకు బుద్ధి చెప్పాలని కార్యకర్తలు ఆత్మస్థైర్యంతో నిలబడాలని పిలుపునిచ్చారు.యువతకు మహిళలకు పెద్దపీట బి ఆర్ ఎస్ లో అవకాశముంటుందని ప్రజల కోసం కలిసి పని చేయాలని ఆహ్వానించారు.పార్టీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు పెద్ద ఎత్తున జరపాలని అందరికీ దిశ నిర్దేశం చేసారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా గద్దనెత్తినప్పటి నుండి బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందని విమర్శించారు.కెసిఆర్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలకు,కులవృత్తులకు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ,బిళ్ళకుదురు రాజు, మహేందర్ గౌడ్,రాములు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వైపు గేట్ వాల్ రిపేర్ చేయాలి...

**-బిజెపి మండల ప్ర.కార్యదర్శి యాకయ్య.**



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 20: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మునిగలవీడు హై స్కూల్ లో ఉన్న రక్షిత మంచినీటి ట్యాంకు కు వెళ్లే గేట్ వాల్ వెంటనే రిపేర్ చేయాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దుస్స యాకన్న సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..మామిడికుంట వద్ద ఉన్న బావి నుంచి ట్యాంక్ లోకి వెళ్లే పైప్ లైన్ కు ఉన్న గేటు వాల్ గత కొన్ని మాసాలుగా పాడైపోయి మోటారు నడిచే సమయంలో నీరు బయటికి వస్తోందని, మోటారు ఆఫ్ చేయగానే చుట్టూ ఉన్న మురికి నీరు ను గేట్ వాల్ ద్వారా పైప్ లైన్ పీర్చుకుం టోందన్నారు.పైపుల్లో ఉన్న నీరు మోటారు ఆన్ చేయగానే నీళ్ల ట్యాంకీలోకి వెళ్తుందని దీంతో త్రాగునీరు కలుషితం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యను గ్రామ కార్యదర్శి తో పాటు ఎంపీడీవో దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ పట్టించుకోలేదన్నారు.ఇప్పటికైనా వెంటనే రిపేర్ చేసి రానున్న ప్రమాదాన్ని అరికట్టాలని కోరారు.

# శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం బర్దిపూర్ లో మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మారాజు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం బర్దిపూర్ లో మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మారాజు కి బర్దిపూర్ వాస్తవ్యులు శ్రీమతి సంగీత శ్రీమతి పద్మమ్మ జూనా అక్కడ కు మహా మహామండలేస్వర్గ ఇంచుమించు దక్షిణ భారతదేశ నుంచి ఒక్కరే ఉన్నట్టు సమాచారం అంది ఆ యొక్క అరుదైన అవకాశం అప్పగారికి దొరకడం సంతోషమని శివశక్తి జిల్లా అధ్యక్షులు ఎంపీ శ్యామ్ రావు పాల్గొని మాట్లాడడం జరిగినది కార్యక్రమంలో నందిని మాత కి కూడా సన్మానించడం జరిగింది కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బి కృష్ణ నాగన్న పటేల్ మరియు వేద విద్యార్థులు వేదమంత్ర ఉత్సరణలతో పాల్గొనడం జరిగినది



# తెలుగు భాషను పరిరక్షించుకుంటూ అభివృద్ధి చేసుకుంసుకుందాం

మఠంపల్లి, ఫిబ్రవరి 20,(తెలంగాణ పత్రిక)ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా మఠంపల్లి స్పందన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు కర్ల శ్రీనివాస్ గురువారం మాట్లాడుతూ తెలుగు భాషను పరిరక్షించుకుంటూ అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారుతల్లి ఒడిలాంటి తెలుగు భాషను తరతరాలు సజీవంగా మాట్లాడుకునేటట్టు అందరూ ఆదరించాలని తెలిపారుప్రతి గ్రామంలో గ్రంథాలయాలను సక్రమంగా



పనిచేసేటట్టు చేసి తెలుగు సాహిత్యాన్ని పాఠకులందరికీ అందించి తెలుగు భాషను తరతరాలుగా అందరికీ అందించాలని గుర్తించుకునేటట్టు చేయాలని సుమధుర సుందర ఆణిముత్యం లాంటి తెలుగు భాషను అందరం కలిసి మక్కువ చూపి తెలుగు భాషను మాట్లాడుకుంటూ తెలుగు భాషను వెలిగించుకుందామని తెలిపారు.

# మీ వద్దకే వస్తా..వెల్డింగ్ పని చేస్తా..

**-పనిలో "సంచార" పదం అర్థం మార్చిన శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక)శ్రమైక జీవన సౌందర్యం అనే పదానికి అక్షర సత్యం లా నిలుస్తున్నారు కొంపెల్లి శ్రీనివాస్. సిరిసిల్ల పట్టణానికి చెందిన ఇతను ఒక సగటు కార్మికుడు. బ్రతుకుతెరువు కోసం సిరిసిల్ల మరమగ్గాలపై అతను చేయని పని అంటూ లేదు. శ్రమించే తత్వం కలిగిన శ్రీనివాస్, తన జీవన పోరాటంలో పనిని ఆయుధంగా ఆ పనిలో తనకంటూ ప్రత్యేకత కనబర చాలనుకున్నాడు. అందుకోసం వెల్డింగ్ పనిని వృత్తిగా మలుచుకున్నాడు. వెల్డింగ్ పని కోసం వెల్డింగ్ షాపుల వద్దకు పరుగు తీయాల్సిన అవసరం లేదంటూ... "కాల్" చేస్తే చాలు... మీ ఇంటికే వస్తా... అక్కడే వెల్డింగ్ పని చేసేస్తా!! అంటూ ఎంచక్కా పని పూర్తి చేసి వెళ్తున్నాడు .కాల్ చేయగానే చేతిలో బాక్సులతో సైకిల్ తో ఇంటి ముందు వాడతాడు వెళ్లి పని చేయించుకోవడం అంటే ఎంతో కష్టమైన నేటి రోజుల్లో , సంచార వృత్తి పనివాడుగా ఇంటి వద్దకే వచ్చి వెల్డింగ్ పని చేస్తూ అందరిని ఆకర్షిస్తున్నాడు. వెల్డింగ్ షాపుల్లో చెల్లించే దానికంటే తక్కువ ధరకు పని చేస్తూ జీవనోపాధి పొందుతున్న శ్రీనివాస్ అందరి అభిమానాన్ని చూరగొనడమే కాకుండా యూత్ కు సరికొత్త "ఐడియా"ల విషయంలో స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. సైకిల్ పై సిరిసిల్ల పట్టణ వీధుల్లో తిరుగుతూ వెల్డింగ్



పని విషయంలో ఆరా తీస్తూ ఇంటి వద్దకే వచ్చి పనిచేస్తుండడంతో అందరి దృష్టి అతనిపై పడుతుంది. తమ ఇంటి వద్దకే వచ్చి వెల్డింగ్ పని చేస్తున్న కష్టజీవి కొంపెల్లి శ్రీనివాసును చూస్తుంటే అపురూపంగా అనిపిస్తోందని పలువురు పేర్కొంటూ స్వయం కృషివలుడైన అతన్ని అభినందిస్తున్నారు. శ్రీనివాస్ను వెల్డింగ్ పని కోసం ఇంటికి పిలవాలనుకుంటున్నారా.. అయితే మీరు వెంటనే 9 55 36 37 363 కి కాల్ చేయండి.

# రెండో విడత దళిత బందులో గుర్తించాలి

కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి20మండలం చెందిన రెండో విడత దళిత బంధు లబ్ధిదారులు గురువారం హైదరాబాదుకు తరలి వెళ్లారు హైదరాబాదులో ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రి కేటీఆర్ లను కలసి తమ గోడును వినిపించుకున్నట్లు వారు పేర్కొన్నారు దళిత బంధు రెండో విడతలో తమను లబ్ధిదారుల జాబితాలో చేర్చాలని విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు కార్యక్రమంలో లబ్ధిదారులు శంకర్, ఓంకార్, గంగారెడ్డి ,వినోద్ రాకేష్ ఉన్నారు



# మృతదేహాలను మోసిన పోలీసులు...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20 బోధన్ మండలంపెగడపల్లిలో కరెంట్ షాక్ తో చనిపోయిన వారి మృతదేహాలను పోలీసులు రోడ్డు వరకు మోసుకు వచ్చారు. రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన గంగారాం, బాలమణి దంపతులు, వారి కుమారుడు కిషన్ పొలంలో కరెంట్ షాక్తో మృతి చెందిన విషయం తెలిసిందే. పొలం నుంచి రోడ్డు వరకు వారి మృతదేహాలను సీఐ విజయ్ బాబు, పోలీసులు మోసుకొచ్చారు.



# మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత ఎల్ ఆర్ ఎస్ ను అమలు చేస్తాం...

**-రాపోలు నవీన్ కుమార్**

నేరేడుచర్ల ( సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:-ఫిబ్రవరి 20గురువారం స్థానిక నేరేడుచర్ల లో హుజుర్నగర్ నియోజకవర్గ బి ఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ నాడు ప్రతిపక్షంలో ఉండగా %ూ=ూ% పై నేటి కాంగ్రెస్ మంత్రులు వాగినా వాగుడు అంతా ఇంత కాదు అని నో ఎల్ఆర్ఎస్- నో బీఆర్ఎస్,అని మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్క రూపాయి తీసుకోకుండా ఉచితంగా ఎల్ఆర్ఎస్ను అమలు చేస్తాం అని ఆ నాటి ప్రతిపక్ష నాయకులు నేడు అధికారం లో రాగానే వారి స్వరం మారిపోయిందిపేద ప్రజల రక్తాన్ని పీల్చాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ప్రజలు ఎవరు వీలైతే %ూ=ూ% ఫీజు కట్టమాకండి వారి మాటలనే వారికి గుర్తుకు తేవండి. అప్పుల భారాన్ని ఎల్ఆర్ఎస్ రూపంలో ప్రజల మీద వేస్తున్నారు నాటి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉచితం అని గగ్గోలు పెట్టిన నాయకులే



నేడు ఎల్ఆర్ఎస్ పేరుతో దోచుకోవడానికి, దాచుకోవడానికి ప్రజల దగ్గర చిల్లిగవ్వ లేకుండా చేయడానికి కొత్త నాటకానికి తెరలేపారు.. బిఆర్ఎస్ అయిపోయింది. ఎల్ఆర్ఎస్ అయిపోయింది. ఎంఆర్ఎస్ తెస్తడట. ఎంఆర్ఎస్ అంటే మ్యారేజ్ రెగ్యులరైజేషన్ స్కీం కూడా తీసుకొస్తుండేమో అని వ్యంగ్యంగా మాట్లాడిన వారే ప్రజలని మోసం చేసి దండుకోవాలని వాటిని డిల్లీ కి మూటలుగా పంపడానికి తెలంగాణ రాష్ట్రాన్ని ఏటీఎం గా చేసుకొని ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో ఖర్చుచేయడానికి %ూ=ూ% పేరుతో దోపిడికి తెరలేపారు అని అమలు కాని వాగ్దానాలు ఇచ్చి ఇప్పుడు మాత్రం మాయమాటలు చెప్పి కాలం వెళ్ళబుచ్చుతున్న కాంగ్రెస్ నాయకుల మీద ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైంది అని %దీ=ూ% నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ తెలిపారు.

# ఆలిండియా వాలీబాల్ టోర్నీ కీ ఎంపికైన పోస్టుమాన్ కాంపెల్లి సతీష్

వెల్గటూర్ ఫిబ్రవరి 20(తెలంగాణ పత్రిక )వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి గ్రామానికి చెందిన కాంపెల్లి సతీష్ హిమాచల్ ప్రదేశ్ లోని సిమ్లా లో ఈ నెల 24 నుండి 28 వరకు జరిగే ఆలిండియా పోస్టల్ వాలి బాల్ టార్నికి కాంపెల్లి సతీష్ ఎంపికయ్యాడు. సతీష్ చిన్ననాటి నుండి క్రీడాల్లో ముందుండేవాడు.స్కూల్లో చదువుకునేటప్పుడు మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిల్లో పలుమార్లు విజయాలు సాధించాడు. ప్రస్తుతం సతీష్ హైదరాబాద్ జీపిఓలో పోస్ట్ మాన్ విధులు నిర్వహిస్తున్నాడు.ప్రస్తుతం ఆలిండియా వాలీబాల్ కి ఎంపికైనందుకు పలువురు అభినందించారు.



# మానువాడ మల్లాపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ ప్రచారం...

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 20)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లిసత్యం,ఆదేశాలమేరకుపట్టభద్రులకాంగ్రెస్పార్టీఎమ్మెల్సీఅభ్యర్థిఊట్కూరినరేందర్రెడ్డి,కిమద్దతుగాబోయినిపల్లిమండలంలోనిమానువాడ,మల్లాపూర్,గ్రామంలో పట్టభద్రుల వద్దకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు ఊట్కూరి నరేందర్ రెడ్డి, కి వేసి గెలిపించగలరని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వేసిరెడ్డి దుర్గారెడ్డి, ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది కార్యక్రమంలో బోయినిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మండలఎస్సిసిఎల్ అధ్యక్షుడు లాగల దేవయ్య, యూత్ నాయకుడు బత్తిని శేఖర్,మండల మహిళా అధ్యక్షురాలు ఐరెడ్డి రాజలక్ష్మి,ఎలగందుల వేణు, తదితరులు పాల్గొన్నారు



# శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహంతి డాక్టర్ సిద్దేశ్వర

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20 శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి మహంతి డాక్టర్ సిద్వేషరానందగిరి మహా మండలేశ్వర్ కి శివాజీ సేన జహీరాబాద్ మాజీ ఎంపీ బీ బీ పాటిల్ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జైపాల్ రెడ్డి సమక్షంలో ఘనంగా సన్మానించడం జరిగినది మహారాజ్ గారు మాట్లాడుతూ హిందువులందరూ ఏకంగా ఉండాలని కులాలుగా విడగొట్టి మనకు అన్యాయం జరుగుతుందని గడప లోపలే కులం గడప బయట కులం చెప్పకూడదని హిందువులందరూ ఒక్కటిగా ఉండి సనాతన ధర్మాన్ని కాపాడవలసిన అవసరం ప్రతి ఒక్క కార్యకర్తపై ఉందని మన కర్తవ్యాన్ని తెలియజేశారు నాడు చత్రపతి శివాజీ తాను తన తల్లి చెప్పిన మార్గంలో నడిచి హిందూ ధర్మాన్ని నిలబెట్టాడని వందల సంవత్సరాలు ఇతరులు పరిపాలించిన గురువారం రోజు ఉదయం నుండి సముద్రంలో ప్రయాగ్రాజ్ లో మహా కుంభమేళలో కనిపించినంత జనం ఇక్కడ కనపడడం చాలా హర్షదాయకమని మన సంప్రదాయం చెక్కుచెదరలేదని 196 దేశాలలో ఒకే ఒక్క హిందూ మతం పాటిస్తున్న ఈ దేశం హిందూ



దేశంగా ప్రకటించాలని సాధుసంతులంతా ప్రయాగరాజులో సమావేశమై తీర్మానించారని కూడా తెలియజేశారు మహారాజ్ గారికి జహీరాబాద్ ప్రజలు రుణపడి ఉంటామని ఆయన ఇంత సమయం ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు

# పాఠశాల అభివృద్ధికి గ్రామస్తుల సహకారం..

**-అవసరం : విద్యాధికారి వెంకటేశ్వర్లు**

మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి, 20, (తెలంగాణ పత్రిక) మునగాల మండలం ముకుందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన కంప్యూటర్, ప్రింటర్ ను గురువారం మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మేడ్చల్ డీసీపీ నంద్యాల కోటిరెడ్డి సహకారంతో ముకుందాపురం గ్రామ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారు పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్ అందించినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు రవాణా సౌకర్యం ఆటో నీ ఏర్పాటు చేయడం, పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. పాఠశాల అభివృద్ధికి ఎంప్లాయిస్, గ్రామస్తుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు,



ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు హనుమంతరాజు, పందిరి బ్రాహ్మరెడ్డి, నర్రా ఎల్లా రెడ్డి, గ్రామస్తులు కోటిలింగం, అంజి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేపలు పడుతూ కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి..

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 20: ఆకేరువాగులో కరెంటుతో చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మేచరాజుపల్లి శివారు పడమటి గడ్డ తండా కు చెందిన జాటోతు రెడ్యా(27) అదే తండా కు చెందిన ధరంసోతు రెడ్యా,ధరంసోతు బీకు,గుగులోతు రాజు, గుగులోతు సోముల,గుగులోతు మోహన్, బాధావతు తిరుమలేష్, జాటోతు నరసింహ,జాటోతు నానులతో కలిసి మేచరాజు పల్లి శివారు ఆకేరువాగు లో కరెంటుతో చేపలు పట్టడానికి గురువారం వెళ్లారు. ఈ క్రమంలో రెడ్యా చేపలు పడుతుండగా కరెంటు సప్లై జరిగి విద్యుత్ షాక్ కు గురై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. వెంటనే తొర్రూర్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. మృతిని భార్య మమత ఫిర్యాదు మేరకుఎనిమిది మందిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు దాటుతున్న మహిళను ఢీ కొట్టిన కారు అక్కడికక్కడే మృతి



పెబ్బేరు ఫిబ్రవరి 20 ( తెలంగాణ పత్రిక): పెబ్బేరు మండల పరిధిలోరంగాపురం గ్రామంలో జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది రంగాపురం గ్రామానికి చెందిన బాపనపల్లి తిరుపతమ్మ భర్త బాల వెంకటయ్య వయసు 50 కులం ఎస్సీ బుధవారం రోజున ఫుల్గర్ చర్ల గ్రామంలో వారి బంధువులు శివ మాల వేయడంతో ఇరుముడి కార్యక్రమానికి వెళ్లి గురువారం నాడు తిరిగి రంగపురం గ్రామానికి వెళ్తున్న క్రమంలో రంగాపురం గ్రామంలో బస్సు దిగి రోడ్డు దాటుతుండగా ఎర్రవల్లి నుంచి వస్తున్న స్కార్పియో వాహనం TG-08 6813 అతివేగంగా వచ్చి ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో దిశానిర్దేశం





నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 20:– నిర్మల్ పట్టణంలో జరిగిన ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నేషనల్ జనరల్ సెక్రటరీ సునీల్ బన్సల్ మరియు రాష్ట్ర సంఘటన్ మంత్రి చంద్రశేఖర్ పాల్గొని రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు గోడెం నాగేష్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, నిర్మల్ శాసన సభ్యులు , బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య, జిల్లా అధ్యక్షులు, ఇంఛార్జిలు, సీనియర్ నాయకులు ,తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని కలిసిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 20:– గురువారం నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి ఎస్సీ వర్గీకరణలో మాలలకు జరిగిన అన్యాయంపై అసెంబ్లీలో చర్చ చేయాలని కోరడం జరిగింది. దానికి సానుకులంగా స్పందించిన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిగా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కోప్పుల రమేష్ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లులో 2011 జనాభా లెక్కల ప్రకారం వర్గీకరణ చేయడాన్ని మాల ఉపకులాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ప్రస్తుత ఎంపరికల్ డేటా తీసి దాని ప్రకారం సుప్రీం కోర్టు చెప్పిన విధంగా ముందుకు వెళ్ళాలి అని అన్నారు. జిల్లా కన్వీనర్ బత్తుల రంజిత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ బిల్లును వెనక్కి తీసుకోక పోతే కాంగ్రెస్ పార్టీని బొంద పెడతామని హెచ్చరించారు. ఉమ్మడి అదిలాబాద్ మాల సంఘం నాయకులు బెర దేవన్న, ముల్కల రాజేశ్వర్, పాశం రాఘవేందర్, మేదరి స్వామి, సింగరి అశోక్, నిర్మల్ జిల్లా కన్వీనర్ కుంటోళ్ళ వెంకట స్వామి, కో కన్వీనర్లు బొడ్డు లక్ష్మణ్, ఆకుల రమేష్, పులి అశోక్, కాంతం మురళీధర్, పురుషోత్తం, దేవాల మధు,మధస్తు భుమేశ్, శ్రీనివాస్, సాయ నున్న, నర్సన్న, రాజలింగం, సంపత్, రాజు, వినోద్, నవీన్, సుధీర్ లు పాల్గొన్నారు.



## రబీ 2023-24 సీఎంఆర్ మిల్లింగ్ ప్రక్రియ వచ్చే మార్చి 17 నాటికి పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక): జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రబి 2024- 25 ధాన్యం సేకరణ, 2023-24 సి.ఎం.ఆర్ మిల్లింగ్ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సత్య శారద పౌర సరఫరాల అధికారులు, సంస్థ మేనేజర్, మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2024 -25 రబి సీజన్లో. 2 లక్షల 10 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వస్తుందని అంచనా ఉందని, ధాన్యాన్ని సేకరించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 2023- 24 ఖరీఫ్ సీఎంఆర్ 100% వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు గోదాంలో ధాన్యం నిల్వలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. రైస్ మిల్లర్ల నుండి బ్యాంక్ గ్యారెంటీ పత్రాలను తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థనుండి సరఫరా అవుతున్న బియ్యం దుర్వినియోగం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇంకను బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వని మిల్లర్లు వెంటనే సమర్పించాలని అన్నారు. సీ ఎం ఆర్ బియ్యం డెలివరీ సమయంలో బఫ్ఫర్ గోడౌన్ ల వద్ద టెక్నికల్ అసిస్టెంట్ల కొరత వల్ల లారీలు ఆగుతున్నాయని, టెక్నీకల్ అసిస్టెంట్లను



కేటాయించాలని మిల్లర్లు కలెక్టర్ ను కొరగా, రాష్ట్ర పౌర సరఫరాల కమిషనర్ కు ప్రతిపాదనలు పంపడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ ఓ విజయలక్ష్మి, డిఎఓ అనురాధ, జిల్లా పౌర సరఫరాల అధికారి కిష్టయ్య , పౌరసరఫరాల సంస్థ మేనేజర్ సంధ్యారాణి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా కో–ఆపరేటివ్ అధికారి నీరజ, ఆర్డీఓ ఉమారాణి మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు, మిల్లర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు.






ఏటూర్ నాగారం ఫిబ్రవరి20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఎటునాగారం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల నందు గురువారం రోజున సైబర్ క్రైమ్ అవగాహన సదస్సును ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఇట్టి సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎటునాగారం ఎస్సై తాజుద్దీన్ వచ్చి విద్యార్థులకు నేటి సమాజంలోజరుగుతున్నటు వంటి సైబర్ మోసాల గురించి వివరించి ఈ మోసాల పట్ల తగు జాగ్రత్త గా ఉండాలని సూచించారు ఎవరైనా సైబర్ మోసాల వలలో చిక్కుకొని డబ్బులు కోల్పోయినట్లయితే వెంటనే 1930కు దయల్ చేయాలని సూచించారు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి శ్రీవాణి మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి సైబర్ మోసాలకు గురికాకుండా ఎస్సై చెప్పినట్లు సూచనలను జాగ్రత్తగా పాటించాలని తెలిపారు, ఆ తర్వాత ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ రాధికా మాట్లాడుతూ నిజ జీవితంలో తనకు జరిగినటువంటి సైబర్ మోసాలను విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థుల మోసపోకుండా ఉండాలని తెలిపారు, ఈ సమావేశానికి వచ్చిన ఏటూర్నాగారం ఎస్ఐ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఇట్టి సమావేశంలో కళాశాల బోధన , బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

రాజేంద్రనగర్ ప్రతినిధి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 20.. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్మున్సిపల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ శంకుస్థాపనలు చేశారు. వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లో గురువారం నాడు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో4 కోట్ల 23 లక్షలతోఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, సెంట్రల్ లైటింగ్ వైకుంఠధామము, శంషాబాద్ మున్సిపాలిటీలో కోత్వాల్ గూడ డంప్ యార్డ్ రోడ్డు పనులకు ఆయన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజల మధ్య కొనసాగిస్తూ మంచి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మంచి



చేకూరుస్తుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక): –ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. గురువారం రాయపోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007–08 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు సీతారాంపేటలోని ఆర్చిడ్ హీవెన్ రిసార్ట్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చదువు నేర్పిన గురువులు రామలింగం,పాండు,అంజయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులు ప్రేమ్ కుమార్,రేణుక,హరిప్రసాద్ మరణించడంతో వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనవ్రతం పాటించారు. అనంతరం చదువు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. విద్యార్థులు,పూర్వ విద్యార్థులు 18 సంవత్సరాలు తర్వాత కలుసుకోవడంతో వారి యొక్క ఆనందాన్నీ పంచుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎంతో సంతోషంతో ఈ యొక్క వేడుకను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గంభీరావుపేటలో పాడి రైతుల ఆందోళన రోడ్డుపై పాలు పారబోసి నిరసన వ్యక్తం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 20 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పాడి రైతులు ప్రధాన రహదారిపై ధర్నాను నిర్వహించి పాలను రోడ్డుపై పారబోసి నిరసన వ్యక్తం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ పాడి రైతుల నుండి పాలను ఇక్కడ నుండి కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో నడుస్తున్న వేములవాడ మండలం అగ్రహారం వద్ద ఉన్న మిల్క్ చిల్లింగ్ కేంద్రానికి ఇట్టి పాలను రోజు ఎగుమతి చేస్తారు కానీ ఈరోజు అట్టి మిల్క్ చిల్లింగ్ కేంద్రాన్ని సీజ్ చేయడంతో ఇక్కడ పాడి రైతుల యొక్క పాలను తీసుకోకపోవడంతో రైతులు ఆందోళన చేశారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాల లోనే అత్యధిక పాలను ఎగుమతి చేస్తున్న మా గంభీరావుపేట పాల ఎగుమతి ఆగిపోవడంతో ఇక్కడ పాలతో బ్రతికే చాలా కుటుంబాలు ఉన్నాయి ఈ పాలను తీసుకు కోకపోవడంతో వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని రోడ్డుపై పెద్ద ఎత్తున రైతులు ఆందోళన వ్యక్తం చేశారు అధికారులు వెంటనే పాడి రైతుల మనోవేదనను అర్థం చేసుకొని స్పందించి తమకు న్యాయం చేయాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని అధికారులను హెచ్చరించారు గంటకు పైగా రవాణా స్తంభించడంతో ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని పాడి రైతులను సముదాయించి ఆందోళనను విరమింప చేశారు



## తల్లి లాంటి తెలుగు భాషను ఆదరిద్దాం

### సాహిత్య కళా వేదిక అధ్యక్షుడు కర్ర శ్రీనివాస్





హుజూర్ నగర్ నియోజక వర్గం ,ఫిబ్రవరి 20:(తెలంగాణ పత్రిక ) తల్లి లాంటి తెలుగు భాషను అందరూ ఆదరించాలని స్పందన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు కర్ల శ్రీనివాస్ అన్నారు. ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని కర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుకు వెలుగునిద్దామని తెలుగు భాషను పరిరక్షించుకుంటూ అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు తల్లి ఒడిలాంటి తెలుగు భాషను తరతరాలు సజీవంగా మాట్లాడుకునేటట్టు అందరూ ఆదరించాలని ప్రతి గ్రామంలో గ్రంథాలయాలను సక్రమంగా పనిచేసేటట్టు చేసి తెలుగు సాహిత్యాన్ని తెలుగు భాషను పాఠకుల అందరికీ గుర్తించుకునేటట్టు చేయాలని సుమధుర సుందర ఆణిముత్యం లాంటి తెలుగు భాషను అందరం కలిసి మక్కువ చూపి తెలుగు భాషను మాట్లాడుకుంటూ తెలుగు భాషను వెలిగించుకుందామని తెలిపారు.

## ఐక్యమత్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు.: తోకల శ్రీనివాస్ రెడ్డి




రాజేంద్రనగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 20,తెలంగాణ పత్రిక.. టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవపల్లి పరిధిలోని భవాని, ఋషి కాలనీలో నిర్వహించిన టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ మూడో వార్షికోత్సవ కార్యక్రమంలో తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ ఇంత మంచి ఐక్యతతో కూడి మూడవ వార్షికో త్సవం జరుపుకుంటున్న టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులంద రికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఐక్యత ఉంటే ఏదైనా సాధించవచ్చు అని దానికి మీరే ఒక నిదర్శనంగ భావిస్తున్నానని,డివిజన్ పరిధిలోని మెకానిక్ ఐక్యతగా ఉండి ఏదైనా సాధించుకోవాలని తెలిపారు. అసోసియేషన్ కు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని బిజెపి పార్టీ అండగా ఉంటుందని కమిటీ సభ్యులకు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు పి సత్యనారాయణ, ఉపఅధ్యక్షులు నరసింహారావు, బొల్లా రామకృష్ణ, జి వినోద్ కుమార్, కృష్ణ,సంతోష్, మెకానిక్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం-ఎవరు అధైర్య పడొద్దు- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్







నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 20:– గురువారం పెంబి మండలం రాయదారిలో విద్యుత్ షాట్ సర్క్యూట్ వలన 6 నివాస గృహాలకు అగ్ని ప్రమాదం జరిగిందని తెలిపారు. ప్రమాద బాధితులకు భోజనం, రాత్రి బస ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ ఘటన సంబంధించి పూర్తి వివరాలు ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, బాధితులకు ఆర్థిక సహాయం, పునరావాసం, నూతన ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితులు ఆందోళన చెందవద్దని, అందరం అండగా ఉంటామని కలెక్టర్ తెలిపారు.

## కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తెమట్టెలు అందజేత

చిగురుమామిడి,ఫిబ్రవరి20 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి పాల ఉత్పత్తి దారుల సంస్థ సభ్యుడయిన మౌటం తిరుపతి(మౌటంపల్లి) కూతురు శ్రీజ వివాహానికి పుస్తెమట్టెలను గురువారం అందజేసినట్లు పాలకేంద్రం అధ్యక్షులు పిట్టల తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పిట్టల తిరుపతి,డైరెక్టర్లు–గండికోట చిన్నశ్రీనివాస్, బట్టు మల్లయ్య,శ్రీమూర్తి శ్రీనివాస్, పెసరి శ్రీనివాస్,పత్తేమ్ రమేష్,గందే రాజు,తాళ్లపల్లి సంపత్,కాశబోయిన రమేష్,ఎనగందుల శారద కార్యదర్శి మెడబోయిన శ్రీనివాస్,వెంకటేష్, గంగరాజు, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# తండ్రిలేని ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సహాయంతో అండగా నిలిచిన రెహమాన్ ఫౌండేషన్

## - వివాహానికి 10,000/- రూపాయలు కానుక అందజేత- నిరుపేదలకు సేవ చేయడమే రెహమాన్ ఫౌండేషన్ లక్ష్యం : జాటోత్ దవిత్ కుమార్



కొమురంభీమ్ ఆసిఫాబాద్ లింగాపూర్ ఫిబ్రవరి 20,తెలంగాణ పత్రిక :నిరుపేద ప్రజలకు సహాయం చేయడంలోనే సంతృప్తి ఉంటుందని లింగాపూర్ మండలం రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ అన్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గం లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద దంపతులు జాధవ్ సీతాబాయి కీ.శే. జాధవ్ మోహన్ కూమార్తే యాదేశ్వరి రాథోడ్ పవన్ కుమార్ వివాహానికి రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ సహకారంతో ఫౌండేషన్ సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ చేతుల మీదుగా ఆడబిడ్డ పెండ్లికి కానుకగా 10,000/- రూపాయలు పెద్దల సమక్షంలో గురువారం ఆడబిడ్డ తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ జంట కలకాలం ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో ఉంటూ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండాలని దీవించారు. నిరుపేద ఆడబిడ్డ వివాహ కార్యక్రమానికి సాయం చేయాలనే మానవతా దృక్పథంతో పెండ్లి కూతురు తల్లికి ఆర్థిక సాయం అందించడం జరిగిందని రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ తెలిపారు. ఆడపిల్లల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కాకుండా స్తోమత ఉన్న ప్రతి ఒక్కరు పేద కుటుంబాలకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు తన వంతు సహకారం అందించడం ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు జాధవ్ సుశీల్, జాధవ్ మారుతీ (పందు), జాధవ్ ప్రవీణ్, జాధవ్ నవీన్, చవాన్ కృష్ణ, వెంకటేష్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు ఉన్నారు.

# మహిళలు,రైతు రుణాలు,రాష్ట్ర కేంద్ర పథకాల రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ హనుమంత రావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 20:మహిళలు,రైతు రుణాలు మరియు రాష్ట్ర కేంద్ర పథకాల రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం రోజు మినీ మీటింగ్ హాల్ లో బ్యాంకర్ల తో 2024-25 డిసెంబర్ త్రైమాసిక డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు.యువత మరియు స్త్రీలకు ఉన్న ఉపాధి అవకాశాల పై వారికి అవగాహన కల్పించి అట్టి రంగాలలో వారి అభివృద్ధికి ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు బ్యాంక్ ప్రతినిధులకు సూచించారు.అన్ని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల బ్యాంకు లింకేజ్ రుణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల రుణాలను శీఘ్రంగా అందించాలని తెలిపారు బ్యాంకులకు నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమించాలని సంబంధిత బ్యాంకు అధికారులను ఆదేశించారు.సామాజిక,ఆర్థిక స్థిరత్వం సాధించడంలో మహిళల పాత్రను పెంపొందించేందుకు రుణాలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.రుణాలను ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత , వేగం అవసరమని స్పష్టం చేశారు. బ్యాంకులు, రుణగ్రహీతల మధ్య సమన్వయానికి ప్రాధాన్యం ఇచ్చి,అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని సూచించారు. రుణాల మంజూరులో సమస్యలు ఎదురవుతున్న చోట వాటిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత బ్యాంకులదేనని అన్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు ఈ ఏడాదిలో 614 .31 కోట్ల రుణ లక్ష్యానికి 523 .15 కోట్లు మంజూరు చేయడం జరిగింది.మెప్మా ఆధ్వర్యంలో 88 .14 కోట్ల రుణాలను మహిళకు అందచేయడం జరిగింది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సామాజిక ప్రయోజనాలను సాధించడానికి బ్యాంకుల సహకారం కీలకమని కలెక్టర్ స్పష్టంచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకర్లు అర్హులైన ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందించి ఆదుకోవాలని,పి.ఎం.ఇ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఇ. ఋణాలు లబ్దిదారులకు సకాలంలో అందించాలని సూచించారు. పాడి, మత్స్య పరిశ్రమలకు సంబంధించి లబ్దిదారులకు కిసాన్ క్రెడిట్ ఋణాలు సకాలంలో ఇవ్వాలని మరియు ఇంకా వారి అభివృద్ధికి ఎటువంటి ప్రణాళికలు అమలు చేస్తే బాగుంటుందో చెప్పాలని ఈ సందర్బంగా కలెక్టర్ గారు తెలిపారు.రిజర్వు బ్యాంకు సూచనల మేరకు నూరు శాతం ప్రజలకు డిజిటల్ సేవలు అందించేలా కృషి చేయాలని,దీనికి బ్యాంకులు ప్రజలకు తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 24 నుండి 28 వరకు జరిగే ఆర్థిక వారోత్సవాలు జరపవలసిందిగా ఆయన కోరారు .దీని ముఖ్య ఉద్దేశ్యం స్త్రీలకు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు మరియు వారి శ్రేయస్సు కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ నాబార్డ్ పొటెన్షియల్ లింక్డ్ ప్లాన్ (%ూూ%) 2025-26 పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సమావేశంలో గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణధికారి శోభా రాణి ,లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ,ఆర్‌బీఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ లక్ష్మి శ్రావ్య,నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వినయ్ కుమార్,ఈ డి ఎస్సీ కార్పొరేషన్ శ్యామ్ సుందర్,జిల్లా పరిశ్రమల అధికారి రవీందర్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు

# సీఎంఆర్ చెల్లించని రైస్ మిల్లులపై కఠిన చర్యలు

## అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 20: గురువారం ఆయన తన ఛాంబర్ లో సీఎంఆర్ ,బ్యాంకు గ్యారంటీ తదితర విషయాలపై పౌర సరఫరాల అధికారులు, రైస్ మిల్లుల సంఘం ప్రతినిధులతో సమీక్ష నిర్వ హించారు.2023- 24 రబికి సంబంధించి ఇంకా కొంతమంది రైస్ మిల్లర్లు 9000 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ ను చెల్లించాల్సి ఉందని, మార్చి 10 లోగా ఎట్టి పరిస్థితులలో సీఎంఆర్ ను చెల్లించాలని,లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.పలుమార్లు సీఎంఆర్ విషయంలో హెచ్చరించినప్పటికి సీఎంఆర్ చెల్లించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రైస్ మిల్లర్లు నిర్దేశించిన సమయంలో సీఎంఆర్ చెల్లించేలా పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దారులు సంబంధించిన రైస్ మిల్లులోనే ఉండి సిఎంఆర్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.బ్యాంకు గ్యారంటీలపై సమీక్షిస్తూ రైస్ మిల్లుల సంఘం ఇదివరకే ఇచ్చిన హామీ మేరకు బ్యాంకు గ్యారంటీని వెంటనే సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రానున్న సీజన్ సిఎంఆర్ కు సంసిద్ధం కావాలని తెలిపారు.జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,డిసిఓ పత్యా నాయక్, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, శ్రీనివాసులు తదితరులు హాజరయ్యారు.

# కోరుట్ల మున్సిపల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



కోరుట్ల తెలంగాణ పత్రిక,ఫిబ్రవరి 20 కోరుట్ల పట్టణ శివారులోని ఏసుకొని గుట్ట ప్రాంతంలో అక్రమంగా మట్టి తవ్వకాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ గురువారం రోజున కోరుట్ల పట్టణంలోని శివారులోని ఏసుకొని గుట్టని ఆర్డీవో జివాకర్ రెడ్డి తో కలసి పరిశీలించారు. అక్రమ మట్టి తవ్వకాలు ఉపయోగించిన జెసిబిని ఆ ప్రాంతంలో చూసి దానిని సీజ్ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మట్టి ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అక్రమ మట్టి రవాణా జరగకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని అన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కోసం ఏసుకొని గుట్ట ప్రాంతంలో 1254 సర్వే నెంబర్ లో ఉన్న 15 ఎకరాల ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా ఉండేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలోనీ పలు విభాగాలను సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన పలు రికార్డులు రిజిస్టర్లను ఇంటి పన్ను రికార్డులను పరిశీలించారు. 100% ఇంటి పన్ను సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బంది లేకుండా కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీవో జీవాకార్ రెడ్డి, ఎమ్మార్వో , మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజలింగమూర్తి హత్య వెనుక కుట్ర దారులు కేటీఆర్, గండ్ర వెంకట రమణారెడ్డిలే

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అకుతోట కుమారస్వామి



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి, 20 (తెలంగాణ,పత్రిక): గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు వ్యవహారంపై కోర్టులో న్యాయపోరాటం చేస్తున్న సామాజిక కార్యకర్త, మాజీ కౌన్సిలర్ భర్త నాగవెల్లి రాజలింగమూర్తి దారుణ హత్య కేసు వెనుక మాజీ మంత్రి కేటీఆర్, మాజీ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిలే ఉన్నారని మొగుళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి ఆరోపించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేటీఆర్ అండతోనే మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అనుచరులు హరిబాబు, సంజీవ్, రవి తదితరులు కలిసి ఈ హత్య చేశారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నప్పటికీ..నేనేం తప్పు చేయలేదని గండ్ర వెంకటరమణారెడ్డి పలికే నీతులు ప్రజానీకం అసహ్యించుకుంటున్నారన్నారు. రాజలింగమూర్తి హత్య అత్యంత దారుణమైనదిగా ఆయన అభివర్ణించారు. గండ్ర వెంకటరమణారెడ్డికి ఆస్తులు ఎన్ని ఉన్నా..న్యాయపరంగా పోరాడాలే తప్ప..ఒక్క బీసీ నేతను హత్య చేయడం అత్యంత దారుణమన్నారు. ఈ హత్య ఉదాంతాన్ని బీసీ సమాజమంతా గ్రహించి..అధికారం కోసం బీసీలను హతమార్చిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి భరతం పట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ



గరిడేపల్లి,ఫిబ్రవరి 20(తెలంగాణ పత్రిక):గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆస్పత్రిలోని ఫార్మసీ, ప్రాథమిక పరీక్ష గది,ఓపి విభాగం పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేసి రిజిస్టర్ లో సంతకం చేసిన ప్రకారం వైద్యులు,సిబ్బంది ఉన్నారా,లేదా అని చూశారు. ఆస్పత్రిలో వైద్యసేవల కోసం వచ్చిన గర్భిణీలతో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు.అనంతరం గారకుంటతండా గ్రామంలో నిర్వహించిన నిక్షయ శివర్ క్యాంప్ ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలు నుండి దగ్గు,జ్వరం, మరియు బరువు తగ్గిపోవడం, రాత్రిపూట జ్వరంతో కూడిన చెమట పట్టడం,దగ్గినప్పుడు రక్తం పడటం,ఆయాసం ఉన్న ప్రతి ఒక్కరు ఈ వంద రోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలన్నారు.టీ.బీ రహిత సమాజం నిర్మించడంలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలన్నారు.టి.బి అనుమానిత లక్షణాలు ఉన్న వారందరికీ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు ఈ రోజు 51 మందికి తెమడ పరీక్ష,13 మందికి ఎక్స్ రే కొరకు ఏరియా హాస్పిటల్ హుజూర్ నగర్ కు రిఫర్ చేయడం జరిగిందన్నారు. హెచ్.ఐ.వి, బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.రేపు ఈ కార్యక్రమం కాల్వపల్లి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున చుట్టుపక్కల గ్రామాల వారు ఈ క్యాంపును వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.నరేష్, S.O వీరయ్య,టీ.బీ నోడల్ సూపర్వైజర్ అంజయ్య గౌడ్,mlhp s అశోక్,సాయి ఎంపీహెచ్ఏ శ్రీనివాస్,ల్యాబ్ టెక్నీషియన్ ఉపేందర్,గ్రామ కార్యదర్శి రమ్య,ఎస్ టిఎస్ మమత Anms విజయ, కవిత,ఐసిటిసి కౌన్సిలర్ విజయ్ కుమార్,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్, హరీష్ రావుల పాసుపోర్టులు సీజ్ చేయాలి.

## - రాజలింగమూర్తి హత్య వెనుక కెసిఆర్ హరీష్ రావుల



చిన్నకోడూరు, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక):రాజలింగమూర్తి హత్యకు కారణమైన కేసిఆర్, హరీష్ రావు పాస్ పోర్టులు ప్రభుత్వం వెంటనే సీజ్ చేయాలని వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు అంకర్ మధు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు మిట్టపల్లి కానుకరాజు, మండల ఓబీసీ స్థాన కార్యదర్శి కరుణాకర్ లతో కలిసి మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ హరీష్ రావులు అవినీతికి పాల్పడుతున్నారని భూపాలపల్లి జిల్లాకు చెందిన వ్యక్తి రాజలింగం గతంలో కోర్టులో కేసు వెయ్యటం జరిగిందని తెలిపారు. ఈరోజు హైకోర్టు లో విచారణ ఉన్నందున బుధవారం సాయంత్రం సమయంలో రాజలింగంను గుర్తు తెలియని వ్యక్తులు కత్తులతో అతి దారుణంగా హత్య చేయటం జరిగిందని... దాని వెనుక కెసిఆర్, హరీష్ రావు ఉన్నారని ఆరోపించారు. కోర్టులో విచారణ జరిగితే కెసిఆర్, హరీష్ రావులు చేసిన అవినీతి బయటకి వసుంది అనే భయంతోనే కావాలనే కెసిఆర్ హరీష్ లు పక్క ప్రణాళికతో రాజలింగంను హత్య చేయటం జరిగింది అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఇట్టి విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగా విచారణ పూర్తి చేసి సామాజికంగా సమస్యల మీద పోరాటం చేసే వ్యక్తులకు నమ్మకం కలిగించాలని ప్రభుత్వన్ని కోరారు. హరీష్ రావును పాపం అని వదిలి పెట్టొద్దు... ప్రజా సమస్యల మీద పోరాటం చేసే వారిని అందరిని విపరీతంగా మానసికంగా ఇబ్బందులకు గురిచేయంటం చాలా మంది చావులకు హరీష్ రావు కారణం అని అన్నారు.

# నిధులున్నా పైవంతెన నిర్మాణంలో నిర్లక్ష్యం



వేములవాడ: అధికారుల అలసత్వం, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వెరసి నిధులున్నా వంతెన నిర్మాణం భూమిపూజకే పరిమితమైంది. వేములవాడ పట్టణంలోని మల్లారం రోడ్డులో కట్టుకాలువ వద్ద ఏటా భారీ వర్షాలకు వరద ప్రవాహం కారణంగా ఈ ప్రాంత గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో కాలువపై పైవంతెన నిర్మాణానికి ప్రతిపాదన చేశారు. దాదాపు రూ.2.5 కోట్లు మంజూరు కాగా అప్పటి ఎమ్మెల్యే సీహెచ్.రమేశ్‌బాబు దాదాపు ఏడాదిన్నర క్రితం భూమిపూజ చేశారు. దీంతో వంతెన నిర్మాణం పూర్తయి తమ కష్టాలు తీరుతాయని ఈ ప్రాంత గ్రామాల ప్రజలు ఆశ పడ్డారు. అయితే పనులు మొదలు కాకపోవడంతో ఈ ప్రాంతీయుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతుంది. వాగు పారితే రాకపోకలు బంద్ వేములవాడ పట్టణ శివారు మల్లారం రోడ్డులోని కట్టుకాలువ వర్షాకాలంలో ఉద్ధృతంగా పారితే ఈ ప్రాంతం వైపు రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఏటా వర్షాకాలంలో ఇదే తంతు జరుగుతున్నా అధికారులు పనులు మొదలు పెట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. భారీ వర్షం కురిస్తే భీమేశ్వరకాలువ నీటితో పాటు వ్యవసాయ క్షేత్రాల నుంచి నీరు భారీగా దీంతో ఈ కల్వర్టు వద్ద వరద ప్రవాహం వల్ల రవాణా స్తంభించిపోతుంది. కల్వర్టు అవతలి వైపు ఉన్న జయవరం, మల్లారం, హన్మాజీపేట, బొల్లారం, లింగంపల్లి, గ్రామాలతో పాటు కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి వైపు వెళ్లే గ్రామాల ప్రజలు, మరోవైపు చందుర్తి మండలం లోని ఎన్గల్, బండపల్లి వైపు వెళ్లే గ్రామాలకు రాకపోకలు నిలిచి పోతున్నాయి.

## డ్రంకన్ డ్రైవ్లో ఒకరికి జైలుశిక్ష

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20బోధన్ పట్టణంలో మద్యంతాగి వాహనం నడిపిన కేసులో ఒకరికి జైలుశిక్ష విధించినట్లు సీఐ వెంకటనారాయణ తెలిపారు. స్థానిక శంకర్ నగర్ చెందిన షేక్ హుస్సేన్ డ్రంకన్ డ్రైవ్లో పట్టుబడగా, గురువారం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుటు హాజరు పర్చినట్లు పేర్కొన్నారు. దీంతో నిందితుడికి ఒకరోజు జైలుశిక్ష విధించినట్లు ఆయన వెల్లడించారు.



# ప్రభుత్వ'భూమి'ని కబ్జా నుంచి కాపాడాలి..

## స్మశాన వాటిక కట్టించి అప్పగించాలి.. అడిషనల్ కలెక్టర్ ను కోరిన"చిన్న ముప్పారం" గ్రామస్తులు



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 20: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం లోని ప్రభుత్వ భూమిని కబ్జాకు పాల్పడే వారి నుంచి కాపాడాలని కోరుతూ అడిషనల్ కలెక్టర్ వీరబ్రహ్మేంద్రచారి కి ఆ గ్రామస్తుల తోపాటు యాదవ సంఘం సభ్యులు గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామం నుంచి రాజుల కొత్తపల్లి కి వెళ్లే దారి దోనమండ ఏరియా సమీపంలోని ప్రభుత్వ భూమిలో గత కొన్ని సంవత్సరాల క్రితం స్థానికేతరులైన వడ్డెర కులస్తులు చుట్టుపక్కల ప్రాంతాలలో తాత్కాలికంగా పనులు చేసుకోవడానికి వచ్చారు.ఉండడానికి చిన్న గుడారాలు వేసుకొని వారి పనులు పూర్తిగా గానే వెళ్లిపోయారు.ప్రస్తుతం భూముల విలువ పెరగడంతో సంబంధిత ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవాలనే దురుద్దేశంతో తిరిగి వచ్చి ఆ భూమిని జెసిబి యంత్రాలతో చదును చేయడానికి ప్రయత్నం చేయడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. కాగా ఆ భూమిని గ్రామ యాదవులు పూర్వం నుంచి స్మశాన వాటిక గా వాడుకుంటున్నారు. అక్రమంగా ఆక్రమించుకోవాలని చూసే వారిపై చర్యలు తీసుకొని భూమిని స్వాధీనం చేసుకొని స్మశాన వాటిక కట్టించి తమకు అప్పగించాలని అదనపు కలెక్టర్ ను కోరినట్లు వారు తెలిపారు.

## స్క్రీనింగ్ చేసి వ్యాధి నిర్ధారణ పై

# తగు చికిత్సలు అందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు



వరంగల్ జిల్లా ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ అనుమతితో వరంగల్ జిల్లాలో 30 సంవత్సరాల పైబడిన వారికి నేటి నుండి మార్చి 31 వరకు సంక్రమిత అసంక్రమిత వ్యాధులకు స్క్రీనింగ్ చేసి వ్యాధి నిర్ధారణ చేసిన తగు చికిత్సలు అందించాలని ఆదేశించినారు .నేడు హైపర్ టెన్షన్ కొరకు 3982 స్క్రీనింగ్ చేయగా 20 మందికి వ్యాధి నిర్ధారణ అయినట్లు 3701 మందికి మధుమేహం కొరకు స్క్రీనింగ్ చేయ గా 14 మందికి వ్యాధి నిర్ధారణ అయినట్లు తెలిపినారు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు కూడా పరీక్షలు నిర్వహిస్తున్నారు ఈ ప్రక్రియ మార్చి 31 వరకు జరుగునని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలిపినారు. వరంగల్ జిల్లాలో 100 శాతం పూర్తి చేయడానికి ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు, పల్లె దావకాన వైద్యాధికారులు, పట్టణ దావకాన వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్స్ ఈ కార్యక్రమం పై పర్యవేక్షణ చేస్తూ జిల్లాలో 30 సంవత్సరాల పైబడిన వారి అందరిని స్క్రీనింగ్ చేస్తున్నారు కాబట్టి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితంగా పరీక్షలు చేసుకొని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీందర్ ఎన్సిడి కోఆర్డినేటర్ ప్రకా ష్ రెడ్డి ఈ కార్యక్రమం పర్యవేక్షిస్తున్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో

# ముందుండాలి-కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 20:- గురువారం కేజీబీవీ లక్ష్మణచందా పాఠశాలలో జిల్లా విద్యాశాఖ సహకారంతో ధర్మసేవ చారిటబుల్ ట్రస్ట్ ధీర పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి బాలశక్తి నూతన ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి, జిల్లాలోని 57 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బాలశక్తి కార్యక్రమం ద్వారా ఆర్థిక అక్షరాస్యత, ఆరోగ్యం, నైపుణ్యాల పెంపు, క్షేత్ర పర్యటనలు వంటి అంశాలపై విద్యార్థినులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. బాలశక్తి కార్యక్రమాన్ని మరింత పటిష్టం చేయడానికి, అదనంగా ధర్మసేవ ధీర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సారధ్యంలో ధ్యానం, యోగ, నైతిక విలువలతో కూడిన విద్య, ఆటలు, మార్షల్ ఆర్ట్స్ వం టివి జోడిస్తూ, విద్యార్థులను అన్ని అంశాల్లో పరిపుష్టం చేయడం జరుగుతుందని అన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని, ప్రతీ విద్యార్థిని ఉద్యోగం సాధించాకనే, తమ పెళ్లి గురించి ఆలోచించాలని, ఆలోచిస్తామని విద్యార్థినులు అందరిచేత ప్రతిజ్ఞ తీసుకున్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు కలెక్టర్ పాఠాలు బోధించారు. లెక్కలను చేయించి జవాబులు రాబట్టారు. అంతకుముందు కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారి



పి.రామారావు, ధర్మసేవ చారిటబుల్ ట్రస్ట్ ధీర పౌండేషన్ ప్రతినిధి నిశాంత్ రెడ్డి, తహసీల్దార్ జానకి, ఎంపిడిఓ రాధా, విద్యాశాఖ అధికారులు పద్మ, యన్ ప్రవీణ్ కుమార్, వినోద్ కుమార్, కేజీబీవీ ప్రత్యేక అధికారిణి నవిత, ప్రత్యేక అధికారినులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణపై

# అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

### అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.



వరంగల్ జిల్లా ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక) కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గురువారం అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి రవిందర్ లతో కలిసి మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో మత్తు పదార్థాల నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జిల్లాలోని 16 పీఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలు రచించాలని, అవగాహన, చైతన్యం కల్పించడం వల్ల సమాజంలో మార్పును తీసుకు రావచ్చునని అన్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో మత్తు పదార్థాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు గురించి, ఇప్పటివరకు ఎన్ని కేసులు నమోదయ్యాయనే వివరాలను పోలీసు, ఎక్సైజ్, టిఎస్ న్యాబ్, అటవీ, జీఆర్పీ పోలీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి రవీందర్ మాట్లాడుతూ ప్రతి నెల నార్కోటిక్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మత్తు పదార్థాల కు సంబంధించిన సమాచారాన్ని డయల్ 100, సమీప పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, డీఎంహెచ్వో డాక్టర్ సాంబశివరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చందర్, ఎఫ్ ఆర్ ఓ సందీప్, నార్కోటిక్స్ డిఎస్పీ సైదులు, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ అరవింద్ కుమార్, టీఎస్ న్యాబ్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీని డీలర్లు పారదర్శకంగా నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి-20:- గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పంపిణి పై పౌరసరఫరాల శాఖ అధికారులు, డీలర్లతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారదర్శకంగా ప్రజా పంపిణి ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. లబ్దిదారులకు రేషన్ బియ్యం, నాణ్యమైన సరుకులు అందించాలని, రేషన్ షాప్ డీలర్లు సరుకులను సక్రమంగా లబ్ధిదారులకు అందించడంలో పారదర్శకత పాటించాలన్నారు. జిల్లా నుండి ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందని గుర్తించడం జరిగిందని, బియ్యం అక్రమ రవాణా, రీసైక్లింగ్ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతినెలా ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన సమయంలోగా పంపిణి ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. రేషన్ షాపులలో సరుకు నిల్వ, వివరాలకు సంబందించిన రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్దంగా పనిచేసే వారిపై కేసులు నమోదు చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం గోపాల్, అధికారులు, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ

# ఎన్నికల సమావేశంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20 కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సంధర్భంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం లోని పాటీదర్ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రైవేట్ ఉపాధ్యాయ మరియు పట్టభద్రులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అబద్ధపు 6 గ్యారంటీలు మరియు 420 హామీలతో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తా అన్న నిరుద్యోగ భృతి 3000 రూపాయలు మరియు 1 లక్ష ఉద్యోగాలు ఇవ్వకపోగా ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అదనంగా ఇచ్చిన హామీలో భాగంగా నిరుద్యోగ భృతిని 3000 రూపాయల నుండి నుండి 4000 వేల రూపాయలకు పెంచుతామని మరియు 1 లక్ష ఉద్యోగాలను 2 లక్షలకు పెంచి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి కార్యాచరణ చేయలేదని మండిపడ్డారు. విద్యార్థులకు ఫ్రీ స్కూటీలు ఇస్తా అని ఇవ్వకపోగా, చదువుకునే విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్ కూడా అమలు కాక విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారని, 317 జీవో విషయంలో ప్రభుత్వ ఉద్యోగులు విసిగిపోయారని, ఇలా పలు రకాల సమస్యలు ఉన్నాయని, వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ప్రశ్నించే గొంతుకలై సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని నిలదీయడానికి పట్టబదుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ని మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ , బీజేపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి , టీచర్స్ ఎన్నికల ఇంచార్జ్ శ్రీనివాస్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు కొండ ఆశన్న , బిజెపి జిల్లా టీచర్స్ సెల్ కన్వీనర్ రణదీష్ , ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# లింగంపేటలో కోళ్ల మృత్యువాత

### చందుర్తి మండలంలో కలకలం





చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. ఫిబ్రవరి 20. చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో రమేష్ రావు అనే రైతు 14 ఏళ్లుగా కోళ్ల ఫారం తో జీవనోపాధి పొందుతున్నాడు. రమేష్ రావు కు చెందిన కోళ్లు వారం క్రితం ఫామ్‌లో మూడు రోజుల వ్యవధిలో 2500 కోళ్లు మృత్యువాత పడ్డాయి. వారం రోజుల క్రితం రైతు రమేష్ రావు రోజు మాదిరిగానే కోళ్ల ఫారం కు వెళ్లి చూడగా వందల సంఖ్యలో కోళ్లు మృతి చెంది కనిపించాయి. దీంతో వాటిని ట్రాక్టర్ లో తీసుకెళ్లి గ్రామానికి దూరంగా పడేసినట్లు వారు పేర్కొన్నారు. 35 రోజుల వ్యవధిలో కోళు మొత్తం మృతి చెందడంతో నాలుగు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు. మండలంలోని ఇతర గ్రామంలో కూడా కొన్ని కోళ్ల ఫామ్ లో కూడా కోళ్లు మృతి చెందినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. భారీ స్థాయిలో కోళ్లు చనిపోతుండడంతో ఇవి బర్డ్ ఫ్లూ కారణంగా చనిపోతున్నట్లు భావిస్తున్నారు.లింగంపేటలో భారీ స్థాయిలో కోళ్లు మరణించడం స్థానిక రైతులకు ఆర్థికంగా తీవ్రమైన నష్టం కలిగించింది. ఇది బర్డ్ ఫ్లూ లేదా వేరే ఏదైనా వ్యాధి వల్ల జరిగిందా అనే విషయాన్ని స్పష్టంగా నిర్ధారించుకోవడానికి అధికారుల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

# మిల్లర్ల సీఎంఆర్ మాయాజాలం!



జనగామ:రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని బియ్యంగా మార్చి తిరిగి అప్పగించేందుకు ప్రతి ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లలో ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా రైస్‌మిల్లులకు ధాన్యాన్ని సరఫరా చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇచ్చిన ధాన్యాన్ని కస్టం మిల్లింగ్ రైస్(సీఎంఆర్) కింద తిరిగి మిల్లర్లు బియ్యాన్ని పౌరసరఫరాల శాఖకు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ క్రమంలో గత, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో కూడా మిల్లర్లు అప్పగించే విషయంలో అవకతవకలకు పాల్పడుతున్నారు. జిల్లా కలెక్టర్ నుంచి మొదలుకొని రెవెన్యూ అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు నిత్యం సమీక్షిస్తూ సీఎంఆర్ గడువులోగా ఇవ్వాలనే నిబంధనలు విధిస్తున్నా పలు మిల్లుల యజమానులు ఇదేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా గత వానాకాలంలో సీఎంఆర్ ధాన్యం మిల్లర్లకు ఇచ్చిన లక్ష్యాన్ని ఇంకా పూర్తి చేయలేదు. జిల్లా వ్యాప్తంగా 54 రైస్‌మిల్లులకు సీఎంఆర్ ధాన్యాన్ని ప్రభుత్వం కేటాయించింది. అయితే రబీ సీజన్ ప్రారంభం అయినా కూడా గత వానాకాలం సీజన్‌లో ఇచ్చిన ధాన్యం కేవలం సగం మాత్రమే మిల్లర్లు సరఫరా చేయడంతో అధికార వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా, చలనం కనిపించడం లేదు. జిల్లా వ్యాప్తంగా ఖిలాషాపూర్, స్టేషన్‌ఘన్‌పూర్, శివునిపల్లి, ఓబుల్‌కేశ్వాపూర్, జఫర్‌గఢ్, కంచనపల్లి, కన్నెబోయినగూడెం, కుందారం తదితర ప్రాంతాల్లోని పలు రైస్‌మిల్లులు పెద్ద ఎత్తున బియ్యాన్ని సరఫరా చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని పౌరసరఫరాల శాఖ అధికారుల తనిఖీల్లో వెల్లడైంది. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున సీఎంఆర్ బియ్యం పెండింగ్‌లో ఉంచే రైస్‌మిల్లర్లు ఒక సీజన్‌లో తమకు సరఫరా చేసిన ధాన్యాన్ని సొంత అవసరాలకు వినియోగించుకుంటూ అక్రమాలకు తెరదీస్తున్నారు. మరో సీజన్ ధాన్యం సరఫరా అయ్యే వరకు తిరిగి అదే రీతిన మొదటి సీజన్ పెండింగ్‌లో ఉంచుకుంటూ ప్రభుత్వానికి నత్తనడకన పంపిణీ చేస్తున్నారు. ఈ లెక్కన ఓ సీజన్ ధాన్యం మొత్తం ప్రతి ఏడాది మిల్లర్ల వద్దనే ఉంటున్నట్లు అధికారుల విచారణలో తేలింది. దీనికి తాజా ఉదాహరణ దేవరుప్పుల మండల పరిధిలోని ఓ మిల్లులో రూ.5.67కోట్ల విలువైన సీఎంఆర్ ధాన్యం మాయమైనట్లు అధికారుల తనిఖీలో వెలుగు చూడటమే. దీంతో సదరు మిల్లు యజమానిపై అధికారులు క్రిమినల్ కేసు నమోదు చేసి ఆస్తులు జప్తునకు నిర్ణయించారు. దశాబ్దాలుగా ప్రభుత్వ ధాన్యాన్ని భారీగా కొల్లగొడుతూ, రొటేషన్ దందా సాగిస్తున్న వారిపై అధికార యంత్రాంగం ప్రత్యేక కఠిన చర్యలు చేపట్టాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఏ సీజన్‌లో సరఫరా చేసే ప్రక్రియ ఆ సమయంలోనే ముగిసేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ప్రజల అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా దీర్ఘకాలంగా సీఎంఆర్ పెండింగ్‌లో ఉన్న రైస్‌మిల్లులపై కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీలు జరిపి, రికవరీ చేయబోతున్నాం. గడువులోగా ఇవ్వాలని మిల్లర్లకు

# అద్దె భారం.. భవనాలకు తాళం



కరీమాబాద్ : వరంగల్ ఉర్సుగుట్ట డీకే నగర్ పక్కనున్న జ్యోతిబా పులే గురు కుల పాఠశాల/కళాశాలభవనానికి యాజమాని తాళం వేయడంతో బయటే ఉండిపోయిన అధ్యాపకులు తమకు రావాల్సిన భవనాల అద్దెలు చెల్లించాలని ప్రభుత్వానికి ఎన్నిమార్లు విజ్ఞప్తి చేసినా స్పందించకపోవడంతో జిల్లాలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకుల భవనాలకు యజమానులు తాళాలు వేశారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ గురుకుల విద్యాలయ ప్రైవేటు భవన యాజమాన్య సంఘం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఉదయం 7 గంటలకే వరంగల్ ఉర్సుగుట్ట డీకేనగర్ పక్కనున్న మహాత్మా జ్యోతిబా పులే గురుకుల పాఠశాల/కళాశాల భవనానికి సంఘం రాష్ట్ర కార్యదర్శి బండి కుమారస్వామి తాళం వేశారు. దీంతో సుమారు 60 మందికి పైగా ఉన్న అధ్యాపకులు భవనం గేటు ముందే నిలబడిపోయారు. ప్రిన్సిపల్ అంజిరెడ్డి భవన యజమాని కుమారస్వామితో మాట్లాడినా.. ఆయన గేటు తాళం తీయలేదు. రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ గురుకుల సంస్థ కార్యదర్శి సైదులు భవన యజమాని కుమారస్వామితో ఫోన్‌లో మాట్లాడారు. అద్దె బకాయిలు చెల్లించడానికి దస్త్రాలు పంపించామని 10 రోజుల్లో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. దీంతో సుమారు గంట తర్వాత గేటుతాళం తీశారు. దీంతో అప్పటి వరకు బయటే ఉండిపోయిన ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ గురుకులంలోకి వెళ్లారు. దసరా సెలవులకు వెళ్లిన విద్యార్థులు ఎవరూ రాకపోవడంతో ఇబ్బంది కలగలేదు. ఈ సందర్భంగా గురుకుల కళాశాల ప్రిన్సిపల్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. భవనయజమానితో చర్చించాక సమస్య పరిష్కారమైందన్నారు. నేటి నుంచి యథావిధిగా తరగతులు సాగుతు న్నాయని వివరించారు. దుగ్గొండి మండలానికి సంబం ధించిన సాంఘిక సంక్షేమ బాలికలవసతి గృహం అద్దె భవనంలో కొనసాగుతోంది.

# విద్యుత్తు మీటరు.. గిర్రున తిరిగితే అంతే!

గుంతకలు: ఒకరిద్దరు కాదు వేలాదిమంది విద్యుత్తు వినియోగదారుల తిప్పలివి. విద్యుత్తు మీటర్ల పని తీరును పరిశీలించే కంప్యూటర్లు మూలకు చేరి ఏడాది గడచినా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. ఫలితంగా వివిధ ప్రాంతాలకు చెందిన వేలాదిమంది విద్యుత్తు వినియోగదారులు వారి మీటర్లను తీసుకుని 120 కి.మీ.ల దూరంలో ఉన్న అనంతపురానికి వెళ్లాల్సి వస్తోంది. దీనికి కొందరు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. మీటర్ల పనితీరును సరిచూసే కేంద్రాన్ని ప్రభుత్వం 58 ఏళ్ల కిందట గుంతకల్లులో ఏర్పాటు చేసింది. మీటర్లు పని చేయడం లేదని భావించినా, ఎక్కువ రీడింగ్ వస్తోందని వినియోగదారులకు అనుమానం ఉన్నా అలాంటి వాటిని కంప్యూటర్ కేంద్రంలో పరిశీలించి వాటి పనితీరును తెలుసుకుంటారు. విద్యుత్తు మీటర్ల పరిశీలన కేంద్ర పరిధిలో మూడు డివిజన్‌లు ఉన్నాయి. తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ, వజ్రకరూరు, విడపనకల్లు, రాయదుర్గం, కల్యాణదుర్గం, పెద్దపప్పూరు, పుట్లూరు, ఎల్లనూరు, పెద్దవడుగూరు, యాడికి, కణేకల్ తదితర ప్రాంతాలు ఈ కేంద్ర పరిధిలో ఉన్నాయి. దాదాపు 7 లక్షలకు పైన విద్యుత్తు వినియోగదారులు ఉన్నారు. నిత్యం వినియోగదారులు సుమారు 30 నుంచి 60 మంది వరకు విద్యుత్తు మీటర్లు సక్రమంగా పని చేయడలేదని కేంద్రానికి తీసుకొస్తున్నారు. వాటి పనితీరు పరీక్షించాక సరిగా పనిచేయకపోతే వేరే మీటర్లను అందిస్తారు. ఏడాది నుంచి కేంద్రం పనితీరు బంద్ కావడంతో వినియోగదారులు అనంతపు రానికి అతి కష్టంగా వెళ్లాల్సి వస్తోంది. కేంద్రంలోని కంప్యూటర్లు పని చేయకపోవడంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కొత్త కంప్యూటర్లు గుంతకల్లు కేంద్రానికి మంజూరు అయితే జిల్లా అధికారులు వాటిని ఇతర ప్రాంతానికి తరలించడంతో వినియోగదారులు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే పని చేయని కంప్యూటర్లకు మరమ్మతులు చేయడంకానీ, కొత్త వాటిని సమకూర్చడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు. సంబంధిత అధికారులను వివరణ కోరగా ప్రస్తుతం కంప్యూటర్లు పనిచేయడం లేదు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో సమావేశమైన

## వివిధ కాలనీల ప్రజాప్రతినిధులు



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 20,తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను గురువారం నాడుసంతోష్ ఇన్‌ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.వి. సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ (మణికొండ) రామకృష్ణా రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎం.వి. సుబ్బారెడ్డి–శ్రీ వెంకటేశ్వర కాలనీ వైస్ ప్రెసిడెంట్, కె. రవీందర్ రెడ్డి – పయనీర్ కాలనీ ప్రెసిడెంట్, కుమార్–డైరెక్టర్ మార్కెటింగ్ కమిటీ నార్సింగి, ఇతర కౌన్సెలర్‌లు అధికారిక సమావేశం కోసం ఆయన నివాసంలో కలిశారు.సమావేశంలో అభివృద్ధి కార్యక్రమాలు, రోడ్ల విస్తరణ, మౌలిక సదుపాయాల మెరుగుదల, నివాస కాలనీలకు సంబంధించిన సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే శ్రీ ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేను కలిసిన నాయకులు మీడియాతో మాట్లాడుతూ మండలానికి సంబంధించి కొనసాగుతున్న సమస్యలు, భవిష్యత్తు ప్రణాళికలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. సమావేశంలో వివిధ కాలనీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి...

## - కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు
## - ముధోల్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ వచ్చేలా కృషి చేస్తా
## - నారాయణ రావు పటేల్





భైంసా (లోకేశ్వరం) ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక): త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం భైంసాలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి భోస్లే నారాయణ రావు పటేల్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విజయం కోసం కార్యకర్తలు కృషి వంచన లేకుండా కష్ట పడాలని సూచించారు. అదేవిధంగా ముధోల్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ వచ్చేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించేలా పట్టభద్రులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే పార్టీ పాటిష్టతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమి చైర్మన్ తహెర్బిన్ అందన్, భైంసా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చంద్రే, ముత్యం రెడ్డి, బోజారం పటేల్, రాంచేంద్ర రెడ్డి,బషీర్,నిర్మల్ జిల్లా యూత్ అధ్యక్షులు నుమాన్,ముధోల్ తాలూకా అధ్యక్షులు మహమ్మద్ షఫీ, ఆయా మండలాల అధ్యక్షులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన మూలమలుపు - గోతుల మయమైన రోడ్డు





రాజేంద్రనగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 20, తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం కాచారం నుండి రాయన్నగూడ వెళ్లే మార్గంలో ప్రమాదకరంగా మారిన మూలమలుపు దగ్గరే గుంతల మయంగా రోడ్డు తయారయింది. కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. అసలే మూలమలుపు కారణంగా వాహనదారులు ఇబ్బంది పడుతుంటే మూలమలుపు దగ్గరే గోతి ఏర్పడడంతో అటువైపుగా వెళుతున్న వాహనదారుల అవస్థ వర్ణనాతీతంగా మారింది. తరచూ వేలాది వాహనాలు వెళుతున్నాడంతో రోజురోజుకు గుంత పెద్దగా మారి అటుగా వెళ్లే వాహనాలు పూర్తిగా గోతిలో పడి లేచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. చాలా రోజుల నుండి ఈ విధమైన గుంతలు ఏర్పడినప్పటికీ అధికారులు ప్రజాప్రతినిధులు మాత్రం కన్నెత్తి చూడకుండా ప్రజల ఇబ్బందులను పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి మూలమలుపు వద్ద ఏర్పడిన గుంతలను పూడ్చి రోడ్డు సరి చేయవలసిందిగా స్థానిక ప్రజలు ప్రయాణికులు కోరారు.

# రైతులకు నష్టం కలిగిస్తే ఊరుకోబోం: పల్లె గంగారెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20 రైతులకునష్టం కలిగించేలా వ్యవహరిస్తే ఊరుకోమనిజాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ పల్లెగంగారెడ్డి హెచ్చరించారు. నగరంలోనివ్యవసాయ మార్కెట్ యార్డును ఏఎంసీఛైర్మన్ ముప్ప గంగారెడ్డితో కలిసిగురువారం ఆయన సందర్శించారు.యార్డులో ఇటీవల జరిగిన దాడి ఘటననేపథ్యంలో పరిశీలించినట్లు తెలిపారు.అనంతరం రైతులతో మాట్లాడారు.కమీషన్ ఏజెంట్లు, వ్యాపారస్తులు రైతులకుమేలు జరిగేలాచూడాలన్నారు.పచ్చిపసుపును యార్డుకు తీసుకురావొద్దని రైతులకుసూచించారు.మార్కెట్ కు వచ్చేఅన్నదాతలకు అన్ని సౌకర్యాలుకల్పించాలని అధికారులను ఆదేశించారు.వ్యాపారులు సిండికేట్ కాకుండాచూడాలన్నారు. మార్కెట్ కమిటీ సెక్రెటరీఅపర్ణ, డైరెక్టర్ మల్లేశ్, మాస్టర్ శంకర్,లాబిశెట్టి శ్రీనివాస్, దేవేందర్, త్తారక్‌వేణుగోపాల్, నారాయణ, గంగోని గంగాధర్,గడ్డం రాజు పాల్గొన్నారు.

# ఎల్ఓసి అందజేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20: వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన బి.వినోద అనారోగ్యానికి గురికావడం జరిగింది. ఆమె శస్త్రచికిత్స కోసం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రెండు లక్షల రూపాయల ఎల్ఓసి ని అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించినందుకు గ్రామ కాంగ్రెస్ నాయకులు చిన్నారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, కడుకుంట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు జి.గోవర్ధన్, కృష్ణ కుమార్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇంట్లోకి చొరబడి గొలుసు చోరీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-20నిజామాబాద్ నగరంలోని బోర్గాం(పి)కి చెందిన ఓ వృద్ధురాలి మెడలో నుంచి దుండగుడు గొలుసు చోరీ చేశాడు. గ్రామానికి చెందిన సుంకరి కళావతి ఇంట్లో కూర్చొని ఉండగా గుర్తు తెలియని వ్యక్తి బైక్ వచ్చి మెడలో నుంచి గొలుసు లాక్కొని పారిపోయాడు. 9.5 గ్రాముల బంగారు గొలుసు పోయిందని బాధితురాలి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నగర సీఐ శ్రీనివాస్ రాజు ఘటనా స్థలాన్ని పరిశీలించి బాధితురాలి నుంచి వివరాలు సేకరించారు.

# కొత్తగూడెం నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కొత్తగూడెం త్రీ ఇంక్లైన్ లో ఈ నెల 23న జరగనున్న ఓ వివాహ వేడుకకు, లక్ష్మీదేవిపల్లిలో ఈ నెల 23న జరగనున్న ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. నూతన



వధూవరులను ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. అదేవిధంగా పాల్వంచలో ఇటీవల నూకల రంగారావు తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని, కేసుపాక ప్రసాద్ చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# ఎమ్మెల్సి ఎన్నికల్లో నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపిద్దాం-
# ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నారాయణ్ రావు పాటిల్






నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 20:- గురువారం భైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో ఎమ్మెల్సి ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు శ్రీహరిరావు మరియు ఉర్దూ అకాడమి చైర్మన్ తహెర్బిన్ అంధన్ ఎమ్మెల్సి ఎన్నికల్లో ముధోల్
నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపిస్తామని మరియు ఎమ్మెల్సి అభ్యర్థి నరేందర్ రెడ్డి కి పోటీగా బీయస్పి పార్టీ పోటీగా ఉంది. 3స్థానం లో బీజేపీ ఉందని తెలిపారు. అందుకే ఎవరు కూడా ఈ ఎమ్మెల్సి ఎన్నికలు అనుకోకుండా తమ రాబోయే పంచాయతీ ఎన్నికలు ఇవే అనేలా కార్యకర్తలు పని చేయాలని నారాయణ్ రావు పటేల్ సూచించారు. ఈ కార్యక్రమం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే, బోజారం పటేల్ రాంచేంద్ర రెడ్డి, బషీర్, ముధోల్ తాలూకా అధ్యక్షులు నూమన్ మరియు మండలాల అధ్యక్షులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చయ తాంబుల కార్యక్రమంలో పాల్గొన్న

## కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం ( ) కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా అన్న కుమార్తె నిశ్చితార్థ వేడుకలకు హాజరైన టీపీసీసీ సభ్యులు నూతన వధువరులకు ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కో-ఆప్షన్ మెంబెర్ యాకుబ్, 22 వార్డు యాకుబ్ పాషా , బొబ్బల వెంకట్ యాదవ్,గణేష్ , సాయి చందు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులను మరియు సెట్విన్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన

## తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి





జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(ఫిబ్రవరి 20)జహీరాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన నమూనా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులను మరియు సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి పరిశీలించారు వారితో పాటు కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు పి నర్సింహారెడ్డి జహీరాబాద్ ఎంపీడీవోమహేందర్ రెడ్డి మాజీ వైస్ యం పి పి రాములు మాజీ సర్పంచ్ జగన్మోహన్ హర్షవర్ధన్ రెడ్డి ఇమామ్ పటేల్ పంచాయతీ కార్యదర్శులు అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు

# పిడిఎస్ బియ్యం పట్టుకున్న బోయినిపల్లి పోలీసులు




బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 20)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో తేదీ 19 /2/ 2025 రోజున పిడిఎస్ బియ్యం 13 బ్యాగుల తో మల్లాపూర్ గ్రామంలో పట్టుకోవడం జరిగింది.దొరికిన వ్యక్తి కళ్యాణ్ చక్రవర్తి,తండ్రి పేరు గోపాల్, వయసు 38 సంవత్సరాలు కులం బుడగ జంగం గ్రామం రేకుర్తి మండలం కొత్తపల్లి కరీంనగర్ జిల్లా అను అతన్ని దర్యాప్తు అనంతరం ఈరోజు రిమాండ్కు పంపించడం జరిగిందని ఎస్ ఐ పృథ్వీదర్ గౌడ్, తెలిపారు

# కుంభమేళాకు ఎంపి వద్దిరాజు దంపతులు..



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి ఫిబ్రవరి 20: మహబూబాబాద్ జిల్లా పెనుగుర్తి మండల కేంద్రానికి చెందిన ఎంపీ (రాజ్యసభ సభ్యులు)వద్దిరాజు రవిచంద్ర విజయలక్ష్మి దంపతులు గురువారం కుంభమేళాకు హాజరయ్యారు.ప్రయాగ్ రాజ్లోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర పుణ్యస్నానాలను ఆచరించారు.ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ.. 144 సంవత్సరాలకు ఒకమారు వచ్చే మహా కుంభమేళా లో పవిత్ర పుణ్యస్నానాలు ఆచరించడం సంతోషదాయకమన్నారు.

# తెలంగాణ పత్రికలో ప్రచురించిన వార్త కథనానికి స్పందించిన డిఎంహెచ్వో

నర్సంపేట ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక)వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఇద్దరు డాక్టర్లు ఉన్న నర్సే దిక్కు... అదే దారిలో వైద్య సిబ్బంది .సమయపాలన పాటించకపోవడంపై తెలంగాణ పత్రికలో వచ్చిన వార్త కథనానికి స్పందించి జిల్లా వైద్యశాఖ అధికారి బి సాంబశివరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయపాలన పాటించని డాక్టర్లు, సిబ్బందిపై విచారణ చేపట్టి విదులపట్ల అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కన్నుల విందుగా జరిగేలా

# ముమ్మర ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ - భక్తులకి ఎలాంటి అసౌకర్యం కలిగించచకూడదు.
- దేవాలయం చుట్టూ, డివైడర్ల మధ్య మొక్కలు నాటి సుందరికరించాలి.
- పార్కింగ్, ఆర్టీసీ బస్ స్టాప్, ఎద్దుల పందాల కోర్ట్, ప్రభలు పెట్టె ప్రదేశంలలో కలియ తిరిగిన పరిశీలించిన కలెక్టర్







సూర్యాపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక) : మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కన్నుల విందుగా నిర్వహించేలా ముమ్మర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం మేళ్లచెర్వు శివాలయంలో వచ్చే శివరాత్రి జాతర ఏర్పాట్లపై అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శివరాత్రి జాతర వైభవంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండి ఏర్పాట్లు మొదలుపెట్టి భక్తులకి ఎలాంటి అసౌకర్యం కల్గించకుండా చూసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముందుగా దేవాదాయ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే శివరాత్రి జాతరకి లక్షలాది భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా దైవ దర్శనం అందేలా క్యూ లైన్లు ఏర్పాట్లు చేయాలని,దేవాలయం ఆవరణలో సిసి కెమెరాల ఏర్పాటు, విఐపిలకు ప్రత్యేక దర్శనం కొరకు భక్తులకి ఇబ్బంది లేకుండా ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఎడ్లపందాలు, కబడ్డీ పోటీలు జరిగే ప్రదేశంలో వీక్షకులకి ఎండ తగలకుండా చలవ పందిర్లు ఏర్పాటు చేయాలని, అలాగే దేవాలయం బయట భక్తుల కొరకు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయ ప్రాంతం నుండి సబ్ స్టేషన్ వరకు ఏర్పాటు చేసే దుకాణాలకు రుసుము తీసుకొని అనుమతి ఇవ్వాలని అన్నారు. దేవాలయం చుట్టూ పూల మొక్కలను నాటాలని సూచించారు. రెవిన్యూ అధికారులతో మాట్లాడుతూ జాతర కొరకు కేటాయించిన అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ జాతరను విజయం విజయవంతం చేయాలని సూచించారు. పంచాయతీ అధికారులతో మాట్లాడుతూ జాతర జరిగే ప్రాంతాలను ఎప్పటికప్పుడు ఎక్కువ సిబ్బంది ని, ట్రాక్టర్లను షిప్ట్ ల వారీగా ఏర్పాటు చేసుకొని పరిశుభ్రం చేయాలని, త్రాగు నీరు కొరకు ట్యాంకర్లు,భక్తులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా తాత్కాలిక శాశ్వత టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అలాగే వీధిదీపాలు అన్ని వెలిగేలా చూసుకోవాలని సూచించారు.అన్నదానం జరిగే కల్యాణ మండపం ముందు డ్రైనేజీ పరిశుభ్రం చేయాలని, భక్తులకి త్రాగునీటి వసతి కల్పించాలని సూచించారు. మిషన్ భగీరథ అధికారులు పంచాయతీ అధికారులు సమన్వయం చేసుకుంటూ భక్తులకి త్రాగునీటి సమస్య లేకుండా చూచుకోవాలని తెలిపారు. దుకాణాలు రోడ్డు మీదకి రాకుండా వారికి కేటాయించిన స్థలాలలో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. సబ్ స్టేషన్ నుండి యన్ఎస్పి కాల్వ వరకు పెట్టె దుకాణాల నుండి రుసుము తీసుకొని వారికి అనుమతి ఇవ్వాలని సూచించారు.మేళ్లచెరువు డివైడర్ మధ్యలో మొక్కలు నాటి సుందరికరించాలని సూచించారు. పిహెచ్సి ముందు ఉన్న పెంట కుంపను, అలాగే చౌటపల్లి రోడ్డు లో యన్ యస్ పి కాల్వ వెంట ఉన్న చెత్తను తరలించాలని పంచాయతీ అధికారులకు సూచించారు. నీటిపారుదల అధికారులతో మాట్లాడుతు భక్తులు స్నానం చేసేందుకు చింత్రియాల మేజర్ కాల్వలో 3 అడుగుల ఎత్తులో మాత్రమే నీరు ప్రవహించేలా చూసుకోవాలన్నారు. పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ ఎక్కడెక్కడ పార్కింగ్ ఏర్పాటు చేస్తారో అక్కడ లైటింగ్ ఏర్పాటు చేయాలని, దేవాలయం ప్రాంగణం లో అలాగె ప్రభల వద్ద సెక్యూరిటీ ఎక్కువగా ఉంచాలని, సి సి కెమెరా లను ఏర్పాటు చేయాలని, భక్తులు ఎక్కువగా వస్తారు కాబట్టి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పెద్ద వాహనాలను దారి మళ్లీంపు చేయాలని సూచించారు.గుడి ఆవరణలో అగ్ని మాపక యంత్రం, మంటలు ఆర్పే గ్యాస్ సిలిండర్లు ఉంచాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడుతూ జాతర సమయం లో దేవాలయానికి ప్రత్యేక ఫీడర్, దుకాణాలకి ఒక్క ఫీడర్, పార్కింగ్ వద్ద ప్రత్యేక ఫిడర్, ప్రభల కొరకు ప్రత్యేక ఫీడర్ ల ద్వారా విద్యుత్ సరఫరా చేయాలని దేవాలయంలో ప్రత్యేక జనరేటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు.అర్ అండ్ బి అధికారులతో మాట్లాడుతూ కందిబండ వద్ద తెగిన రెండు బ్రిడ్జి ల వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డుకి ఇరువైపులా భద్రత సూచనలు ఏర్పాటు చేయాలని,మేళ్లచెరువు లో ఐ మాక్స్ ఫ్లడ్ లైట్స్ వెలిగేలా చూసుకోవాలన్నారు. వైద్య అధికారులతో మాట్లాడుతూ 24 గంటలు మూడు షిప్ట్ ల వారీగా సిబ్బందికి డ్యూటీలు కేటాయించి దేవాలయం ఆవరణలో హెల్త్ క్యాంప్, హాస్పిటల్ నందు మరో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, కోదాడ రూట్ లో ఒక అంబులెన్సు అలాగే హుజుర్నగర్ రూట్ లో మరో అంబులెన్సు ఇలా రెండు 108 అంబులెన్సు లు, 104 వాహనం అందుబాటులో ఉంచాలని, అన్ని రకాల మందులు ముందుగానే సమకుర్చుకోవాలని సూచించారు. ఆర్టిసి అధికారులతో మాట్లాడుతూ జాతర కి ఎక్కువ భక్తులు ఆర్టిసి బస్సు ద్వారా నే వస్తారు కాబట్టి కోదాడ రూట్ లో, హుజూర్ నగర్ రూట్ లో, చింత్రియాల రూట్ లో సమయపాలన పాటిస్తూ ఎక్కువగా బస్సులు ఏర్పాటు చేయాలని మేళ్లచెర్వులో ఆర్ టి సి బస్టాండ్ లో సిబ్బందిని నియమించి ప్రజలకి బస్సుల వివరాల గురించి తెలియపర్చాలని సూచించారు. తదుపరి విఐపిల దర్శనం క్యూ లైన్,ఐ పి పార్కింగ్ పరిశీలించి పలు సూచనలు చేశారు.ఎద్దుల పందెంలు నిర్వహించే ప్రదేశం పరిశీలించి ఎద్దుల కొరకు త్రాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రభలు ఏర్పాటు చేసే ప్రదేశం లో సందర్శకులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, డియం హెచ్ఓ కోటాచలం , ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, సిఐ రజితరెడ్డి, తహసీల్దార్ జ్యోతి, యం పి డి ఓఖాజా ఆజగర్ అలీ ,పంచాయతీ కార్యదర్శి ఫరీద్,కమిటీ చైర్మన్ శంబిరెడ్డి, దేవాలయ ఈ ఓ కొండా రెడ్డి, అధికారులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రాజలింగమూర్తి హత్యను తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర




జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20, (తెలంగాణ పత్రిక): "రాజలింగమూర్తి హత్యపై దుష్ప్రచారం చేస్తున్నారు. ఈ ఘటనను భారాసకు అంటగట్టేందుకు యత్నిస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు బాధాకరం. నేనే చంపించానని ఆయన అంటున్నారు. భారాస ఎప్పుడూ హత్యా రాజకీయాలను ప్రోత్సహించలేదు. మేడిగడ్డ కేసును చట్టపరంగానే ఎదుర్కొంటాం. రాజలింగమూర్తి హత్యతో నాకు, భారాసకు ఎలాంటి సంబంధం లేదు. హత్యపై సీఐడీ, సీబీఐతో విచారణ జరిపి దోషులను శిక్షించాలి. మృతుడి భార్య భారాస నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. విధానాలు నచ్చక ఆమెను పార్టీ దూరం పెట్టింది. మృతుడి భార్యతో కొందరు తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారు. రాజలింగమూర్తి అనేక భూ వివాదాల్లో కూరుకుపోయాడు. గతంలో రౌడీషీటర్‌గానూ ఉన్నాడు. ఆయన హత్యకు భూవివాదమే కారణం. ఈ హత్య కేసు నిందితులు లొంగిపోయినట్లు మాకు తెలుస్తోంది""

-భారాస నేత, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

## తెలంగాణ పత్రికలో ప్రచురించిన వార్త కథనానికి స్పందించిన డిఎంహెచ్వో

నర్సంపేట ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక) వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఇద్దరు డాక్టర్లు ఉన్న నర్సే దిక్కు... అదే దారిలో వైద్య సిబ్బంది .సమయపాలన పాటించకపోవడంపై తెలంగాణ పత్రికలో వచ్చిన వార్త కథనానికి స్పందించి జిల్లా వైద్యశాఖ అధికారి బి సాంబశివరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయపాలన పాటించని డాక్టర్లు, సిబ్బందిపై విచారణ చేపట్టి విదులపట్ల అలసత్వం వహిస్తే తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

సూర్యాపేట:మహిళలు రొమ్ము క్యాన్సర్(బ్రెస్ట్ క్యాన్సర్)పై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలోచేపట్టిన రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 35 ఏళ్లు నిండిన మహిళలు రొమ్ము క్యాన్సర్ పరీక్షలను చేయించుకోవాలన్నారు. ప్రాథమిక స్థాయిలోనే క్యాన్సర్‌ను గుర్తించడంతో ద్వారా ఆవ్యాధిని నివారించుకునే అ వకాశం ఉందన్నారు. రొమ్ము క్యాన్సర్ కొందరికే వస్తుం దనే అపోహ ఉందని, ఎవరికైనా ఆవ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేసే రొమ్ము క్యాన్సర్ టెస్టులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో కుటుంబంలో ఎవరికైనా క్యాన్సర్ ఉంటే ఆ కుటుంబంలోని మహిళలు ఖచ్చితంగా టెస్టులు చేయించు కోవాలన్నారు. రొమ్ముక్యాన్సర్‌కు ఐదు రకాల చికిత్సలు ఉన్నాయని, సరైన క్రమంలో టెస్టులు, మందులు వాడితే క్యాన్సర్ తగ్గిపోయే అవకాశం ఉందన్నారు.

# దొడ్డు వడ్లకూ బోనస్ ఇవ్వాలి


సారంగపూర్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులు పండించిన అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి సర్కార్ విస్మరిస్తోందని ఆరోపించారు. ప్రజలను, రైతులను ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. సారంగాపూర్ మండలం ఆలూరు గ్రామంలో, లక్ష్మణచాంద మండలం రాచాపూర్‌లో డీసీఎంఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. జామ్ గ్రామం నుంచి బోరింగ్ తండా వరకు రూ.3.2 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, జామ్ నుంచి మహావీర్‌తండాకు వరకు నిర్మించే రోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. అధికారంలోకి వస్తే రైతుభరోసా రూ.15 వేలు ఇస్తామని ఖరీఫ్ పంటకు పెట్టుబడి ఎగ్గొట్టిందన్నారు. వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని ఇప్పుడు సన్న వడ్లకే ఇస్తామంటోందని మండిపడ్డారు. రూ.2 లక్షల రుణమాఫీ ఇప్పటికీ పూర్తిగా చేయలేదన్నారు. సగం మంది రుణాలు కూడా పూర్తిగా మాఫీ కాలేదని తెలిపారు. కేవలం హామీలతో అధికారంలోకి వచ్చి.. వాటిని విస్మరిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్మల్ నియోజకవర్గానికి నిధులు తీసుకువస్తానన్నారు. జిల్లా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల అభివృద్ధి, నిర్మాణం ఇతర అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువస్తానన్నారు. కొనుగోలు కేంద్రాల్లో 100 గ్రాముల ధాన్యం కూడా ఎక్కువగా తూకం వేయొద్దని సూచించారు. గతంలో ఎక్కువ తూకం వేయడమే కాకుండా రైస్ మిల్లులో 4-6 కిలోలు ఎక్కువ కట్టింగ్ చేశారని రైతులు తెలుపగా, ఈ సారి కొనుగోలు కేంద్రాల వద్ద



41.500 గ్రాముల కన్నా 10 గ్రాములు కూడా ఎక్కువ తూకం వేయవద్దని నిర్వాహకులకు సూచించారు. తూకం వేసిన ధాన్యం వెంటవెంటనే తరలించేందుకు లారీల కొరత లేకుండా తహసీల్దార్, ఎంపీడీవో, ఏవో సమన్వయంతో పని చేయాలన్నారు. రాచాపూర్ శివారులోని గుట్ట ప్రాంతంలో అక్రమంగా మట్టి తరలిస్తున్నారని రైతులు తెలుపగా వెంటనే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. డీసీఎంఎస్‌లో ఎరువులు అందుబాటులో ఉండడం లేదని రైతులు తెలుపగా అధికారులను ఎమ్మెల్యే మందలించారు. రాచాపూర్ డీసీఎంఎస్ కేంద్రంలో ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో నాయకులు సత్యనారాయణగౌడ్, రాజేందర్‌రెడ్డి, రావుల రాంనాథ్, మంతెన గంగారెడ్డి, చంద్రప్రకాశ్‌గౌడ్, విలాస్, చెన్ను రాజేశ్వర్, పోతన్న, మధు, రాంశంకర్‌రెడ్డి, చందు, సాహెబ్‌రావు, అయిండ్ల భూపాల్ రెడ్డి, అడ్వాల రమేశ్, ముత్యంరెడ్డి, పోశెట్టి, పీఆర్ ఈఈ శ్రీనివాసరావు, డీఈఈ తుక్కారాం, తహసీల్దార్లు శ్రీదేవి, జానకి, ఎంపీడీవోలు లక్ష్మీకాంత్‌రావు, రాధ, ఏవో సంపత్‌రావు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## లింగన్నను దర్శించుకున్న 101 సంవత్సరముల ఉత్సాహవంతురాలు

సూర్యాపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 20 (తెలంగాణ పత్రిక) : ఆమె వయసు 101 అయినా కంటి చూపు తగ్గలే, పంటిబలం తరగలే, కాళ్ళలో చురుకు దనం చేదరలే, వడి వడిగా, తడబడకుండా, ఉత్సాహంతో అడుగులేస్తూ, ఓ లింగా నామాన్ని జపిస్తూ,తన ఇంటి ఇలవేల్పు అయిన లింగమంతుల స్వామిని దర్శించుకునెందుకు , గుట్టను ఎక్కుతూ వెలుతున్న తీరును చూసి యువతీ యువకులు సైతం విస్మయంచేంది, తమ మొబైల్ ఫోన్ లతో సెల్ఫీలు దిగారు. ఆమే జిల్లా కేంద్రానికి అతిచేరువలో ఉన్న "కేసారం " గ్రామానికి చెందిన "శేషగాని ఆదెమ్మ " తన ఆరాధ్య దైవంను దర్శించుకునేందుకు సూర్యో దయానీకి ముందే తన మనుమడు, ప్రముఖ కవి గాయకుడు, విద్యా వేత్త కొ%శీ%పెల్లి దశరథ తోడురాగ, గుట్ట మెట్లు ఎక్కుతూ అనేక భక్తులను ఆచర్యపరచింది. ఆమె మాట్లాడుతూ "పుట్టి నప్పటి నుంచి క్రమం తప్పకుండా జాతరకు వస్తానని,మా కేసారం గ్రామానికి చెందిన దేవుడు కావడం మా అదృష్టమని,ఈ వయసులో ఇంత ఆరోగ్యంగా ఉండడానికి ఈ దేవుని ఆశిస్సు లే "అని తన విశ్వాసాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా దశరథ మాట్లాడుతూ "తన అమ్మమ్మ ఆరోగ్యానికి కారణం క్రమశిక్షణ తో కూడిన జీవన విధానం మరియు



ఎల్లవేళలా ఇతరులకు సహాయం చెయ్యాలన్న సహృదయత అని నమ్ముతున్న అన్నారు.తనకు ముగ్గురు ఆడ పిల్లలు ఒక కుమారు డున్నప్పటికి, ఒక అనాదను చేరదీసి వివాహం చేసిన సహృదయురాలని , సంఘ సేవలో నాకు స్ఫూర్తి తానేనని అన్నారు. నన్ను కూడా తానే పెంచి పెద్ద చేసింది" అని అన్నారు. గుట్ట పై అనేక మంది భక్తులు ఆమెను పలకరించ్చు, పరవశించి పోయారు.

## ప్రభుత్వాలు మారినా.. పేదల బతుకులు మారడం లేదు: సీపీఐ(ఎం)

అచ్చంపేట :దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి పాలకులు మారుతున్నారు కానీ పేదల బతుకులు మారడం లేదని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరకాలం కావస్తున్న రైతులకు వేయాల్సిన రైతు భరోసా డబ్బులు వేయకపోవడం దుర్మార్గమని వెంటనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సీపీఐ(ఎం) పార్టీ అచ్చంపేట, అమ్రాబాద్, పదర ఏరియా మూడవ మహాసభలు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వి. పర్వతాలు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకోవడం వల్లనే ఈ రాష్ట్రంలో ఉండే ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు అనేక బహిరంగ సభలలో రాష్ట్ర ప్రజలకు అనేక వాగ్దానాలు ఇవ్వడం జరిగిందని , ఏ ఒక్క వాగ్దానం కూడా అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆత్మ విమర్శ సమీక్ష చేసుకొని రైతులకు ఇచ్చిన భరోసా హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇస్తామని చెప్పి రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం మాత్రమే రుణమాఫీ అయిందని మిగతా 50 శాతం రైతులకు రుణమాఫీ కాలేదని దాని పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రకటించాలని రైతులకు బ్యాంకు తో సంబంధం లేకుండా రెండు లక్షలు రైతుల ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) మహాసభలలో గత మూడు సంవత్సరాలు ప్రజల కోసం చేసిన పోరాటాలను ఆత్మ పరిశీలన చేసుకొని భవిష్యత్తులో తీసుకునే కర్తవ్యాలను తీసుకొని ముందుకెళ్లి సీపీఐ(ఎం) గ్రామ గ్రామాన విస్తరించే టందుకు కృషి చేయాలని ఈ మహా సభ సందర్భంగా వారు అన్నారు. నూతనంగా ఎన్నిక కాబడిన మండల కమిటీ 3 మండలాల్లో పార్టీ విస్తరణ కోసం రాబోయే కాలంలో స్థానిక సమస్యలను గుర్తించి గ్రామాలలో ప్రజా ఆందోళన పోరాట కార్యక్రమాలు బలంగా నిర్వహించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్, సీపీఐ(ఎం) పార్టీ జిల్లా నాయకులు శంకర్ నాయక్ , మండల కార్యదర్శి మల్లేష్, మండల నాయకులు సైదులు, అడ్వకేట్ మల్లేష్, శివకుమార్ బి రాములు నిర్మలమ్మ, వెంకటయ్య, బక్కయ్య , వాల్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# టాటా మోటార్స్ దేశ్ కా ట్రక్ ఉత్సవ్




భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్ విజయవాడలో దేశ్ కా ట్రక్ ఉత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని ట్రక్కింగ్ కమ్యూనిటీని వారికి పనికొచ్చే సూచనలతో బలోపేతం చేయడానికి రూపొందించబడింది. టాటా మోటార్స్ తాజా శ్రేణి ట్రక్కులు, వాల్యూ యాడెడ్ సర్వీసెస్‌తో స్వీయ అనుభవం ఇవన్నీ కూడా లాభదాయకతను పెంపొందించడం, యాజమాన్యం యొక్క తక్కువ మొత్తం ఖర్చుని అందించడం లక్ష్యంగా ఉన్నాయి. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారు తమ ఫ్లీట్ పనితీరును మెరుగుపరచడం, ఇంధన సామర్థ్యాన్ని అధికం చేసుకోవడం, ఎక్కువ లాభదాయకతను సాధించడంపై నిపుణుల మార్గదర్శకత్వాన్ని అందుకుంటారు. వారు చక్కటి వివరణలతో కూడిన వాహన ప్రదర్శనలు, టాటా మోటార్స్ సమగ్ర విక్రయానంతర సేవల మద్దతుపై వివరణల నుండి కూడా ప్రయోజనం పొందుతారు. ఇందులో వాహన నిర్వహణ కార్యక్రమాలు, ఫ్లీట్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్స్, వార్షిక నిర్వహణ ప్యాకేజీలు, సంపూర్ణ సేవా 2.0 కార్యక్రమం ద్వారా 24/7 రోడ్‌సైడ్ అసిస్టెన్స్ లాంటివి ఉంటాయి. కొనుగోలుదారులకు వారి ఫ్లీట్‌లతో దీర్ఘకాలిక విజయాన్ని అందించడానికి వివరణాత్మక సమాచారాన్ని అందించడానికి వీలుగా ఈ కార్యక్రమం రూపొందించబడింది. అంతేగాకుండా కంపెనీ కీలకమైన కస్టమర్‌లను వారి భాగస్వామ్యం, మద్దతు కోసం గౌరవిస్తుంది. వాహనంతో ఓవరాల్ అనుభవాన్ని మరింత ప్రతిఫలం అందించేదిగా చేస్తుంది. ఈ సందర్భంగా టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ వైస్ ప్రెసిడెంట్ బిజినెస్ హెడ్ ( ట్రక్స్) రాజేష్ కౌల్ మాట్లాడుతూ, "కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను అర్థం చేసుకోవడానికి, పరిష్కరించేందుకు టాటా మోటార్స్ కట్టుబడి ఉంది. దేశ్ కాట్రక్ ఉత్సవ్ మాతాజా డిజిటల్ సొల్యూషన్స్‌ను హైలైట్ చేస్తూ వారితో నేరుగా నిమగ్నమవ్వడానికి ఒక కీలక వేదికను అంది స్తుంది. ఈ కార్యక్రమం మా పటిష్ఠమైన ట్రక్ శ్రేణి, విలువ-ఆధారిత సేవలను ప్రదర్శించడానికి మాత్రమే కాకుండా, కస్టమర్ల దీర్ఘకాలిక లాభదాయకత, విజయంపై వారి వాస్తవ-ప్రపంచ ప్రభావాన్ని తెలియజేయడానికి కూడా వీలు కల్పిస్తుంది. మా అత్యాధునిక ఉత్పత్తులు కస్టమర్‌ల వ్యాపారాలను భవిష్యత్తుకు సిద్ధంగా ఉండేలా చేసేందుకు వీలుగా రూపొందించబడ్డాయి.మారుతున్న పరిస్థితులలో అవి ముందుండేలా చేస్తాయి.మా సహకారాన్ని బలోపేతం చేయడానికి, భాగస్వామ్య విజయాన్ని సాధించడానికి మా కస్టమర్లు, భాగస్వాములతో పరస్పర సంభాషణలు చేయడానికి మేం ఎదురుచూస్తున్నాం" అని అన్నారు. మార్కెట్ లోడ్, వ్యవసాయం, సిమెంట్, ఇనుము ఉక్కు, కంటైనర్,పెట్రోలియం, రసాయనం,నీటి ట్యాంకర్లు,ఎల్పీజీ, ఎఫ్ఎం సీజీ, నిర్మాణం, మైనింగ్, చెత్త తరలింపు వంటి వాటితో సహా వస్తువుల తరలింపునకు సంబంధించి విభిన్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన ఫుల్లీ బిల్ట్ బాడీ ఆప్షన్స్ తో ట్రక్కులు అందుబాటులో ఉన్నాయి.